


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


ప్రజలపక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులే : పల్లా

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : తక్కళ్లపల్లి

లోపలి పేజీల్లో

సంపుటి 07, సంచిక: 332 | ఆదివారం | 3-11-2024 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



## నలువైపులా మెట్రో

రెండో దశ పనులకు గ్రీన్ సిగ్నల్

పరిపాలనా అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం

రూ.24,269 కోట్ల వ్యయంతో మెట్రో రెండోదశ చేపడుతున్న ప్రభుత్వం

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు మార్గం సుగమమైంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ రెండవ దశలో 76.4 కిలో మీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం జి.ఓ196 ఉత్తర్వులు జారీ చేసింది. మెట్రో రెండో దశకు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో మెట్రో రైలు రెండవ దశ నిర్మాణం జరుగుతుందని తెలిపిన ప్రభుత్వం, రాష్ట్ర వాటాగా రూ.7,313 కోట్లు, కేంద్రం వాటాగా 4,230 కోట్ల రూపాయలు ఉంటుందని పేర్కొంది. అలాగే జపాన్ ఇంటర్నెషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, న్యూడెవలప్ మెంట్ బ్యాంకు, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంకుల నుంచి 48 శాతం వాటాగా రూ.11,693 కోట్లు, పిపిపి పద్ధతిలో మరో 1,033 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది. మొదటి దశలో రూ.22,000 కోట్లతో 69 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించామని, అది ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రపంచంలో నిర్మించిన అతి పెద్ద ప్రాజెక్టుగా తెలిపిన ప్రభుత్వం, రోజుకు 5 లక్షల మంది మెట్రో రైలులో ప్రయాణిస్తున్నట్లు వివరించింది. మొదటి దశ విస్తరణతోపాటు రెండో దశ చేపట్టే క్రమంలో నగర విస్తరణ, ట్రాఫిక్ రద్దీపై సమగ్రంగా అధ్యయనం చేశాక ప్రస్తుతమున్న మూడు కారిడార్‌లతో పాటు అదనంగా మరిన్ని కారిడార్‌లలో మెట్రో సేవలు అవసరమని ప్రభుత్వం గుర్తించినట్లు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్

తరువాయి 2లో

## బిజెపి పాలిత రాష్ట్రాలకంటే తెలంగాణదే రికార్డు

ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం

బిజెపి రాష్ట్రాల్లో గ్యాస్ ధరలు మాకంటే ఎక్కువే

ఆనందం, ఆశలు వెల్లువెత్తుతూ ఉదయిస్తోన్న తెలంగాణ

బిఆర్ఎస్ దుష్పరిపాలనలో అంతటా అంధకారం, నిరాశే

ప్రజాపక్షం / హైదరాబాద్



బిజెపి పరిపాలిస్తున్న ఏ రాష్ట్రంతో పోల్చినా తెలంగాణదే రికార్డ్ అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అధిక గ్యాస్ ధరలతో ఇబ్బంది పడుతుంటే, తెలంగాణలో రూ.500 సిలిండర్ ఇస్తున్నామని, ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్స్ జరిగాయని, 42,90,246 మంది లబ్ధిదారులు ప్రతిరోజూ వంటగదిలో ఆనందంగా గడుపుతున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. దాదాపు దశాబ్దం పాటు బిఆర్ఎస్ దుష్పరిపాలనలో రాష్ట్రంలో నెలకొన్న చీకటిని, నిరాశను కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లోనే పారదోలిందని, ఆనందం, ఆశలు వెల్లువెత్తాయన్నాయని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం సూర్యుడిలా ఉదయిస్తోందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో అభివృద్ధి కుంటుపడి, ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని మోదీ శుక్రవారం ఎక్స్ ఖాతాలో విమర్శించారు. ప్రధాని విమర్శలపై సిఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చామని సిఎం తెలిపారు. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించారని, రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలను చేపట్టి, ఒక సంవత్సరంలో రూ.3,433.36 కోట్లు ఆదా చేశారని సిఎం

తరువాయి 2లో

## విశ్వవిద్యాలయాల ప్రక్షాళన

వర్సిటీలపై నమ్మకం కల్గించేలా విసిలు పనిచేయాలి : సిఎం

కొంత కాలంగా విశ్వవిద్యాలయాలపై నమ్మకం తగ్గుతోందని, వాటిలోని వ్యవస్థలు దెబ్బతిన్నాయని, విశ్వవిద్యాలయాలను వంద శాతం ప్రక్షాళన చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ ఛాన్సలర్లు యూనివర్సిటీలపై నమ్మకం కల్గించేలా పనిచేయాలని, తద్వారా యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలని అన్నారు. యూనివర్సిటీల ప్రస్తుత పరిస్థితిపై, వ్యవస్థల పునరుద్ధరణకు ఏమి చేయాలో సమగ్ర అధ్యయనం చేసి చర్యలు మొదలు పెట్టాలని,

తరువాయి 2లో



## ఇష్టమైన డిజైన్లతో ఇందిరమ్మ ఇళ్లు

ఈనెల 5న లేదా 6న గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

25వ తేదీ వరకు ప్రక్రియ పూర్తి : పనులు ప్రారంభిస్తాం

నాలుగేళ్ళలో 20 లక్షల ఇళ్లే లక్ష్యం

మీడియా చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా "ఇందిరమ్మ ఇండ్ల " లబ్ధిదారులను ఈ నెల 5 లేదా 6వ తేదీన గ్రామ సభల ద్వారా ఎంపిక చేస్తామని గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.ఈ నెల 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి, పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. మహిళల పేరుతో ఇండ్లను మంజూరు చేసి, లబ్ధిదారులే తమ ఇష్టమైన డిజైన్‌తో ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని, మొదటి దశలో ప్రతి నియోజక వర్గంలో కనీసం 3500 ఇండ్లు నిర్మించాలని భావిస్తున్నామన్నారు.
ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరామని, కేంద్రం సహకరించకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లను పూర్తి చేస్తుందని తెలిపారు. ఆర్థికంగా ఎంత ఇబ్బంది ఉన్నప్పటికీ తమ తల తాకట్టు పెట్టయినా సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తామని, పేదలకు సొంతింటి కలను నెరవేరుస్తామని అన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారంనాడు తన ఛాంబర్‌లో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల

తరువాయి 2లో

## మరో నాలుగేళ్లు రేవంత్‌రెడ్డే సిఎం

డిసెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు?

రాష్ట్రంలో సిఎం మార్పు అనేది ఉండబోదని, మరో నాలుగు సంవత్సరాల ఒక నెల వరకు రేవంత్ రెడ్డినే తమ ముఖ్యమంత్రి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుడు ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. సిఎం మార్పు అంశంలో బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై విధంగా స్పందించారు. మహేశ్వర్‌రెడ్డి మాటలు టీ కప్పులో తుఫాను లాంటిదని ఎద్దేవా చేశారు. ఏదో ఒకటి మాట్లాడాలనే ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారన్నారు. డిసెంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగొచ్చని, సంక్రాంతి వరకు కొత్త పాలక మండలి కొలువుదీరుతాయని పొంగులేటి అన్నారు. బాంబు పేలుతుందని చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న తాజా పరిణామాలను అందరూ గమనిస్తున్నారని, రెండు రోజులు అటో ఇటో అవుతుందని చెప్పారు.

## ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలను క్రమబద్ధీకరిస్తాం

ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెల అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఆ స్థలాలను క్రమబద్ధీకరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆ స్థలాలను క్రమబద్ధీకరించిన తర్వాతలే అవుట్ చేసిన తర్వాతనే ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతామని ఆయన చెప్పారు.




## పండుగలా సిపిఐ వందేళ్ల ఉత్సవాలు

సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశంలో కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/భద్రాచలం/సుజాతనగర్

భారత కమ్యూనిస్టు పార్టీది వందేళ్ల సుదీర్ఘ చరిత్రని, ఆ చరిత్రను ప్రజలకు వివరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం పాల్వంచ సిఆర్ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని ప్రసంగిస్తూ సిపిఐది

తరువాయి 2లో



## చార్జిషీట్ దాఖలు చేస్తే.. దర్యాప్తు ముగిసినట్లు కాదు

ప్రజాపక్షం/హైదరాబాద్



ఏదైనా కేసులో పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేస్తే ఆ కేసులో తదుపరి దర్యాప్తు చేయడానికి వీలులేదనే వాదనను హైకోర్టు కొట్టివేసింది. చార్జిషీట్ దాఖలు తర్వాత కోర్టు కేసు విచారణ చేపట్టకుండా ఉంటే సదరు కోర్టు అనుమతితో కేసు దర్యాప్తును పోలీసులు కొనసాగించవచ్చునని స్పష్టం చేసింది. చార్జిషీట్ వేసేస్తే పోలీసుల దర్యాప్తు ప్రక్రియ పూర్తయినట్లు కాదని తీర్పు వెలువరించింది. చార్జిషీట్

తరువాయి 2లో

## ఓటరుగా నమోదుకు 28 తుది గడువు

9,10 తేదీల్లో స్పెషల్ డ్రైవ్

ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓటర్లుగా చేరేందుకు ఈ నెల 28వ తేదీ తుది గడువు అని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటర్లుగా చేరేందుకు ఈ నెల 9,10 తేదీలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది అన్ని నియోజకవర్గాల పరిధిలో అందుబాటులో ఉంటారని ఆయన వెల్లడించారు. 2025 జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను రూపొందిస్తామని, అదే నెల 6వ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారన్నారు. హైదరాబాద్ బిఆర్‌కెఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఇఒ సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నామని, పేర్లు లేని అర్హులైనవారు, అలాగే ఇంటి నెంబర్లు, జిల్లా మారిన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3,34,26,323 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 1,66,16,446 పురుషులు, 1,68,07,100 మహిళా ఓటర్లు, 2,777 థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఓటర్ల జాబితా సవరణ సమయంలో 20 అక్టోబర్‌లోపు సమర్పించిన దరఖాస్తులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయానికి అందాయని, వాటిలో 8,02,805 పేర్లను కొత్త ఓటర్లుగా జోడించామని, ఓటర్లు తెలిపిన నిర్ణీత ఇళ్లలో లేని 4,14,165 మంది ఓటర్లను జాబితా నుండి తొలగించామన్నారు. ఈ ప్రక్రియ అంతా

తరువాయి 2లో



## సాగర్ టు శ్రీశైలం 'లాంచీ' ప్రారంభం

120 కిలోమీటర్లు, 6 గంటల ప్రయాణం

(నాగార్జునసాగర్ లాంచీ నుండి బిరుదురాజు వాసుదేవరాజు)

తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం రాష్ట్ర పర్యాటక శాఖ ప్రారంభించింది. పర్యాటకులు నాగార్జునసాగర్ నుండి నందికొండ మీదుగా, ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను చూసేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక టూరిజం ప్యాకేజీ, నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఎసి లాంచీని అధికారులు శనివారం ప్రారంభించారు. శ్రీశైలం వరకు (120 కిలోమీటర్లు) 7 గంటల పాటు లాంచీ ప్రయాణం ఉంటుంది. ఈ లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600లు టికెట్ ధర నిర్ణయించారు (ఒకవైపు మాత్రమే). ఇది కేవలం ప్రయాణానికి

తరువాయి 2లో

## పోలీస్ వాహనాల్లో అధికార పార్టీ అభ్యర్థులకు డబ్బు తరలింపు

ఎన్‌సిపి (ఎస్‌పి) శరద్ పవార్ ఆగ్రహం



**బారామతి :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికార బిజెపి కూటమి అభ్యర్థులకు డబ్బులను సమకూర్చేందుకు పోలీసు వాహనాలు ఉపయోగిస్తున్నారని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్‌పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. బారామతిలోని గోవింద్‌బాగ్‌లో ఉన్న తన నివాసంలో పవార్ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మనవలు, పార్టీ అభ్యర్థులు యోగేంద్ర పవార్ (బారామతి), రోహిత్ పవార్

తరువాయి 12లో

## ఏలేటికి కుర్చీలేదు

బిజెపిలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్‌రెడ్డి ఆలోచించాలి

5న విద్యార్థి సంఘాలతో బోయిన్‌పల్లిలో రాహుల్‌గాంధీ భేటీ

సిఎం మార్పు ఉండదు : టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్




బిజెపి శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆ పార్టీ కార్యాలయంలో కనీసం కుర్చీకూడా లేదని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. బిజెపిలో ఆయనకు దక్కుతున్న గౌరవం ఏమిటో ఆలోచించుకోవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మారుతారన్న మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. గాంధీ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్నారు. ప్రస్తుతం సిఎం ఉండగా కొత్త సిఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డికి బిజెపి కార్యాలయంలో కనీసం స్థానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ, ఇతర ఏ పార్టీలోనూ ఉండదన్నారు. బిజెపిలో అంతకంటే లేదన్నారు. అసలు మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ నెల 6 లేదా 7 వ తేదిన కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎన్నికల హామీలపై మల్లికార్జున్ ఖర్గే మాట్లాడిన విషయాలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రధాని మోదీ

తరువాయి 2లో

## మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తే ద్రోహం చేయడమే

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**న్యూఢిల్లీ :** మూసీ నది ప్రక్షాళనను ప్రక్షాళనను వ్యతిరేకిస్తే హైదరాబాద్ నగరానికి ద్రోహం చేయడమే అవుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. ఢిల్లీలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన విషయంలో బిజెపి, బిఆర్ఎస్ పోటా పోటీగా వ్యతిరేక పోరాటం చేస్తున్నాయని విమర్శించారు. కానీ, ప్రక్షాళనను వ్యతిరేకిస్తే ద్రోహం చేసినట్లే అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డిని మారుస్తారని బిజెఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఆయన చిలకజోస్యం చెబుతున్నారని అన్నారు. అది బిజెపి ఆశ మాత్రమేనని చెప్పారు. పోలవరం ఎత్తు తగ్గించడం ఆత్మహత్యా సదృశ్యం అవుతుందని, అలా చేస్తే ఉత్తరాంధ్రకు నీళ్ళు రావని, జగన్ అక్రమాస్తుల కేసు 11 ఏళ్లుగా తేలలేదని, అందుకే ఇప్పుడు ఆస్తుల పంచాయితీ వచ్చిందని, కేంద్ర ప్రభుత్వమే ప్రజాసమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు ఈ నాటకాన్ని తెరపైకి తీసుకువచ్చిందన్నారు. అక్రమాస్తుల కేసును కేంద్రం గంభీరంగా తీసుకుంటే అన్నా చెల్లెళ్ళ పంచాయతీ కూడా తేలిపోతుందన్నారు. సిపిఐ మహారాష్ట్రలో ఇండియా కూటమిలో భాగంగా ఒక స్థానం నుంచి, జార్ఖండ్‌లో ఒంటరిగా 9 స్థానాలకు పోటీ చేస్తుందని నారాయణ వెల్లడించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

ట్రాక్టర్, బైక్ ఢీ : నలుగురు మృతి

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో ఘటన

**మెదక్:** మెదక్ జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ బైకును ఢీకొన్న ప్రమాదంలో నలు గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మనోహరాబాద్ మం డలం పోతా రం వద్ద ఈ ప్రమాదం జరిగింది. పోతారం గ్రామానికి చెందిన మన్నె ఆంజనే యులు అనే వ్యక్తి తన మరదలు లత, ఆమె ఇద్దరు పిల్లలు సహస్ర, శాన్వితో కలిసి శభాష్ పల్లి వైపు బైకుపై వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో లత, ఆమె ఇద్దరు పిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు. ఆంజనేయులు

తరువాయి 12లో

# మేం దాడిచేస్తే నుజ్జు నుజ్జే

## ఇజ్రాయెల్, అమెరికాలకు ఖొమైనీ హెచ్చరిక






**దుబాయ్ :** తమపై, తమ మిత్రులపైనా జరిగే దాడులపై ఇరాన్ సర్వాధినేత ఆయొతుల్లా ఖొమైనీ (85) తీవ్రంగా స్పందించారు. ఇక సహించబోమనీ, నుజ్జు నుజ్జు చేసేవిధంగా ప్రతిస్పందిస్తామని ఇజ్రాయెల్, అమెరికా దేశాలకు ఆయొతుల్లా ఖొమైనీ హెచ్చరించారు. ఈ మేరకు ఇరాన్ ప్రభుత్వ మీడియాకు ఆయన శనివారంనాడు ఒక వీడియోను విడుదల చేశారు. ఐతే ఎప్పుడు ఈ దాడులు జరుగుతాయన్న విషయం ఆయన చెప్పలేదు. ఇప్పటికే ఇరాన్ దేశం ఇజ్రాయెల్‌పై ఏప్రిల్, అక్టోబరు మాసాల్లో రెండు భారీ దాడులు చేసింది. ఇరాన్‌పైగానీ, తమ మిత్రదేశాలపైగానీ దాడులను ఇక సహించబోమని, తమ ప్రతిస్పందన నుజ్జు నుజ్జు చేసేవిధంగా ఉంటుందని అన్నారు. ఇరానియన్ అధికారులకు తీవ్రస్థాయిలో బెదిరింపులు పెరిగిపోతున్నాయని ఆయన శనివారం నాడు అన్నారు. అక్టోబరు 26వ తేదీన ఇస్లామిక్ రిపబ్లిక్‌పై దాడిచేసిన ఇజ్రాయెల్ మరోసారి దాడిచేసేందుకు సన్నాహాలు చేస్తోందని, అలాంటి దాడి నిజంగా జరిగితే ఇక తమ ప్రతిస్పందన నుజ్జు నుజ్జుచేసేవిధంగా ఉంటుందని ఖొమైనీ హెచ్చరించారు. లెబనాన్‌లోని తిరా నుండి ప్రొజెక్టైల్స్‌ను ఇజ్రాయెల్ భూభాగంలోని సెంట్రల్ షెరోన్ ప్రాంతంలోకి ప్రయోగించారు. ఈ దాడుల్లో 19మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైన్యం ఈ విషయాన్ని ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఖొమైనీ హెచ్చరిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక తదుపరి ఎలాంటి దాడులనూ సహించబోమని, దానివల్ల పశ్చిమ ఆసియా యావత్తూ యుద్ధం విస్తరిస్తుందని ఇప్పటికే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. మా శత్రువులు యూదులు కావచ్చు లేదా అమెరికా కావచ్చు ఎవరినైనా సరే మా ప్రతి దాడులతో నుజ్జు నుజ్జు చేస్తామని ఖొమైనీ అన్నారు. ఇప్పటికే అమెరికాకు చెందిన అబ్రహాం లింకన్ విమానవాహక యుద్ధ నౌక అరేబియా సముద్రంలో మోహరించింది. మరోవైపు పెంటగాన్ ప్రెస్ కార్యదర్శి మేజర్ జనరల్ పాల్ రైడర్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఇరాన్‌ను, దాని ఉగ్రవాద సైన్యాన్ని అడ్డుకునేందుకు మరిన్ని విధ్వంసక ఆయుధాలను, యుద్ధ సైనికును, టాంకులను, బి–52 దీర్ఘశ్రేణి బాంబర్లను మధ్యాసియా ప్రాంతానికి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఈ తరుణంలో ఖొమైనీ కూడా ఈ హెచ్చరిక వీడియో విడుదల చేశారు. ఇదిలావుండగా గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తున్నది. గడచిన 24 గంటల్లో ఈ దాడులవల్ల 55 మంది మరణించారు. మరో 192 మంది గాయపడ్డారు. లెబనాన్‌లోని ఈశాన్యప్రాంత గ్రామాలపై, బీరూట్ శివారు ప్రాంతాలపై జరిపిన దాడుల్లో 52 మంది మరణించారు. డజన్లసంఖ్యలో ప్రజలు గాయపడ్డారు.

## బ్రిటన్ టోరీపార్టీ కొత్త నేత బడెనోచ్



**లండన్:** బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల్లో (జులై–2024) ఘోర పరాజయం చవిచూసిన కన్జర్వేటివ్ పార్టీ కొత్త నాయకత్వాన్ని ఎన్నుకుంది. పార్టీ కొత్త నాయకురాలుగా, బ్రిటన్ దిగువసభలో ప్రతిపక్ష నేతగా ఇకమీదట కెమీ బడెనోచ్ (44) వ్యవహరిస్తారు. మాజీ మంత్రి కెమీ బడెనోచ్‌ను టోరీపార్టీ శనివారంనాడు కొత్త నాయకురాలుగా ఎన్నుకుంది. దీంతో రిషి సునాక్‌కు ఆ పార్టీ నాయకత్వం నుండి ఉద్వాసన పలికారు. నైజీరియా సంతతికి చెందిన బ్రిటన్‌వాసి బడెనోచ్. పార్లమెంటు ఎన్నికల్లో పరాజయంతో కొత్త నాయకత్వం అవసరమని మేథోమథనం చేసిన టోరీలు చివరకు కెమీ బడెనోచ్‌ను ప్రతిపక్ష నేతగా, పార్టీ నేతగా ఎన్నుకున్నారు. 1980 జనవరి 2వ తేదీన లండన్ వింబ్లెడన్‌లో బడెనోక్ జన్మించారు. లిజ్‌ట్రస్, రిషి సునాక్ మంత్రివర్గాల్లో ఆమె పనిచేశారు. ఈ ఇద్దరి మంత్రివర్గాల్లో వాణిజ్యమంత్రిగా ఆమె పనిచేశారు. 2005 లో 25 ఏళ్ళ వయసులో ఆమె కన్జర్వేటివ్ పార్టీలో చేరారు. అమెకు ముగ్గురు పిల్లలు. ఆమె స్వదేశం నైజీరియా. ఆమె తండ్రి ఒక వైద్యుడు. ససెక్స్ యూనివర్సిటీ నుండి కంప్యూటర్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. మార్గరెట్ థాచెర్‌ను ఆమె ఆరాధిస్తారు. నైజీరియా వామపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా ఆమె థాచర్‌కు దగ్గరయ్యారు. యూరప్‌లో కుటుంబ ప్రయోజనాలు కాపాడటంలో బ్రిటన్ అత్యంత కనిష్టస్థాయికి దిగజారిపోయిందని ఆమె విమర్శలు చేస్తున్నారు.

## 29మంది నైజీరియా పిల్లలకు ఉరిశిక్ష ?

**అబుజా :** నైజీరియాలో 29 మంది పిల్లలకు ఉరిశిక్ష పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలో దారుణంగా రికార్డుస్థాయిలో పెరిగిపోయిన జీవన సంక్షోభం, పెరిగిన ధరలకు వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలో ఈ పిల్లలు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న 76 మంది ప్రదర్శకులకు వ్యతిరేకంగా పది రకాల ఆరోపణలు చేస్తూ కోర్టులో కేసులు దాఖలు చేశారు. రాజద్రోహం, ఆస్తుల విధ్వంసం, ప్రజల కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం, తిరుగుబాటు వంటి అనేక ఆరోపణలతో వారిపై కేసులు నమోదు చేశారు. ఈ పిల్లలు అందరూ 14నుండి 17 లోపు వయసుగలవారే. దేశంలో బతికే అవకాశం లేకుండా ధరలు రికార్డుస్థాయిలో పెరిగిపోయాయని ప్రదర్శకులు నిరసన తెలియజేశారు. ఇటీవలికాలంలో నైజీరియాలో నిరసన ప్రదర్శనలు పెరిగిపోయాయి. గడచిన ఆగస్టు నెలలో 20 మంది ప్రదర్శకులను పోలీసులు కాల్చిచంపారు. వందలమందిని అరెస్టు చేశారు. నైజీరియాలో 1970లో మరణశిక్ష ప్రవేశపెట్టారు. ఐతే 2016 నుండి ఇప్పటివరకూ దేశంలో ఎవరినీ ఉరి తీయలేదు. ఫెడరల్ హైకోర్టుకు పిల్లలను తీసుకువెళ్ళడం చట్టవిరుద్ధమని ఒక ప్రైవేటు లాయర్ అకిన్‌టయో బలోగమ్ అన్నారు.

## 25 కు పెరిగిన పాకిస్థాన్ సుప్రీం జడ్జిల సంఖ్య

**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్ సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 25కు పెరిగింది. ఈ మేరకు ఒక వివాదాస్పద బిల్లును పార్లమెంటరీ కమిటీ ఆమోదించింది. ఇప్పటివరకూ పాకిస్థాన్ సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 17గా ఉండేది. ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ మొండిగా ప్రభుత్వం కమిటీ ఈ బిల్లును ఆమోదించింది. సుప్రీంకోర్టును ప్రభుత్వం గుప్పెట్లో ఉంచుకునేందుకు కొత్త ప్రభుత్వం చేస్తున్న తీవ్ర ప్రయత్నాల్లో భాగమే ఇదంతా. గతనెలలో సెనేట్‌లో న్యాయమూర్తుల సంఖ్య పెంచేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిని తర్వాత సెనేట్ స్థాయీసంఘం పరిశీలనకు పంపారు. ఈ కమిటీ శుక్రవారంనాడు సమావేశమై సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 17 నుండి 25కు పెంచుతూ తీర్మానం చేసింది.

## హారిస్-ట్రంప్ సుడిగాలి ప్రచారం






**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ఇంకా మూడు రోజులే గడువు ఉన్న తరుణంలో కీలక రాష్ట్రాలలో అటు డోనాల్డ్ ట్రంప్, ఇటు కమలా హారిస్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పెన్సిల్వేనియా, అరిజోనా, జార్జియాలలో తుదివిడత పర్యటనలు చేస్తున్నారు. ట్రంప్ దేశంలో ప్రజల్ని ఒకరిపై మరొకరిని కలహాలకు రెచ్చగొడుతున్నారని కమలా హారిస్ శనివారంనాడు ప్రచార సభల్లో విమర్శించారు. ట్రంప్‌వన్నీ రాజకీయ ప్రతీకార వ్యూహాలేనని, అందుకే ఆయన ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని అన్నారు. లోకజ్ఞానంతో సమస్యలు పరిష్కారాలు చేసేందుకే తాను కట్టుబడి ఉన్నాననీ, నన్ను అర్థంచేసుకోనివారు, తనతో విభేదించేవారితో సహా దేశంలో అందరికీ అధ్యక్షురాలుగా ఉంటానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న దానికంటే చాలా ఉత్తమ అర్హతలు అమెరికాకు ఉన్నాయని అన్నారు. మన పాత్ర ఏమిటి? మన ప్రజల పట్ల మనకు ఉన్న బాధ్యతలు ఏమిటి? మిగతా ప్రపంచానికి మనం ఏ విధంగా ఆదర్శంగా ఉండాలి? అనే విషయాలను అర్థం చేసుకునే నాయకత్వాన్నే అమెరికా అధ్యక్ష పదవికి అర్హులని, అలాంటివారినే అధ్యక్ష పదవికి ఎన్నుకోవాలని కమలా హారిస్ అన్నారు. ట్రంప్ ఆలోచనావిధానం చాలా భిన్నంగా ఉందని, ఆయన అమెరికన్లను వేలెత్తి చూపిస్తున్నారనీ, ఒకరిపై మరొకరిని రెచ్చగొడుతున్నారని కమలాహారిస్ విమర్శించారు. తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడానికి వ్యూహాలు చేసేందుకే ఆయన ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ఆమె విమర్శించారు.

కాగా, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ చివరి మూడు రోజుల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. కమలా హారిస్‌ను ''రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్టు''గా చిత్రీకరించారు. తన ప్రత్యర్థి కమలా హారిస్‌పై విమర్శలతో విరుచుకుపడుతున్నారు. కమలా హారిస్ అనుసరించిన ఆర్థిక విధానాలన్నీ వినాశకరమైనవని ఆయన విమర్శించారు. ఎన్నికల ప్రచారం ముగింపునకు రావడంతో డెట్రాయిట్, మిచిగన్ కీలక రాష్ట్రాలలో ఆయన విరామం లేకుండా ప్రజల్లో తిరుగుతున్నారు. తాను అధికారంలోకి వస్తే ఒక సరికొత్త ఆర్థిక విధానాలను అమలు చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ''కమలా ఒక వామపక్ష మార్క్సిస్టు ఉగ్రవాది బెర్నీ శాండర్స్, పోకహోంటస్‌లకంటే హీనం, ఆమె మన ఆర్థిక వ్యవస్థను నాశనం చేసింది, అమెరికా వర్కర్లు మునిగిపోతున్నారు, మీరంతా ఆర్థిక విధానాలవల్ల మునిగిపోతున్నారు, కమలా హారిస్ ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను రద్దుచేస్తానని ప్రతిజ్ఞ చేసింది, అక్రమ వలసలను ఆమె ప్రోత్సహిస్తోందని అన్నారు.

## ఏలేటికి కుర్చేలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరని, కానీ తమ పార్టీపై విమర్శలు చేస్తారన్నారు. కేంద్రంలో బిజెపి ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. విమర్శలను రాహుల్ గాంధీ మాత్రం పాజిటివ్‌గా తీసుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా సాగుతుందన్నారు. కులగణన విషయంలో రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. కెసిఆర్ ప్రజలను వంచించారని, అందుకే తమకు అధికారం కట్టబెట్టారన్నారు. మంత్రులు, ఎంఎల్ఎలు స్వేచ్ఛగా పని చేస్తున్నట్లు చెప్పారు.

**5న జరిగే సమావేశానికి హాజరుకానున్న రాహుల్ గాంధీ..**

దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. దేశంలో ఎవరు ఎంత జనాభా ఉంటే అంతే ఫలాలు అందాలని రాహుల్ గాంధీ భావించారని చెప్పారు. కుల గణనపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందన్నారు. కుల గణనపై కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులతో రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సమావేశం అవుతారన్నారు. ఈ నెల 5వ తేదిన బోయిన్‌పల్లి ఐడియాలజీ సెంటర్‌లో సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వేలో పాల్గొనాలని కోరారు. అలాగే టిపిసిసి ఆధ్వర్యంలో ఈనెల 6 లేదా 7వ తేదీన అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేసి, కుల గణనతో పాటు అనేక అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన అన్నారు. కెసిఆర్‌కు బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే, సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.

## దర్యాప్తు ముగిసినట్టు కాదు

(మొదటి పేజీ తరువాయి)

దాఖలు తర్వాత పోలీసులు అనుమతి కోరిన పక్షంలో అనుమతించే అధికారం కోర్టుకు ఉందని వెల్లడించింది. ఇలాంటి అనుమతి ఉత్తర్వులను జారీ చేసే ముందు నిందితుల వాదనలు వినాల్సిన అవసరం కోర్టుకు లేదని జస్టిస్ కె.సుజన ఇటీవల తీర్పు చెప్పారు. జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసు దర్యాప్తు చేసేందుకు కింది కోర్టు పోలీసులకు అనుమతి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు మహమ్మద్ అమీర్ రహీల్ హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషనర్ తరఫు సీనియర్ అడ్వొకేట్ వేదుల వెంకట రమణ వాదిస్తూ, కింది కోర్టులో సాక్షుల విచారణ మొదలైన తర్వాత తిరిగి కేసు దర్యాప్తునకు అనుమతి ఇవ్వడం చట్ట వ్యతిరేకమన్నారు. నిందితుడు సయ్యద్ అప్నాన్ అహ్మద్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారని, పిటిషనర్‌కు మాత్రం ఇవ్వలేదన్నారు. రాజకీయ కక్షతోనే కేసును తిరిగి దర్యాప్తు కావాలని పోలీసులు కోరారన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ, గతంలో కేసు దర్యాప్తు సక్రమంగా జరగలేదని, అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేయాల్సివుందని చెప్పారు. కింది కోర్టు ఇచ్చిన దర్యాప్తు అనుమతి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కింది కోర్టులో కేసు విచారణ ప్రక్రియ ప్రారంభం కానందున పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు.

## నలువైపులా మెట్రో

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వుల్లో తెలిపారు.

**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్లు..**

మెట్రో రైలు రెండో దశ కారిడార్‌లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, రెండో దశలో మొత్తం 116.4 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు దానకిషోర్ వివరించారు. అయితే అందులో మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, పార్ట్ బిలో నిర్మించనున్న శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్ల మార్గానికి సర్వే జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. కారిడార్ 4లో నాగోలు శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ కోకాపేట నియోపోలీస్ వరకు 11.6 కిలో మీటర్లు, కారిడార్ 6లో ఎంజిబిఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, కారిడార్ 8లో ఎల్.బి. నగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కిలో మీటర్లు నిర్మించనున్నట్లు తెలిపారు. మెట్రో రైలు రెండవ దశ పార్ట్‌బిగా కారిడార్ 9లో శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీలోని స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో రైలును అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

## వందేళ్ల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



నిర్మాణ, సిద్ధాంత బలమని, జిల్లా వ్యాప్తంగా వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 476 గ్రామపంచాయితీలు, 124 మున్సిపల్ వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడాలని, ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. షరతులు, ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిపక్షాల నోళ్లు మూయించేందుకు, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించేందుకు ఇదొక్కటే సరైన మార్గం అన్నారు. రుణమాఫీ జాప్యం వల్ల ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని, వానా కాలం, యాసంగి కలిపి రెండు దఫాలుగా రైతు భరోసా చెల్లించాల్సి ఉండగా నేటికి దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. రైతు భరోసా, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి ప్రధానమైన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ఆలస్యం అయితే ప్రభుత్వం అప్రతిష్ఠ పాలు కాక తప్పదన్నారు. కుల గణనను స్వాగతిస్తున్నామని అన్నారు. గత పాలకులు చేసిన అప్పుల వల్లే రాష్ట్రానికి లోటు బడ్జెట్ ఏర్పడిందని, దీనిని చక్కదిద్దేందుకు రాష్ట్ర మంత్రి వర్గం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జమిలీ ఎన్నికల విధానాన్ని సిపిఐ వ్యతిరేకిస్తోందని, ఈ ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని, దీనిని అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. హెచ్చరించారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం కేవలం మతం పైనే మనుగడ సాగిస్తోందని, మతం పేరుతో ఓట్లు దండుకునే ప్రయత్నంలో భాగంగానే జమిలీ ఎన్నికల జపం మొదలేసిందన్నారు. పంటల ధరలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రైతులను నష్టాల ఊబిలోనికి నెడుతోందని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా జిల్లా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కర్తవ్యాలపై వివరించారు. మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, ఎండి మౌలాన, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు ..**

సీసీఐ ద్వారా రైతులు తమ ప్రత్తిని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శనివారం సుజాతనగర్ మండలంలోని దేగలమడుగు గ్రామంలో గల మంజిత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర రూ. 7521 ఉందని, రైతులు తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి అని, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. రైతులను తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపించకుండా ఇబ్బందులకు గురి చేయవద్దని, మార్కెట్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలని సూచించారు. రైతు వేదికలలో రైతు సమస్యలపై మాట్లాడేటప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ రైతు సమస్యలపై చర్చించాలన్నారు.

## 'లాంచీ' ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)



మాత్రమేనని, శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్‌పోర్ట్ వంటి వాటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ డ్యామ్‌లో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడిపిస్తారని రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు చెప్పారు. గత ఐదేళ్లుగా ప్రణాళిక రూపొందిస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యామ్‌లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యామ్ వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది. లాంచీ ప్రయాణానికి ముందు మొదటగా నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, మేనేజర్ హరి నాయక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక ఉద్యోగ సంఘ నాయకులు నరసింహ పూజా కార్యక్రమాలు నిర్వహించి జెండాను ఊపి లాంచి ప్రయాణాన్ని ప్రారంభించారు. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రంతో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాన్ని ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కేంద్రప్రభుత్వ గృహ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1,05,000 లు నిధులను వస్తాయని, మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రవేశద్వారంలో కేంద్రలోగో ఉండాలనే షరతులు ఉన్నా తాము అంగీకరిస్తామన్నారు. గృహ నిర్మణ పనుల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర గృహ మంత్రి, రాష్ట్రానికి చెందిన కేంద్రం మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామని తెలిపారు. దేశంలోనే అధికంగా నిర్మాణాలు చేపట్టిన నాలుగు 4 రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నమూనాలను తెప్పించి పరిశీలించామన్నారు.ఇండ్ల నిర్మాణంలో విషయంలో ప్రభుత్వం తరపున ఎటువంటి డిజైన్లు ఉండబోవని, లబ్దిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చని, కానీ కనీసం 400 చదరపు అడుగులు తగ్గకుండా లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని, ఆ పైన తమ సొంత పైసలతో ఎంత మేరకైనా నిర్మి ంచుకోవచ్చని స్పష్టం చేశారు.తొలి విడత గా సుమారు రూ. 28 వేల కోట్ల రూపాయిల వరకు కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వ అంచనా, అని, ఇందులో సుమారు రూ.7,740 కోట్లను ఇప్పటికే తాము బడ్జెట్‌లో కేటాయించామన్నారు. నిధులను వివిధ మార్గాలద్వారా సమీకరిస్తామని, అవసరమైతే రుణం కూడా తెచ్చుకుంటామన్నారు. స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని,అర్హులైన వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తే మంచిదేనన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600 800 ఇండ్ల నిర్మాణానికి కూడా సహకరిస్తామన్నారు. గత ప్రభుత్వం హడావుడిగా డబుల్ బెడ్ రూములను లబ్ధిదారులకు అందజేసిందని, ఈ గృహాల్లో నీళ్లు, కరెంట్ , డ్రైనేజ్ వంటి వసతులు కూడా లేవన్నారు. లబ్ధిదారుల విషయంలో కూడా అనేక ఆరోపణలు ఉన్నాయని, అందుకే దీనిపైన విజిలెన్స్‌తో ఆరా తీపిస్తున్నామని, ప్రతి పేద అర్హులకు లబ్ధిజరగాలన్నదే తమ లక్ష్యమని, పేదలకు ఎంత ఇచ్చినా తక్కువేనన్నారు.

**మలి దశలో స్థలం లేనివారికి స్థలాన్ని కేటాయిస్తాం**

ఇంటిస్థలం లేనివారికి ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూరుస్తామన్నారు. ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే కరెంట్, రోడ్లు, డ్రైనేజ్ తదితర మౌలిక వసతులను ప్రభుత్వమే సమకూరుస్తుందని చెప్పారు. నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ప్రత్యేక యాప్‌ను రూపొందించామని, ఇందులో లబ్ధిదారుల వివరాలతో పాటు ఎప్పటికప్పుడు ఇంటి నిర్మాణ పనులను కూడా అప్‌డేట్ చేస్తామన్నారు.

**లబ్ధిదారుల ఎంపిక బాధ్యత గ్రామ సభలదే**

లబ్ధిరుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండబోదని, అత్యంత నిరుపేదలకు మాత్రమే తొలి ప్రాధాన్యత ఇస్తామని, గ్రామ సభనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మొదటి దశలో ఇంటి స్థలం ఉన్న నిరుపేదలను గుర్తించి, నాలుగు వందల చదరపు అడుగుల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున నాలుగు వాయిదాలలో చెల్లిస్తామన్నారు.

**ప్రతీ మండలానికి ఒకరు, లేదా ఇద్దరు అధికారులు**

ప్రతి మండలంలో జనాభా ఆధారంగా కనీసం ఒకరు లేదా ఇద్దరు ఎఈలు ఉండేలా చర్యలు తీసుకుంటామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారే పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. నీటిపారుదల, పోలీసు గృహ నిర్మాణ సంస్థ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ శాఖలు మినహా సుమారు 16 డిపార్ట్‌మెంట్లకు చెందిన ఇంజనీర్లను ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి,వారికి ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామని వివరించారు.

## ప్రక్షాళన (మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకుని నివేదిక తయారు చేసుకోవాలని సూచించారు. ఇటీవల నియమితులైన అన్ని యూనివర్సిటీల నూతన వైస్ ఛాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణారెడ్డి శనివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఎవరి ప్రభావంతోనో వైస్ ఛాన్సలర్ల పోస్టులు ఇవ్వలేదని, మెరిట్, సామాజిక సమీకరణల ఆధారంగా వైస్ ఛాన్సలర్లను ఎంపిక చేశామని, బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ, ప్రభుత్వ సహకారం ఉంటుందని, తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సిఎం హెచ్చరించారు. గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను విద్యార్థులు యేళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి సారించాలని, విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలని వైస్ ఛాన్సలర్లను సిఎం ఆదేశించారు.

## 28 తుది గడువు(మొదటి పేజీ తరువాయి)

కూడా 8 ఫిబ్రవరి 2024 నుండి 20 అక్టోబర్ 2024 వరకు జరిగిందని ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. కాగా ఈ సారి అదనంగా 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 8.51 లక్షల నుండి 10.03 లక్షలకు గణనీయంగా పెరిగిందన్నారు. అదే సమయంలో 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 2 లక్షల 25 వేల 462 మంది, వికలాంగులు 5 లక్షల 28 వేల 085 మంది ఉన్నారని ఆయన వెల్లడించారు. గతంతో పోలిస్తే థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య కూడా 2 వేల 737 నుంచి 2 వేల 777కి పెరిగిందన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన, ఇంకా ఎన్‌రోల్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకోని అర్హులైన పౌరులందరూ కూడా 29 అక్టోబర్ 2024 నుండి 28 నవంబర్ 2024 వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ సమయంలోనే ఓటర్ల క్లెయిమ్స్, అభ్యంతరాలను కూడా వెల్లడించవచ్చన్నారు. వీటన్నింటినీ పరిశీలించి తుది ఓటర్ల జాబితా 6 జనవరి 2025న ప్రచురితం కానుందని, అప్పటి లోగా ఓటర్ల జాబితాలో చేరని 18 ఏళ్లు నిండిన యువత తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ఓటర్లు, రైతుల వినతి మేరకే మరో సారి ఓటర్ల సౌకర్యార్థం ఈ నెల 9, 10 తేదీల్లో శని, ఆదివారాల్లో ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తూ ఓటర్లుగా చేరాలని విజ్ఞప్తి చేస్తున్నామని సిఈఓ తెలియజేశారు. చదువుకున్న ఓటర్ల కోసం ఈసిఐ డాట్ జిఓవి డాట్ ఇన్ (eci.gov.in) లోకి లాగిన్ అయి తమ పేర్లు జాబితాలు ఉన్నదీ లేనిదీ తెలుసుకోవచ్చన్నారు. ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ విహెచ్ఎ (VHA) ద్వారా ఓటర్ల పోలింగ్ స్టేషన్ సమాచారంతో సహా తమ నమోదు వివరాలను ధృవీకరించుకోవాలని సిఇఒ సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటర్లు తమ పేర్లు, చిరునామా లేదా ఏదైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఓటర్లు ఆన్‌లైన్‌లో లేదా విహెచ్ఏ VHA ద్వారా అందుబాటులో ఉన్న ఫారం 8ని ఉపయోగించి లేదా బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ )ని సంప్రదించడం ద్వారా జాబితాలో దిద్దుబాట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

## తెలంగాణదే రికార్డు (మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఏడాది కూడా కాకముందే దేశంలోనే అతి పెద్ద రుణమాఫీ అమలు చేశామని, 22 లక్షల మందికి పైగా రైతులకు రూ.2 లక్షల వరకు రూ.18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి, కేవలం 25 రోజుల్లోనే జమ చేశామని, రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా రాజులా జీవిస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని పొందుతున్నందుకు మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని సిఎం తెలిపారు. అన్నారు. దశాబ్ద కాలం పాటు పరీక్షలు, ఉద్యోగాల నియామకాల్లో విఫలమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో పాటు గ్రూప్స్ పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తోందని తెలిపారు. 11 నెలలలోపే కాంగ్రెస్ ప్రభుత్వం 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిందని, బిజెపి పాలిత ఏ రాష్ట్రంతో పోల్చినా ఇది రికార్డ్ అని స్పష్టం చేశారు. గతంలో విస్మరించిన మూసీ నదిని పరిశుభ్రం చేయడంతో పాటు పునరుద్ధరణ చేస్తున్నామని, గత పదేళ్లుగా ధ్వంసం చేసిన, కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, నీటి వనరులను సంరక్షిస్తున్నామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మూసీ నదీ పరివాహక ప్రాంతం ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురికాలేదని సిఎం చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాన్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, అందుకోసం మాస్టర్ ప్లాన్ ఖరారవుతోందని సిఎం వెల్లడించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు తామిచ్చిన ప్రతి వాగ్దానం తమకు పవిత్రతో కూడిన నిబద్ధత అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించిందని, అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోందని, గ్రూప్ 1, 2, 3, 4 దాదాపు 11 నెలల కంటే తక్కువ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించిందని, ఇది ఏ బిజెపి రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు అని సిఎం పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించిందని, దశాబ్దం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు ఆహారం, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా కేటాయింపులను పెంచామని తెలిపారు.

# అన్ని జిల్లాల్లో తక్షణమే పూర్తిస్థాయి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో తక్షణమే ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల ఏర్పాటుపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వేల కోట్ల ప్రజాధనాన్ని ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్న నేపథ్యంలో ఈప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సన్నరకాలకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించడంతోపాటు కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని ఆదేశించారు. తాలు పేరుతో రైస్ మిల్లర్లు కోత విధించకుండ కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపుకుగాను బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 వివరించి రైస్ మిల్లర్లతో బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించకపోతే జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని సూచించారు. ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమా అయ్యేలాచూడాలని తెలిపారు.. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకు ముందు ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ సూచనలు చేశారు.

# అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై రిజిస్ట్రార్‌కు హక్కులేదు

## మంచిర్యాల కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం

**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** అసైన్డ్ భూముల నురిజిస్ట్రేషన్ చేసే హక్కు సబ్‌రిజిస్ట్రార్‌కు లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి రిజిస్ట్రేషన్ చేసిన సబ్‌రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అంతేగాకుండా మంచిర్యాల మండలం కాశీపేట్ మండలం పెద్దనపల్లి సర్వే నెం. 5/33లోని8 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించి ఎలాంటి రిజిస్ట్రేషన్‌లను అనుమతించరాదని సబ్‌రిజిస్ట్రార్‌లకు ఆదేశాలు జారీ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తమ పూర్వీకులకు కేటాయించిన అసైన్డ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయడాన్ని సవాలు చేస్తూ ఎస్.పద్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ భాస్కర్‌రెడ్డి ఇటీవల విచారించారు. ప్రస్తుతం ఈ భూమి ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉందని పిటిషనర్ లాయర్ తెలిపారు. 2013నాటి తహసిల్దార్ ఉత్తర్వులకు విరుద్ధంగా సబ్‌రిజిస్ట్రార్ ఈ భూమిపై విక్రయ దస్తావేజులను అనుమతిస్తున్నారన్నారు. అసైన్డ్ చట్టం ప్రకారం అసైన్డ్ భూముల ను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌లకు 6 నెలల శిక్షార్హులన్నారు.వాదనల తర్వాత హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబరు 22వ తేదీకి వాయిదా వేసింది.




# రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 1 వరకు వైభవోపేతంగా కార్తీకమాస దీపోత్సవం

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు వైభవోపేతంగా 'సామూహిక కార్తీకమాస దీపోత్సవ వేడుకలు' నిర్వహించనుందని దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ తెలిపారు. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లో కార్తీకమాస దీపోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించేలా కార్యనిర్వహణాధికారులు, అసిస్టెంట్ కమిషనర్లకు మంత్రి సురేఖ ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అన్ని దేవాలయాల్లో కార్తీక దీపోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, ఒత్తులు ఉచితంగా అందించాలని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ ఇఒలను అదేశించారు. కార్తీక సోమవారాల్లో ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తాను స్వయంగా పాల్గొననున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా కార్తీక మాసం మొదటి సోమవారం ఈనెల 4వ తేదీన కీసరలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం నిర్వహించే కార్తీక మాస దీపోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

### మహిళా భక్తులకు ఉచితంగా పూజ సామాగ్రి

కార్తీక మాస దీపోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా అభిషేకాలు, హోమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు వంటి ప్రత్యేక పూజల నిర్వహించనున్నమని ఈ కార్యక్రమాల్లో పాల్గొనే మహిళా భక్తులకు ఉచితంగా పసుపు కుంకుమ,ప్రధాన దేవాలయాల్లో మహిళా భక్తులకు బ్లౌజ్ పీస్‌ల పంపిణీ, ప్రతిరోజు సాయంత్రం సామూహిక దీపోత్సవ సమయంలో ప్రత్యేక ప్రసాదాన్ని అందజేయనున్నామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సంబంధిత దేవాలయానికి చెందిన నిధులు, దాతల సహకారంతో ప్రతిరోజు సాయంత్రం స్థానిక కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడంతో పాటు కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి రోజున స్థానిక కళాకారులు, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రముఖ కళాకారులతో ప్రవచనాలు, భజనలు, కీర్తనలు, భక్తి పాటలు, శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యాలు, బుర్రకథ, హరికథ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని వెల్లడించారు. అంతేకాకుండాకార్తీకదీపాలను వదిలేందుకు నీటి కొలనుల ఏర్పాటు చేయడం, భక్తి ఛానల్, ఎఫ్ఎం రేడియో తదితర సమాచార సాధనాల ద్వారా కార్తీక మాస దీపోత్సవ వేడుకల ప్రచారం నిర్వహించడంతో పాటు అవకాశమున్న చోట ప్రత్యేక 'నది హారతి' కార్యక్రమాలను నిర్వహించనున్నామని, అదేవిధంగా టిజిఎస్‌ఆర్‌టిసి సహకారంతో ప్రత్యేక రవాణా సదుపాయ కల్పించనున్నట్లు మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.

# ఐదేళ్లలో వ్యవసాయ రంగంలో అగ్రగామిగా రాష్ట్రం

## నూతన వ్యవసాయ అధికారులకు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం




**ప్రజాపక్షం/హైదారబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్య రంగం వ్యవసాయ రంగమని వ్యవసాయ, కోఆపరేటివ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే ప్రభుత్వం సంకల్పములో వ్యవసాయాధికారులందరూ భాగస్వాములు కావాలని కోరారు. శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రములో కొత్తగా నియమితులైన వ్యవసాయాధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల అనుభవాలే మనందరికీ పాఠాలు అనీ, తరగతి గదుల్లో నేర్చుకొన్న సాంకేతిక విజ్ఞానాన్ని దానికి జోడించినట్లయితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. రైతుల యొక్క ప్రతీ సమస్యకు పరిష్కారం చూపెట్టాల్సిన బృహత్తర బాధ్యత వ్యవసాయాధికారుల మీద ఉందని ఉద్బోధించారు.. రైతులను సాంప్రదాయ పంటల సాగునుండి వాణిజ్య పంటల సాగకు ప్రోత్సహించాలని, అదేవిధంగా పంటల మార్పిడి అవశ్యకతను వివరిస్తూ, జీవవైవిధ్యం కాపాడుకోవాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించి, తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడేటందుకు మనమందరం కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఈ రంగములో మీరు ఉన్నందుకు గర్వపడాలని సూచించారు. ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, సంవత్సరాల తరబడి మీరు చేసిన సేవలు గుర్తుంచుకొనే విధంగా కృషి చేయాలని కొత్తగా నియమితులైన వ్యవసాయాధికారులను కోరారు. ఎప్పటికప్పుడు అధికారులందరూ, సాంకేతికంగా వస్తున్న మార్పులను, పద్ధతులను తెలుసుకొంటూ, రైతులకు చేరవేయాలని, వాతావారణ పరిస్థితులలో వస్తున్న మార్పులను గ్రహిస్తు, రైతులకు దిశా నిర్ధేశము చేయాల్సిన అవసరం ఉందన్నారు.అధికారులందరకీ ఎప్పటికప్పుడు వారి నైపుణ్యాన్ని పెంచే విధంగా శిక్షణ తరగతులను నిరంతరం నిర్వహించాల్సిందిగా అక్కడే ఉన్న వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, కోర్సు కోఆర్డినేటర్ ఉషారాణి, ఎంసిహెచ్‌ఆర్‌డి డైరెక్టర్ జనరల్ శశాంక గోయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన అధికారులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 51వేల చెక్కును మంత్రి తుమ్మలకు నాగేశ్వరరావుకు అందజేశారు.

# పూర్తిస్థాయి పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## కేంద్రాల్లో అలస్యం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

### సిసిఐ అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 4వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిసిఐ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం సచివాలయంలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి మార్కెటింగ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, సిసిఐ జిఎం. అర్జున్ దావేరి సిబ్బందితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తక్షణ మే పూర్తిస్థాయిలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు రైతులు తక్షణమే తమ పంటను అమ్ముకునే పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందుకు, ప్రతి కొనుగోలు కేంద్రంలో సిసిఐ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే తేమ శాతంపై కూడా సడలింపులు ఇవ్వాలని, తద్వారా రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉంటుదని,మంత్రి తుమ్మల సిసిఐ అధికారులను కోరారు. పత్తిని అమ్మిన వెంటవెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలని, పెండింగ్ చెల్లింపులపై ట్రాకింగ్ నిర్వహించాలన్నారు.అదేవిధంగా సిసిఐ ప్రమాణాలకు అనుగుణంగా మార్కెట్‌కు తీసుకువచ్చే పంట తేమశాతం 8% నుంచి 12% మధ్య లో ఉండేలా రైతులకు మరింత అవగాహన కల్పించి, గరిష్ట మద్దతు ధర పొందేవిధంగా వారిని ప్రోత్సహించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. వాట్సాప్ చాట్ యాప్ నంబర్ 889 72811 11ద్వారా అందిన రైతుల ఫిర్యాదులు రెండు పనిదినాల్లో పరిష్కరించడంతోపాటు కొనుగోలు కేంద్రాలు, వేచి ఉండే సమయం, చెల్లింపు స్థితి, ఫిర్యాదుల స్థితి, అర్హత తదితర వివరాలను తెలుసుకునేందుకు రైతులు వాట్సాప్ చాట్ యాప్‌ను వినియోగించుకొనేలా ప్రచారం చేయాలన్నారు.

# వారంలోగా నిర్ణయం తీసుకోండి

## ప్రత్యేక కమిషన్ ఏర్పాటు వినతిని పరిశీలించాలని హైకోర్టు తీర్పు ఆదేశం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాజకీయంగా వెనుకబడిన బిసి జనాభా ఎంపెరికల్ డేటా సేకరణ నిమిత్తం నియమించిన బిసి కమిషన్ స్థానంలో అంకిత భావంతో పనిచేసే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే పిటిషనర్ ఆర్ కృష్ణయ్య వినతి పత్రాన్ని పరిశీలన చేసి వారంలోగా తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రతి అందిన వారంలోగా ప్రభుత్వం తక్షణం నిర్ణయం తీసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణలోగా ప్రభుత్వం తమ వాదనలతో కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌ల కల్పన కోసం రాజకీయంగా వెనుకబడిన వర్గాల (బిసి) జనాభా గణాంకాల సేకరణ కోసం ప్రత్యేక కమిషన్‌గా బిసి కమిషన్‌నే ప్రభుత్వం పరిగణించడం చట్ట వ్యతిరేకమంటూ రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూరేపల్లి నంద ఇటీవల విచారణ చేపట్టారు. బిసి కమిషన్‌నే ప్రత్యేక కమిషన్‌గా ప్రభుత్వం పేర్కొనడం డాక్టర్ కె.కృష్ణమూర్తి, వికాస్ కిషన్‌రావు గవా లి కేసుల్లో సుప్రీం కోర్టు జడ్జిమెంట్లకు వ్యతిరేకం. బిసి కమిషన్ చట్టం కింద బీసీ కమిషన్ ఏర్పాటవుతుంది. ఇది బిసిలకు కల్పించిన రిజర్వేషన్‌ల సమీ క్ష మాత్రమే చేస్తుంది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ల కల్పనకు క్షేత్రస్థాయిలో వాస్తవ గణాంకాల సేకరణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి. అధికరణ 243డి(6), 243టి(6)ల ప్రకారం, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి. మహారాష్ట్రలో బిసి కమిషన్‌నే ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌గా నియమించగా, అది ఇచ్చిన మధ్యంతర నివేదికను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఫలితంగా మహారాష్ట్ర సర్కార్ బాంథియా కమిషన్ ను ఏర్పాటు చేసింది. బిసి కమిషన్ ఇచ్చే నివేదిక రిజర్వేషన్‌ల పునఃసమీక్షకు తప్ప రాజకీయ రిజర్వేషన్‌ల కల్పనకు గణాంకాలుగా పరిగణించరాదు... అని పిటిషనర్ లాయర్ వాదించారు. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదిస్తూ, బిసి కమిషన్ చేస్తున్నది కరెక్టేనని చెప్పారు. మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించాలని కోరారు. రెండున్నర నెలల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. 2021లో ప్రభుత్వం జిఒ 9 అమలుకు వీలుగా గణాంకాల సేకరణకు విధివిధానాల రూ పకల్పనకు మరో జిఒ 47 జారీ అయ్యిందన్నారు. ఈనెల 9న జిఒ 47 జారీ చేసిందన్నారు. ఈ జిఒ ను పిటిషనర్‌లు సవాలు చేయలేదు కాబట్టి మ ధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్నారు. వాదన ల తర్వాత హైకోర్టు..

ప్రభుత్వానికి ఏమైనా అ భ్యంతరాలుంటే మధ్యంతర ఉత్తర్వుల తొలగింపునకు కౌంటరుతో పాటు పిటిషన్ దాఖలు చేయాల ని చెప్పింది. రాజ్యాంగంలోని అధికరణ 340, సు ప్రీం కోర్టు తీర్పుల ప్రకారం రాజకీయాల్లో బిసి లకు రిజర్వేషన్‌ల కల్పన నిమిత్తం ప్రత్యేక కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చెప్పింది. బిసి కమిషన్‌నే ప్రత్యేక కమిషన్‌గా పరిగణించాలంటూ ఈ నెల 9న ప్రభుత్వం జారీ చేసిన జిఒ 47 సరికాదని స్పష్టం చేసింది. ఇది సుప్రీం కోర్టు తీర్పులు, రాజ్యాంగ అధికరణాలకు వ్యతిరేకమని వెల్లడించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను నవంబరు 21వ తేదీకి వాయిదా వేసింది.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషా ఖరారు చేసేందుకే కమిషన్

## రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్



**ప్రజాపక్షం/ హనుమకొండ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బిసి కమిషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో ఆరు జిల్లాల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుండి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించాల న్నారు. అదేవిధంగా ఆయా జిల్లాల కలెక్టర్లు బిసిల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించారని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో అన్ని కుటుంబాలు నమోదు అయ్యేటట్టు ఆయా కుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు వచ్చిన బిసి కమిషన్ చైర్మన్ హనుమకొండ కలెక్టరేట్‌లో సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజాభిప్రాయాలను బిసి కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరించింది. సుదీర్ఘంగా సాగిన బిసి కమిషన్ విచారణలో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల నుండి వచ్చిన కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను స్వీకరించారు. రిజర్వేషన్లు, కులాల స్థితిగతులపై వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను వినడంతో పాటు లిఖితపూర్వ కంగా అందించిన విజ్ఞప్తులు, దరఖాస్తులను బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మి స్వీకరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బిసి కమిషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు.

ఆయా జిల్లాల వారీగా కేటాయించిన సమయంలో బిసి కమిషన్ బృందం వివిధ కుల సంఘాల ప్రతినిధులతో పాటు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ విజ్ఞప్తులను అందించి ఆయా కులాలు ఎదుర్కొంటున్న స్థితిగతులను, దామాషా ప్రకారం అందాల్సిన వాటి వివరాలను నివేదించారు. తమ తమ సామాజిక వర్గాల వారీగా సరైన అవకాశాలు, ప్రాతినిధ్యం, రాజకీయాల్లో బిసిలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కమిషన్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకానికి నెల వారీగా చెల్లిస్తున్న రాయితీని వెల్లడించాలి: నాగేశ్వరరావు

**పజాపక్షం /హైదరాబాద్ :** మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రభు త్వం కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి నెలకు ఎంత? చెల్లించిందెంత ? బాకీ ఎంత ? పూర్తి వివరాలను ఆర్‌టిసి యాజమన్యం తక్షణమే వెల్లడించాలని ఆర్‌టిసి మాజీ బోర్డు డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాయితీ విద్యుత్ పేర ప్రతి నెలా ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు రూ.958 కోట్లు విడుదల చేస్తూ జిఒ జారీ చేసిందని, అదేవిధం గా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం పేర ఆర్‌టిసికీ ప్రతి నెల ఎంత మొత్తం చెల్లిస్తున్నారో వివరాలను వెల్లడించాలన్నారు. ఈ పథకం అమల్లోకి వచ్చిన డిసెంబర్ ' 2023 నుంచి అక్టోబర్ ' 2024 వరకు విడుదల చేసిన నెలల వారీ మొత్తాన్ని రవాణా శాఖ కార్యదర్శి తక్షణమే పత్రి కా ప్రకటన ద్వారా ప్రకటించాలని, నిధుల విడుదలను చిదంబర రహస్యంగా మార్చొద్దని శనివారం ఓ ప్రకటనలో నాగేశ్వర రావు కోరారు.

# వేగవంతంగా సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ పనులు

- లిఫ్ట్ నిర్మాణంపై సమీక్షలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- ప్రాజెక్టుపై ఇప్పటి వరకు ప్రభుత్వ వ్యయం రూ .6,401.95 కోట్లు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలో సాగు నీరు, త్రాగు నీటితో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. ఇందుకోసం ఓ రూట్ మ్యాప్ రూపొందించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అందుకు అవసరమైన భూసేకరణ కోసం ప్రత్యేక సర్వే టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు ప్రకటించారు. సీతారాం లిఫ్టు ప్రాజెక్టు నిర్మాణ పనులపై శనివారం ఎర్రమంజిల్ జలసౌదలో ఇరిగేషన్ అధికారులతో మంత్రులు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాట్లాడుతూ వచ్చే 6 నెలలు చాలా క్రియాశీలమని, సత్తుపల్లి ట్రంకు, ట్రంక్ కెనాల్, యాతలకుంట చెరువు వరకు పనులు పూర్తి చేసుకొంటే వచ్చే పంటకాలానికి సాగునీరందించే అవకాశముంటుందన్నారు. అందుకు అనుగుణంగా దానికి సంబంధించి డిజైన్లు, టెండర్ల ప్రక్రియ వెంటనే చేపట్టాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అందుకు గాను అవసరమైన భూసేకరణకు గాను ప్రత్యేకంగా సర్వే బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గాను 6,234.91 ఎకరాల భూమిని సేకరించినట్లు ఆయన వివరించారు. ఇంకా సేకరించాల్సింది 993 ఎకరాలు ఉందని వివరించారు. అందు కోసం సత్వరమే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని సూచించారు. అనంతరం ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ప్రారంభోత్సవం చేసుకున్న ఈ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం తమ శాఖకు అత్యంత ప్రాధాన్యత అని, ఈ ప్రాజెక్ట్ కు అవసరమైన నిధులు కానీ, పరిపాలన అనుమతులు ఇచ్చే బాధ్యత తాను తీసుకొంటానని, అధికారులు త్వరితగతిన పనులు ఆరంభించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని ప్రతీ 15 రోజులకు సమీక్షించి, తనకు ఎప్పటికప్పుడు వివరాలు అందచేయాల్సిందిగా సెక్రటరీ శ్రీ ప్రశాంత్ పాటిల్ గారిని ఆదేశించారు. జులై 2025 లక్ష్యంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి అన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. ప్రాజెక్టు పూర్తి అయితే 3.28 లక్షల కొత్త ఆయకట్టు సేద్యంలోకి వస్తుందన్నారు. అంతే కాకుండా 550 చెరువులకు సమృద్ధిగా నీరు చేరుతుందన్నారు. తద్వారా అదనంగా మరో 1.16 లక్షల ఏకరాలు సేద్యంలోకి వస్తుందన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు పై 6,401.95 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. యుద్ధప్రాతి పదికన ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# కార్తీక మాసంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

## టిజిఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ వెల్లడి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పవిత్ర కార్తీక మాసంలో ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టిజిఎస్‌ఆర్‌టిసి ఎండి విసి.సజ్జనర్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట, తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని ఆయన వెల్లడించారు. శనివారం హైదరాబాద్ బస్ భవన్ నుంచి ఆర్‌టిసి పనితీరు తదితర అంశాలపై వర్చ్‌వల్‌గా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆర్‌టిసికి కార్తీక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నామని ఈ సందర్భంగా సజ్జనార్ తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు వివరించారు. కార్తీక మాసం నేపథ్యంలో శైవక్షేత్రాలు, దైవ దర్శనాలు, శుభకార్యాలకు నేరుగా ఆర్‌సి బస్సులను అద్దె కు తీసుకునే వారికి ఆర్‌టిసి యజమన్యం శుభవార్త అద్దె ప్రాతిపదికన చార్జీలను తగ్గించినట్లు తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటరుకు రూ. 11, ఎక్స్‌ప్రెస్ రూ.7, డిలక్స్ రూ. 8, సూపర్ లగ్జరీ రూ.6, రాజధాని రూ.7మేర తగ్గించినట్లు పేర్కొన్నా రు. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సిఒఒ) డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, వి నోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, హెచ్వోడీలు శ్రీదేవి, శ్రీధ ర్, వెంకన్న, సుధా పరిమళ, విజయభాస్కర్, శ్రీనివాసరావులతో పాటు వర్చ్వల్గా ఆర్ఎంలు, డిప్యూటి ఆర్ఎంలు, డిఎంలు పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
**చందానగర్ సర్కిల్-21 : ఎస్ఎల్‌పి జోన్**
టెండర్ నోటీసు ('ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా)
NIT నెం. 20/EE/GHMC/DIV-21/2024-25, తేదీ: 02.11.2024
నెం. 20/EE/GHMC/DIV-21/2024-25 (ఐటం నెం.01 నుండి 03), తేదీ: 02.11.2024 ప్రకారం టెండర్లను ఆహ్వానించడమైనది. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా (03) పనులకు అంచనా విలువ: రూ.3.97 లక్షలు. 04.11.2024న మ.2.00గం.ల నుండి 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్‌లో బిడ్లను విక్రయం తెరవబడుతుంది. బిడ్ల సమర్పణకు చివరి తేది: 07.11.2024 మ.2.00 గంటలకు. బిడ్ల విక్రయం సమర్పణ సమయానికి ఒక గంట ముందు ముగుస్తుంది. మరిన్ని వివరాలను https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్ : జిహెచ్ఎంసి
DIPR R.O. No. : 6130-PP/CL/ADVT/1/2024-25, Date: 02-11-2024

ఫోకస్

# క్రీడ

## క్రీడలు ఎప్పుడు మొదలయ్యాయి?

ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. ఎన్నో ప్రాంతాల్లో జరిగిన లేదా జరుగుతున్న తవ్వకాల్లో లభించిన ఆధారాలను బట్టి క్రీడలు సుమారుగా 3000 సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయని నిర్ధారణకు వచ్చారు. మొదటిసారి గ్రీస్‌లో అధికారిక క్రీడా పోటీలో ప్రారంభమయ్యానడానికి చారిత్రక ఆధారాలు ఉన్నాయి. అయితే, క్రీస్తు పూర్వం 7000 ప్రాంతంలోనే శారీరక శ్రమ క్రీడాగా అభివృద్ధి చెందినట్టు చరిత్రకారుల అభిప్రాయం. ఆ రోజుల్లో ఎవరైనా యుద్ధంలో పోరాడే శక్తిసామర్థ్యాలు కలిగి ఉన్నారో లేదో తెలుసుకోవడానికి క్రీడా పోటీలను జరిపేవారు. రెజ్లింగ్‌కు సంబంధించిన చిత్రాలు ఫ్రాన్స్‌లో కనిపిస్తాయి. అవి సుమారు 15300 సంవత్సరాల క్రితం నాటివని పురావస్తు పరిశోధకులు తేల్చారు. ఇలావుంటే, మొదటి ఒలింపిక్స్ గ్రీస్ వేదికగా క్రీస్తుపూర్వం 776 సంవత్సరాలో జరిగాయి. ప్రారంభం లో కేవలం స్ప్రింట్ (షార్ట్ డిస్టెన్స్ రన్నింగ్), బాక్సింగ్, రెజ్లింగ్, రథాల పందెం, జావెలిన్ త్రో వంటి క్రీడలు మాత్రమే ఒలింపిక్స్‌లో ఉండేవి. ఆధునిక ఒలింపిక్స్ 1896, ఏప్రిల్ 6న గ్రీస్ (ఏథెన్స్)లో జరిగాయి. ప్రపంచ యుద్ధాలు, కొవిడ్ వంటి అత్యంత అరుదైన సందర్భాల్లో తప్ప, ప్రతి నాలుగేళ్లకోసారి ఒలింపిక్స్‌ను నిర్వహిస్తున్నారు. ఇప్పుడు మంచుపై నిర్వహించే ఐస్ హాకీ, స్కీయింగ్ వంటి క్రీడలను వింటర్ ఒలింపిక్స్ పేరుతో జరుపుతున్నారు. అదే విధంగా దివ్యాంగుల కోసం పారాలింపిక్స్‌ను నిర్వహిస్తున్నారు. అందుకే రెగ్యులర్ ఒలింపిక్స్‌ను సమ్మర్ ఒలింపిక్స్‌గా పేర్కొంటున్నారు. ఆధునిక తొలి ఒలింపిక్స్‌లో 43 క్రీడాంశాల్లో పతకాల కోసం 241 మంది పోటీపడ్డారు. ఈ ఏడాది పారిస్ (ఫ్రాన్స్) ఒలింపిక్స్‌లో 32 క్రీడలకు సంబంధించిన 329 ఈవెంట్స్‌లో 10,714 మంది తమ అదృష్టాన్ని పరీక్షించు కున్నారు. 2028 ఒలింపిక్స్‌కు లాస్ ఏంజిలిస్ (అమెరి కా) ఆతిథ్యమిస్తుంది. వింటర్ ఒలింపిక్స్‌ను అదే ఏడాది మిలన్‌లో నిర్వహిస్తారు. అదే విధంగా 2030 సమ్మర్ ఒలింపిక్స్ బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా) వేదికగా జరుగుతాయి. వింటర్ ఒలింపిక్స్‌ను నైస్‌లో నిర్వహిస్తారు.



# భారత్‌కు ‘వైట్‌వాష్’ భయం!



న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను భారత్ ఇప్పటికే 0–2 తేడాతో కోల్పోయింది. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న, చివరి, మూడో టెస్టును గెలిచి లేదా కనీసం డ్రా చేసుకోవడం ద్వారా వైట్‌వాష్ నుంచి తప్పించుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. 0–3 దేఆతో సిరీస్‌ను జార్చుకుంటుందని అనుకోవడం తొందరపాటే అవుతుంది. అయితే, టీమిండియా క్రికెటర్లు ఆడుతున్న తీరు అభిమానులను నిరాశపరుస్తున్నది. స్వదేశంలో... వేలాది మంది అభిమానుల సమక్షంలో, అనుకూలమైన వికెట్‌పై ఏ జట్టయినా అద్భుతంగా రాణిస్తుంది. విజయానికి ప్రయత్నిస్తుంది. కానీ, అందుకు భిన్నంగా ఆడుతున్నది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మొదటి టెస్టును 8 వికెట్ల తేడాతో, పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) స్టేడియంలో జరిగిన రెండో టెస్టును 113 పరుగుల తేడాతో చేజార్చుకుంది. సిరీస్‌ను కోల్పోయింది. భారత్‌లో న్యూజిలాండ్ ఒక టెస్టు సిరీస్‌ను గెల్చుకోవడం ఇదే మొదటిసారి. అంతకు ముందు 12 టెస్టు సిరీస్‌లు ఆడినప్పటికీ, ఎన్నడూ సిరీస్‌ను రబ్బర్‌ను అందుకోలేదు. నిజానికి అన్ని టెస్టు సిరీస్‌లలో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే తన ఖాతాలో వేసుకోగలిగింది. 1969లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన టెస్టులో మొదటిసారి భారత్‌ను భారత్‌లో ఓడించింది. 1988లో, ముంబయి వాంఖడే స్టేడియంలో మ్యాచ్‌ని కైవం చేసుకోవడం ద్వారా సిరీస్‌ను 1–1గా డ్రా చేసుకుంది. 2003–04 సీజన్‌లో జరిగిన టెస్టు సిరీస్ 0–0గా డ్రా అయింది. అంతకు మంచి భారత దేశంలో న్యూజిలాండ్ జట్టు టెస్టు ఫార్మాట్‌లో సాధించిన అద్భుతాలు ఏవీ లేవు. కాగా, స్వదేశంలో భారత్ ఒకటి కంటే ఎక్కువ మ్యాచ్‌లు జరిగిన టెస్టు సిరీస్‌లలో వైట్‌వాష్ పరాభవాన్ని 1999–2000 సీజన్‌లో ఎదుర్కొంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను దక్షిణాఫ్రికా చేతిలో పోగొట్టుకుంది. కాగా, 1933–34లో ఇంగ్లండ్‌తో (భారతదేశంలో మొదటి టెస్టులు), 1956–57లో ఆస్ట్రేలియాతో, 1966–67లో వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లను 0–2 తేడాతో భారత్ కోల్పోయింది. ఏదిఏమైనా టీమిండియా స్వదేశంలో టెస్టు సిరీస్‌ను చేజార్చుకోవడం చాలా అరుదు. అలాంటి చేదు అనుభవాన్ని అభిమానులు చవిచూడకుండా ఉండాలనే కోరుకుందాం.

## పోటీ కోసం జికె

(గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

- సత్యశోధక్ సమాజ్ స్థాపకుడు ఎవరు?
  జ్యోతిబా పూలే
- గుప్తరాజుల తర్వాత, ఏ రాజులు గరుడను తమ రాష్ట్ర చిహ్నంగా చేసుకున్నారు?
  పల్లవ
- పరమసౌగత్ బిరుదును ఎవరు స్వీకరించారు?
  రాజ్యవర్ధన్
- గ్రేట్ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం ఏ సంవత్సరంలో జరిగింది?
  1917–1923
- ప్రపంచంలో అతిపెద్ద సరస్సు ఏది?
  బైకాల్‌లేక్ సుపీరియర్
- సౌర వ్యవస్థలోని ఏ గ్రహాన్ని ‘రెడ్ ప్లానెట్’ అని పిలుస్తారు?
  బృహస్పతి
- ‘వార్ అండ్ పీస్’ నవల ఎవరు రాశారు?
  టాల్‌స్టాయ్‌ఇవాన్
- జపాన్ రాజధాని ఏది?
  టోక్యోసియోల్
- ప్రపంచంలో అత్యంత పొడవైన నది ఏది?
  నదియాంగ్జీ
- మంటలను ఆర్పడానికి ఉపయోగించే వాయువు ఏది?
  కార్బన్ డయాక్సైడ్
- ఆస్ట్రేలియా జాతీయ చిహ్నం ఏ జంతువు?
  కంగారుకోలా
- కింది వాటిలో గ్యాస్ జెయింట్ కానీ గ్రహం ఏది?
  అంగారకుడు
- మొక్కలు సూర్యరశ్మిని శక్తిగా మార్చే ప్రక్రియ పేరు ఏమిటి?
  కిరణజన్య సంయోగక్రియ
- మొదటి అంతర్జాతీయ ఆధునిక ఒలింపియాడ్ ఏ సంవత్సరంలో జరిగింది?
  1896
- వీటిలో ఏ విభాగాలకు నోబెల్ బహుమతిని ప్రదానం చేస్తారు?
  మందు
- హిట్లర్ పార్టీని ఇలా అంటారు?
  క్లాన్‌డెమోక్రటిక్
- అతి పెద్ద ద్వీపం ఏది?
  గ్రీన్లాండహవాయి
- అత్యంత వేడిగా ఉండే ఖండం ఏది?
  ఆఫ్రికా
- కోలాలు సాధారణంగా ఏమి తింటాయి?
  యూకలిప్టస్
- ఫ్రాన్స్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రెడ్ ఏది?
  బాగెట్‌వైట్
- జపాన్ అధికారిక కరెన్సీ ఏది?
  యువన్‌యెన్
- ఉరుములు మరియు వర్షం యొక్క భయం ఏమిటి?
  అంబ్రోఫోబియా
- లాటిన్‌లో కార్పె డైమ్ అంటే ఏమిటి?
  క్షణం
- కింది వాటిలో ఆఫ్రికాలో లేని దేశం ఏది?
  మెన్‌సూడాన్
- భూమి ఊపిరితిత్తుగా దేనిని పరిగణిస్తారు?
  అమెజాన్ రెయిన్ ఫారెస్ట్
- సుషీ ఎక్కడ నుండి వస్తుంది?
  జపాన్

# బాక్సింగ్ మొనగాడు హోమ్స్



ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ చాపియన్లు చాలా మందే ఉన్నారుగానీ, మహమ్మద్ అలీ, జార్జి ఫోర్మన్, ఇవాండర్ హోలీఫీల్డ్, మైక్ టైసన్ వంటి అసాధారణ ప్రతిభావంతులు కొద్ది మందే కనిపిస్తారు. అలాంటి అరుదైన బాక్సింగ్ మొనగాళ్ల జాబితాలో చేరే మరో పేరు లారీ హోమ్స్. 1949 నవంబర్ 3న అమెరికాలోని జార్జియా రాష్ట్రం కచ్‌బర్ట్‌లో జన్మించిన హోమ్స్‌కు అలనాటి మేటి బాక్సర్ మహమ్మద్ అలీని ఓడించిన రికార్డు ఉంది. కెరీర్‌లో 75 హెవీవెయింట్ చాంపియన్‌షిప్ ఫైట్స్‌లో పాల్గొన్న హోమ్స్ 69 విజయాలు నమోదు చేశాడు. వాటిలో 44 నాకౌట్ ద్వారా సంపాదించినవే. కేవలం తొమ్మిది ఫైట్స్‌లో మాత్రమే అతను పరాజయాలను ఎదుర్కొన్నాడు. ప్రొఫెషనల్‌గా మారిన తర్వాత, 1972 మే 21న తొలి ఫైట్‌లో రాడిల్ దుప్రీని చిత్తుచేశాడు. కెరీర్‌లో 48 వరుస విజయాలను నమోదు చేసిన హోమ్స్, తన 49వ ఫైట్‌లో మొదటిసారి ఓటమిని ఎదుర్కొన్నాడు. మైఖేల్ స్పింక్స్‌తో తలపడిన హోమ్స్‌కు పరాజయం తప్పలేదు. 50వ ఫైట్‌లో తిరిగి అదే ప్రత్యర్థి చేతిలో ఓడిపోయాడు. 51వ ఫైట్‌లో అతనికి మైక్ టైసన్ ఎదురయ్యాడు. తిరుగులేని విజయాలతో దూసుకెళుతున్న టైసన్‌ను హోమ్స్ నిలువరించలేకపోయాడు. వరసగా మూడో పరాజయం అతనిని వెక్కించింది. అయితే, ఆ వెంటనే కోలుకొని, ఏడు వరుస విజయాలు నమోదు చేశాడు. కానీ, 58వ ఫైట్‌లో ఇవాండర్ హోలీఫీల్డ్ రూపంలో ఓటమి ఎదురైంది. 66వ ఫైట్‌లో ఆలివర్ మెక్‌కాల్, 71వ ఫైట్‌లో బ్రియాన్ నీల్సన్‌తో సవాలు చేసి, ఓడాడు. 2002 జులై 7న తన చివరిదైన 75ఓ పోరులో ఎరిక్ ‘బటర్‌బీన్’ ఎస్చ్‌పై విజయంతో కెరీర్‌ను ముగించాడు.

## అలీతో పోరు



బాక్సింగ్ లెజెండ్ మహమ్మద్ అలీని లాస్‌వెగాస్ బాక్సింగ్ రింగ్‌లో హోమ్స్ ఢీకొన్నాడు. 1980 అక్టోబర్ 2న జరిగిన ఆ పోరటం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ‘ది లాస్ట్ హుర్రా’గా చరిత్ర పుటల్లో నిలిచిపోయిన ఆ పోరాటంలో అలీ, హోమ్స్ ఇద్దరూ భీకరంగా తలపడ్డా రు. బలమైన పంచ్‌లతో విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేవారు. హోమ్స్ ఒకవైపు రక్షణాత్మక విధానాన్ని అనుసరిస్తూనే, మరోవైపు అవకాశం లభించిన ప్రతిసారీ అలీని దెబ్బతీయడానికి ప్రయత్నించాడు. 10వ రౌండ్ తర్వాత అలీ పోటీ నుంచి రిటైర్‌కాగా, హోమ్స్‌ను విజేతగా ప్రకటించారు. చిరస్మరణీయ విజయం హోమ్స్‌ను వరించింది.

# ప్రజల పక్షాన పోరాటంచేసేది కమ్యూనిస్టులే

సిపిఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** సామ్రాజ్యవాదం, భూస్వాములు పెట్టబడుదారులకు వ్యతిరేకంగా అసమానత్యాగాలు చేసిన సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించే శతవార్షికోత్సవాలలో కార్మికులు, రైతులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ నల్లగొండ జిల్లా సమితి కౌన్సిల్ సమావేశం స్థానిక మగ్దూంభవన్‌లో జరిగింది. సమావేశానికి పల్లా వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రాజకీయ,ఆర్థిక,సామజిక రంగాలలో సిపిఐ తమ పాత్ర పోషించిందన్నారు. దున్నేవానికి భూమి,గీసే వానికి చెట్టు అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ ఆక్రమ ఉద్యమాలకు సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. తాత్కాలికంగా కమ్యూనిస్టు ఉద్యమానికి ఎదురుదెబ్బలు తగిలినా పెట్టుబడిదారి విధానాలకు, పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఎర్రజెండాతో పేద ప్రజలను చైతన్యం చేసి సిపిఐ నిరంతరం ప్రజా పోరాట నిర్వహిస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి నిజంగా పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. ఇంతటి సుధీర్ఘపోరాట చరిత్ర కలిగిన సిపిఐ వంద ఏండ్లలో అడుగుపెడుతున్న సందర్భంగా నవంబర్ 7 నుంచి సిపిఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆరుకాలాలు కష్టపడి పంటలు పండించిన రైతులకు తమ పంటను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్క కొనుగోలు కేంద్రాల్లో కాంట పెట్టి పత్తి కొనుగోలు చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేస్తే మధ్య దళారులు వాటిని ఆసరా చేసుకుని తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా వరి రైతుల కష్టాలు వర్ణాతీతంగా మారిందన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సమావేశానికి సిపి ఐ నాయకులు ఉజ్జిని యాదగిరి రావు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజయ్య చారి,బి వెంకట్ రమణ, బొల్లూరి నర్సింహా,గురిజ రామచంద్రం, టి వెంకటేశ్వర్లు,బొడ్డుపల్లి రామలింగయ్యలు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం దామెర కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా దేశంలో గ్రామ, గ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వంద సంవత్సరాల ఘన చరిత్ర కలగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు. దేశంలో వంద సంవత్సరాల నుండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పేద ప్రజల కోసం పోరాడుతుందన్నారు. పెట్టుబడిదారీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టిన పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు, రానున్న రోజులు కమ్యూనిస్టులదే భవిష్యత్తు అన్నారు. వెనిజులా, శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు. దేశంలో జమిలి ఎన్నికల మాట వినిపిస్తుందని, ఇది కేవలం పెట్టుబడిదారుల కోసమే ప్రధాని మోదీ జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. కానీ దేశంలో ఇది సాధ్యం కాదన్నారు. రాష్ట్రాల హక్కులను హరించడానికి దేశంలో బిజెపి పార్టీ ఒకటే ఉండాలని ఎంత ప్రయత్నం చేసినా రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపికి కొంత బుద్ధి చెప్పారని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెపుతారని, హర్యానా ఎన్నికల్లో కేవలం 0.5 శాతం ఓట్లతోనే బిజెపి అధికారంలోకి వచ్చిందని, అది బిజెపి గెలుపు కాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కోసం పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టుల వైపు ప్రజలు ఉన్నారని, స్థానిక సంస్థల్లో సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిమేకల ర వి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాషు, పనస ప్రసాద్, దండు లక్ష్మ ణ్, బుస్సా రవీందర్, గుండే బద్రి, తోట చంద్రకళ, తాళ్లపెల్లి రాహెల, కందిక చెన్నకేశవులు, గన్నారపు రమేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఐఎస్‌ఎఫ్ పోరాట ఫలితమే మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంపు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గత 14 ఏళ్లగా అర్థా ఆకలితో అలమటిస్తూ అర కోర సౌకర్యాలతో కాలం వెళ్లదీస్తున్న వసతి గృహాల విద్యార్థులకు ఎఐఎస్‌ఎఫ్ పోరాటం ఫలితంగానే మెస్ ఫాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ తెలిపారు. శనివారం భువనగిరిలో జరిగిన ఎఐఎస్‌ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3 నుంచి 7వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 950 నుంచి 1330, 8 నుంచి 10 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 1100నుంచి 1540, ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు విద్యార్థిని విద్యార్థులకు 1500 నుంచి 2100 వరకు దీనితోపాటు కాస్మోటిక్ చార్జీలు 3,నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 55 నుండి 175 వరకు 8,నుండి 10వ తరగతి విద్యార్థులకు 75 నుండి 275 వరకు 3,నుంచి 7 తరగతి విద్యార్థులకు 62 నుండి 150 వరకు 8,నుండి 10 వరకు 62 నుండి 200 వరకు పెంపుదల చేయడం జరిగిందని ఇది ఎఐఎస్‌ఎఫ్ పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు వసతి గృహాల భవనాలకు మరమ్మతులు చేయించి కిటికీలు తలుపులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్, ఉపాధ్యక్షులు సూరారం జానీ, తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం తగదు

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో ఉన్న శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్, లా కళాశాలలు ఏర్పాటు చేయాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి తన సొంత జిల్లాలో ఉన్న యూనివర్సిటీకి ప్రభుత్వ ఇంజనీరింగ్, లా కళాశాలలను మంజూరు చేసుకున్నాడని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నత విద్యకు తలమానికంగా శాతవాహన యూనివర్సిటీ ఉందని, కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని కోరారు. సిఎం రేవంత్‌రెడ్డి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలన్నారు. శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మణికంఠరెడ్డి హాజరై మాట్లాడారు. శాతవాహన యూనివర్సిటీని ఆనాడు 2008లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిందని, నేటికీ శాతవాహన యూనివర్సిటీలో కొత్త కోర్సులు, అనుబంధ ఇతర కళాశాలలు లేకపోవడం, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది భర్తీ లేకపోవడం వల్ల యూనివర్సిటీ విద్యాప్రమాణాలు వెనక్కి వెళ్లాయన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఉమ్మడి జిల్లా విద్యార్థులకే కాకుండా ఉత్తర తెలంగాణలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. తద్వారా కరీంనగర్ విద్యా హబ్‌గా మారుతుందన్నారు. శాతవాహన యూనివర్సిటీలో ప్రభుత్వ ఇంజనీరింగ్, లా కళాశాలలు ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రిపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవాలని, రాష్ట్రంలో విద్యాశాఖ సిఎం రేవంత్‌రెడ్డి వద్ద ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని, విద్యకు అధిక నిధులు లేవని, రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు రోడ్డెక్కి ఉద్యమిస్తున్నా సిఎం పట్టించుకోవడం లేదన్నారు. పదినెలల పాలనలో అనేక వేల కోట్లు ప్రజలకు ఖర్చు చేశామంటున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ఎనిమిది వేల కోట్లు ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్‌టాప్‌ల హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. విద్యాశాఖను తనవద్దే పెట్టుకున్న సిఎం సమీక్షలు ఎందుకు చేయడం లేదన్నారు.

విద్యారంగ సమస్యలపై ఆయనకు చిత్తశుద్ధి లేదన్నారు. సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చరమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, సతీష్, శ్రావణ్, పొన్నం శ్రీకాంత్ తదితరులున్నారు.

# కష్టజీవుల రాజ్యం.. కమ్యూనిస్టుల లక్ష్యం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కష్ట జీవుల రాజ్యం కమ్యూనిస్టుల లక్ష్యం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కారల్ మార్క్స్ కమ్యూనిస్టు భావజాలంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలకు సిద్ధమౌతుందన్నారు. ఈ నెల 9వ తేదీన హుజూర్‌నగర్‌లో 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతీయ సమాజంలో వివిధ వర్గాల ప్రజల ఆకాంక్షలను, పేద ప్రజల కష్టాల నుండి కాపాడింది సిపిఐ పార్టీనేనన్నారు. దేశ ప్రజలకు ప్రశ్నించడం, ఉద్యమించడం, ప్రజా ఉద్యమాలకు ఊపిరి అందించడం నేర్పింది కూడా సిపిఐ పార్టీనేనని తెలిపారు. దేశంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు అనేక నిర్భందాలను, కేసులను లెక్కచేయకుండా కష్టజీవుల పక్షాన నిలిచింది ఎర్రజెండా అన్నారు. చరిత్రలో ఎన్నోపోరాటాలు అందులో ముఖ్యమైనది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని, లక్షలాది మంది రైతులను ఉద్యమబాట పట్టేలా చేసింది కమ్యూనిస్టులేనని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్ పాల్గొన్నారు.



# బూటకపు వాగ్దానాలతో పిఎం పదవి, గౌరవాన్ని నాశనం చేస్తున్నారు...



## మోదీపై కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ విమర్శలదాడి

**న్యూఢిల్లీ :** ఒకవైపు కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం బాగా వేడెక్కుతుంటే మరోవైపు కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ వాద్రా ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యంగా విమర్శల జోరును పెంచింది. దేశంలోని 140 కోట్లమంది భారతీయులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదేపదే బూటకపు వాగ్దానాలను చేసి దేశ అత్యున్నత పదవి ప్రధానమంత్రి పోస్ట్‌కు ఉన్న గౌరవాన్ని నాశనం చేస్తున్నారని వయనాడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా మండిపడ్డారు. ప్రధానమంత్రి మోదీ తలవంచుకున్నదని ఎద్దేవా చేశారు. ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం ప్రియాంకగాంధీ వాద్రా తీవ్ర స్థాయి విమర్శలదాడికి కారణమైంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూనిట్లకు సముచిత వాగ్దానాలు చేసి అందుకు తగిన మొత్తంలో బడ్జెట్ కేటాయించం డంటూ మల్లికార్జున ఖర్గే కర్నాటక రాష్ట్ర సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె.శివకుమార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించడాన్ని ఆయుధంగా చేసుకుని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విమర్శల దాడి కాంగ్రెస్ పార్టీ గురించి విచారం వ్యక్తం చేయడం మాని ప్రధానమంత్రి పదవి గౌరవాన్ని పునరుద్ధరించాలని, నిజాన్ని కూడా సంరక్షించాలని ఆమె హితవు పలికారు. ప్రధాని మోదీ శుక్రవారం నాడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అలవి కాని వాగ్దానాలు చేస్తూ అమలు చేతకాకుండా ప్రజల ముందు చెడ్డపేరుతో చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో అభివృద్ధిపనులు నిలిచిపోయాయని, ఖజానా పరిస్థితి అధ్వానస్థితిలో ఉన్నదని మోదీ విమర్శించారు. మోదీ విమర్శలను తిప్పికొట్టిన ప్రియాంకగాంధీ వాద్రా శనివారం నాడు తన 'ఎక్స్' హిందీ పోస్ట్‌లో మోదీపై తీవ్ర విమర్శల దాడిచేశారు. మహాత్మాగాంధీ నిజం దేవుడు అనే విషయాన్ని వెల్లడించారని, ముండాక ఉపనిషత్‌లో రాసిన 'సత్యమేవ జయతే' మన జాతి మహితోక్తి అని ప్రియాంక ఉదహరించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ ఆదర్శాలే కీలకంగా నాటుకుపోయాయని, భారతదేశ పునర్నిర్మాణానికి, ప్రజల జీవితాలకు ఈ ప్రవచనమే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.వేల సంవత్సరాలుగా మన దేశ సంస్కృతికి సత్యం బలమైన పునాదిగానిలిస్తే అసత్యాలతో అత్యున్నత పదవి ప్రధానమంత్రి పీఠంపై కూర్చున్న నరేంద్ర మోదీ ఆ పదవి ప్రతిష్టను దిగజారుస్తున్నారని ప్రియాంక గాంధీ వాద్రా ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి తన అబద్ధపు మాటలను ఉపయోగిస్తే దేశ ప్రజలు ముందు విలువను కోల్పోతారని ఆమె హితవు పలికారు.

# దెస్పాంగ్‌లో తనిఖీ గస్తీ ప్రారంభం



**న్యూఢిల్లీ :** తూర్పు లఢఖ్‌లోని వివాదాస్పద ప్రాంతం దెస్పాంగ్‌వద్ద భారత సైన్యం తనిఖీ గస్తీ కార్యకలాపాలు శనివారం నాడు ప్రారంభించింది. ఇప్పటికే డెమ్చోక్ వద్ద తనిఖీ గస్తీ కొనసాగుతున్నది. డెమ్చోక్‌లో ఒకరోజు ముందుగా శుక్రవారంనాడే తనిఖీ గస్తీ ప్రారంభం కాగా, ఘర్షణ చెలరేగిన వివాదాస్పద దెస్పాంగ్ మైదాన ప్రాంతంవద్ద 24 గంటలు ఆలస్యంగా తనిఖీ గస్తీ ప్రారంభమైనట్లు భారత ప్రభుత్వం తెలియజేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారంనాడు ఢిల్లీలో వారాంతపు పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, భారత్ – చైనా దేశ సైన్యాలు పైన పేర్కొన్న రెండు ఘర్షణాత్మక ప్రాంతాల నుండి వైదొలగి పూర్వస్థావరాలకు చేరుకునే ప్రక్రియ పూర్తయిన తర్వాత గంటలు ఆలస్యంగా రెండుచోట్లా సాధారణ తనిఖీ గస్తీ ప్రారంభమైందని చెప్పారు. డెమ్చోక్–దెస్పాంగ్ రెండు ఘర్షణాత్మక మైదాన ప్రాంతాలవద్ద గడచిన నాలుగు సంవత్సరాలుగా సరిహద్దులకు ఇరువైపులా రెండు దేశాల సైన్యాలు మోహరించి ఉన్నాయి. ఈ రెండు ప్రాంతాలపై కుదిరిన అంగీకారం ప్రకారం సేనలు వెనక్కు మళ్ళాయి. ఇంకా ఘర్షణాత్మక ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. వాటి నుండి కూడా ఇరు దేశాల సేనలను పూర్వపు స్థావరాలకు వెనక్కు మళ్ళించే విషయంపై ఎడతెగని చర్చల ప్రక్రియ అధికారస్థాయిలో కొనసాగుతున్నది. దీపావళి పర్వదినానికి ముందుగా రెండు దేశాల సేనల ముఖ్య ప్రతినిధులూ గురువారంనాడు ఒప్పందం కుదిరి వెనక్కు మళ్ళినందుకు గుర్తుగా వాస్తవాధీన రేఖ (ఎల్‌ఓసి) పరస్పరం స్వీట్లు ఇచ్చిపుచ్చుకున్నారు. 2020 ఏప్రిల్ నెలలో రెండు దేశాల సైన్యాలు వాస్తవాధీన రేఖ వద్ద ఏ ప్రదేశాలలో ఉండేవో అదే ప్రదేశాలకు వెనక్కువెళ్ళి తనిఖీ గస్తీలు కొనసాగిస్తాయని సైన్యాల తరలింపు ప్రక్రియకు ముందుగా సంబంధిత అధికారులు తొలుత తెలియజేశారు. భారత్–చైనా సైన్యాలమధ్య అనేక వారాలపాటు దౌత్యస్థాయిలో, సైనిక కమాండర్ల స్థాయిలో చర్చలు జరిగిన తర్వాత ఒక ఒప్పందం కుదిరిందని ఈ ఏడాది అక్టోబరు 21వ తేదీన భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చెప్పారు. ఈ చర్చలవల్ల 2020లో రెండు దేశాల మధ్య చెలరేగిన వివాదం తర్వాత ఒక అంగీకారం కుదిరిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ముందుగా సైన్యాలు ఎవరికివారు వెనక్కు వెళ్ళిపోతారు. ఆ తర్వాత తనిఖీ గస్తీ పూర్వపుస్థాయిలో కొనసాగుతుంది. చాలా శాంతియుత పద్ధతులలో గడచిన పది రోజులుగా కొనసాగిన ఈ ప్రక్రియ పూర్తయిందని మిస్రీ చెప్పారు. ఈ రెండు వివాదాస్పద ప్రదేశాల నుండి సేనలు వెనక్కు వెళ్ళిపోయిన ఘటన అత్యంత ప్రాముఖ్యత గల పరిణామమని మిస్రీ అన్నారు.

2020 జూన్‌నెలలో గాల్వాన్ లోయలో భారత్ – చైనా సైన్యాలమధ్య అనేక దశాబ్దాల తర్వాత అతి తీవ్రస్థాయిలో ముష్టిఘాతాలతో ఆటవికస్థాయిలో ఘర్షణ జరిగింది. ఇరువైపులా అనేకమంది మరణించారు. 2020 మే నెల నుండే రెండు దేశాల మధ్య లఢఖ్ పాంగాంగ్ లేక్, టిబెట్ అటానమస్ రీజియన్, సిక్కిం–టిబెట్ అటానమస్ రీజియన్ మధ్య, తూర్పు లఢఖ్‌లో ఎల్‌ఎసి వెంబడి కలహాలు మొదలయ్యాయి. మే నెలాఖరులో గాల్వాన్ లోయ సరిహద్దుల్లో భారత్ రహదారి నిర్మాణాన్ని చైనా సైనికులు అడ్డుకున్నారు. జూన్ 15,16 తేదీలలో ఈ ఘర్షణ పెరిగి మరణాలకు దారితీసింది.

# జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం : రాజ్‌నాథ్ సింగ్



**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్‌లో ఇటీవలే వరుస ఉగ్రదాడి ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. జమ్ముకశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడులు దురదృష్టకరమని అన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి భద్రతా లోపం లేదని.. ఉగ్రవాదులకు భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో విలేకరులతో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. 'జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం. ఇది భద్రతా లోపాల సమస్య కాదు. గతంతో పోలిస్తే దాడులు తగ్గాయి. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఉగ్రదాడులను ధీటుగా ఎదుర్కొంటున్నాం. ఇప్పటికే ఎంతో మంది ఉగ్రవాదులను మట్టుపెట్టాం. జమ్ము కశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కాగా, జమ్ము కశ్మీర్‌లో శుక్రవారం నుంచి మూడు మూడు ఎన్ కౌంటర్లు జరిగాయి. శ్రీనగర్‌లోని ఖన్యార్, బందిపొరాలోని పన్నెర్, అనంత్‌నాగ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుపెట్టాయి. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఆపరేషన్ కొనసాగుతోంది.

# ఉగ్రవాదులను సజీవంగా పట్టుకోవాలి...చంపొద్దు'

- మీడియా ముందు నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు
- జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర జరుగుతోంది
- బుద్గామ్ ఉగ్రదాడిపై కేంద్రం విచారణ జరపాలని డిమాండ్



**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్ ఉగ్రదాడులపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ (ఎన్‌సి), జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులను సజీవంగా పట్టుకుని విచారణ జరిపితే, వారి దాడి వెనక మూలాలు ఎక్కడ ఉన్నాయో, సూత్రధారులెవరో తెలుస్తుంది తప్ప, ఉగ్రవాదులను కాల్చిచంపకూడదని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించా రు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల బుద్గామ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఎన్నో అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కేంద్రం ఉగ్రదాడిపై లోతుగా విచారణ జరపాలని ఫరూఖ్ అబ్దుల్లా డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్తానే కారణమని ఫరూఖ్ అబ్దుల్లా ఇటీవల పదేపదే చెబుతున్నారు. ఆయనే ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా సంచలనం సృష్టిస్తోంది. అయితే ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యలపై విపక్ష, స్వపక్ష సభ్యులు స్పందించారు. జమ్ముకశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్ రైనా మాట్లాడుతూ ఉగ్రవాదానికి మూలం ఎక్కడున్నదన్న విషయమై జమ్ముకశ్మీర్ రీజియన్‌లో ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఈ ఉగ్రవాదం పాకిస్థాన్ నుంచి వచ్చిందన్న విషయం ఫరూఖ్ అబ్దుల్లాకు కూడా తెలుసునన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్తాన్, ఉగ్రవాద సంస్థలు కారణమని అందరికీ తెలిసిన వాస్తవమేనని రవీందర్ రైనా పేర్కొన్నారు. మనం మన భారత ఆర్మీ, పోలీస్ , భద్రతాబలగాలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మానవత్వానికి శత్రువులైన ఉగ్రవాదులపై సంఘటితంగా పోరాటం చేసేందుకు మనం అందరం ఐక్యం కావాలన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) చీఫ్ శరద్‌పవార్ మాట్లాడుతూ ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం , హోం మంత్రిత్వ శాఖ చాలా సీరియస్‌గా తీసుకుని బుద్గామ్ ఉగ్రదాడిపై విచారణ జరపాల్సిన అవసరంఉందన్నారు. ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తేహాద్‌ఉల్‌ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) చీఫ్, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ 'లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) శాంతి భద్రతలకు బాధ్యత వహించాలి. ఉగ్రదాడులు అక్కడ జరిగినట్లయితే బిజెపి దానికి తప్పకుండా బాధ్యత వహించాలి. టెర్రరిస్టులు పాకిస్తాన్ నుంచి వచ్చారని నేనంటున్నాను. మీరు ఎందుకు వారిని ఆపలేకపోయారు? మోడీ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఉగ్రదాడులను నిలువరించాల్సిన బాధ్యత, అరెస్ట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఉగ్రవాదులను నిలువరించలేకపోవడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని కచ్చితంగా చెప్పక తప్పదు' అని అన్నారు. శుక్రవారం నాడు బుద్గామ్ జిల్లాలోని మజామా, మగం ప్రాంతాలలో ఇద్దరు స్థానికేతరులను ఉగ్రవాదులు కాల్చిచంపారు. ఈ సంఘటన అనంతరం భద్రతా బలగాలు దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ఈ సంఘటనపై స్పందించిన ఫరూఖ్ అబ్దుల్లా శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# రైతు సమస్యలపై కాంగ్రెస్ అడ్వర్టైజ్‌మెంట్ విడుదల



**ముంబయి :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్ర కాంగ్రెస్ శనివారం ప్రారంభించింది. మహాయుతి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేసింది. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర సర్కార్ పూర్తిగా విఫలమైందని మండిపడింది. 'రైతులకు అన్యాయం – ఇకపై ఆమోదయోగ్యం కాదు' అనే పేరుతో ఉన్న అడ్వర్‌టైజ్‌మెంట్‌ను రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రమేష్ చెన్నితల విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నితల మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమే ఈ అడ్వర్‌టైజ్‌మెంట్ లక్ష్యమన్నారు. గత రెండేళ్లలో 20 వేలకుపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. పంట నష్టపరిహారం చెల్లించకపోవడం, కనీస మద్దతు ధర చెల్లింపులో విఫలం కావడం వల్లే అన్నదాతలు బలవన్మరనానికి పాల్పడ్డారని విమర్శించారు. అదే విధంగా మహాయుతి ప్రభుత్వ తప్పుడు వాగ్దానాలు, అవినీతి లక్ష్యంగా ఈ యాడ్‌ను రూపొందించామన్నారు. ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కలల ప్రాజెక్టు అయిన 'జలయుక్త్ శివర్'ను అడ్వర్‌టైజ్‌మెంట్‌లో 'జలముక్త్ శివర్'గా అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుందని, ఈ తరుణంలో మహాయుతి రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఆగ్రహంపై దృష్టి పెట్టి రూపొందించిన ఈ అడ్వర్‌టైజ్‌మెంట్ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)కు ఎంతగానో దోహదపడుతుందని చెన్నితల చెప్పారు.

# బిజెపి బ్లాక్‌మెయిల్‌పై విచారించాలి



**న్యూఢిల్లీ :** ఎన్‌సిపి నాయకుడు అజిత్ పవార్‌ను ఎన్‌డిఎలో కూటమిలోకి లాగడానికి ఉపయోగించిన 'బ్లాక్‌మెయిల్', 'బలవంతం'పై విచారణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. బిజెపి 'వాషింగ్ మెషిన్' మహారాష్ట్రలో కంటే ఎక్కడా శక్తివంతమైనది కాదని పేర్కొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఇటీవలి వ్యాఖ్యలను ఉటంకిస్తూ, కేవలం 'బలవంతం, బ్లాక్ మెయిల్' ఉపయోగించడం మాత్రమే సమస్య కాదని, గోప్యత ప్రమాణం, అధికారిక రహస్యాల చట్టాన్ని కూడా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. బిజెపి వాషింగ్ మెషీన్ అఖిల భారత దృగ్విషయమని, అయితే మహారాష్ట్రలో కంటే ఇది ఎక్కడా శక్తివంతమైనదిగా లేదన్నారు. 2014కి ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, రాష్ట్ర నీటిపారుదల, జలవనరుల శాఖ మంత్రి అజిత్ పవార్ భారీ అవినీతికి పాల్పడ్డారని బిజెపి ఆరోపణలు చేసినట్లు రమేశ్ ఎత్తిచూపారు. రూ.70,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారన్నారు. అజిత్ పవార్ తనను నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ)లోకి తీసుకురావడానికి బిజెపి బ్లాక్‌మెయిల్, బలవంతం చేసినట్లు ధ్రువీకరణ అయిందని కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు. 'నాన్‌బయోలాజికల్ ప్రధాని స్వయంగా ఈ బాధ్యతను నడిపించారని, ఎన్‌సిపి ఇప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో తన అత్యంత ప్రియమైన మిత్రపక్షం మారిందన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ ఆరోపించిన నీటిపారుదల కుంభకోణంలో అజిత్ పవార్‌పై బహిరంగ విచారణకు సిఫారసు చేసే ఫైల్‌ను తనకు చూపించారని అజిత్ పవార్ ఇప్పుడు వెల్లడించారు.

# మిస్టర్ మోదీ.. కర్నాటక బిజెపిలో 'విపత్తు వారసత్వం' కనిపించట్లేదా ?

## 'ఎక్స్' వేదికగా కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజం



**బెంగళూరు :** కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఘాటైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీవైపు వేళ్ల చూపించే ముందు బిజెపి కర్నాటక శాఖ 'విపత్తు వారసత్వం' వైపు మీరు తప్పకుండా చూడాలని సిఎం సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు. కర్నాటకలో సిద్ధరామయ్య ప్రజలకు ఇచ్చిన హామీలపై నరేంద్ర మోదీ తాజాగా చేసిన విమర్శలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తిప్పికొట్టారు. ఇటీవల జరిగిన క్యాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఎన్నికల గ్యారెంటీలపై ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బిజెపి, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా దీనిలో భాగస్వామిఅయ్యారు. 'మిస్టర్ నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై మీరు వేళ్లు చూపిస్తున్నారు సరే. కర్నాటక బిజెపి విపత్తు వారసత్వం వైపు ఒక్కసారి మీరు నిశితంగా దృష్టి సారించండి. మేం కర్నాటక ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలుచేశాం. అందుకోసం రూ.52,000కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించి 5 వాగ్దానాలను కూడా అమలు చేశాం. అదనంగా కర్నాటక భవిష్యత్ నిర్మాణం కోసం రూ.52,903 కోట్ల పెట్టుబడిని ఖర్చుచేస్తున్నాం' అని సిఎం సిద్ధరామయ్య శనివారం నాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసి విమర్శల బాణాలు సంధించారు. బిజెపి కర్నాటకలో 40శాతం కమిషన్ల కోసం పీడించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. జీవితాలను మార్చగల వనరులను హరించిందని బిజెపిపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ కమిషన్లకు కక్కుర్తి పడలేదన్నారు. అవినీతి కమిషన్‌కు ఆస్కారంలేకుండా ఆ డబ్బును ప్రజల బాగుకోసం వెచ్చించామన్నారు. అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించి, కర్నాటక రాష్ట్రాన్ని అప్పు ల ఊబిలోకి నెట్టేసి, పైగా ఆ వైఫల్యాలను ఇతరులపైకి నెట్టేసేందుకు దుష్ప్రచారం చేయడం దారుణమన్నా రు. మీ పరిపాలనలో భారతదేశ రుణం రూ.185.27 ట్రిలియన్లకు చేరుకోవడం మీరు మర్చిపోయినా మేం మర్చిపోలేదన్నారు. బిజెపిది రాష్ట్రాలకు సహకారం అందించడంలో 'సహకార ఫెడరలిజం' కానే కాదని నిస్సిగ్గుగా ఎడాపెడా దోపిడీ చేయడమే ఏకైక లక్ష్యమని సిద్ధరామయ్య ఆరోపించారు. కర్నాటక ఇచ్చే ప్రతీ పైసా మీద కర్నాటకకు కేవలం 13పైసలు మాత్రమే వెనక్కు వస్తున్నదని తెలియజేశారు. ఎఐసిసి చీఫ్ మల్లికార్జున్ ఖర్గే గురువారం నాడు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ ను ఉద్దేశించి ఆర్థిక పరిమితులకు అనుగుణంగా నడుచుకోవాలని హితవు పలికిన విషయం తెలిసిందే. దీనిపైన ప్రధానమంత్రి మోదీ విమర్శలు చేయడంపై సిఎం సిద్ధరామయ్య స్పందించారు. శనివారం 'ఎక్స్'పోస్టులో మోదీ విమర్శలను తిప్పికొట్టారు.

# రాష్ట్ర పండుగగా సదర్ సమ్మేళనం

## ఇకా ప్రతి ఏటా సర్కార్ నిధులతో సదర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సదర్ సమ్మేళనానికీ ప్రభుత్వం నుంచి అరుదైన గౌరవం దక్కింది. పశువులనే దేవతలుగా పూజించే యాదవులకు రాష్ట్ర సర్కార్ శుభవార్తను తెలిపింది. ప్రతి దీపావళి మరుసటి రోజు నుంచి కార్తిక పౌర్ణమి వరకు రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు జరుపుకునే సదర్ సమేళానాన్ని ప్రభుత్వం

రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఇందుకు సంబంధించి శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక మీదట ప్రతిఏటా సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# ఆ రూ. 1.36 లక్షల కోట్లు ఇవ్వండి: సోరెన్




**రాంచి:** తమ రాష్ట్రానికి అందాల్సిన బకాయిలు వెంటనే అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కోరారు. వాటి ఆలస్యం కారణంగా తమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలకు చేతులు జోడించి అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటించనున్న నేపథ్యంలో సోరెన్ ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్ట్ చేశారు. అలాగే ప్రధానికి రాసిన లేఖను పంచుకున్నారు. 'ప్రధానమంత్రి, హోంమంత్రి రాష్ట్రానికి వస్తున్నారు. ఝార్ఖండ్‌కు రూ.1.36లక్షల కోట్లు బొగ్గు బకాయిలను క్లియర్ చేయమని మరోసారిని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రానికి ఈ మొత్తం చాలా కీలకం. బిజెపి ఎంపీలు సైతం బకాయిలు వచ్చేందుకు కృషి చేయాలి' అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానికి రాసిన లేఖను సైతం పోస్ట్ చేశారు. ప్రధానికి రాసిన లేఖలో.. 'బొగ్గు కంపెనీల నుంచి మాకు రూ.1.36లక్షల కోట్లు రావాలి. చట్ట నిబంధనలు, న్యాయపరమైన ప్రకటనలు ఉన్నప్పటికీ బొగ్గు కంపెనీలు ఎటువంటి చెల్లింపులు చేయడం లేదు. రాష్ట్రం లేవనెత్తిన న్యాయమైన డిమాండ్ చెల్లింపులో ఈ జాప్యం ప్రజలకు కోలుకోని నష్టాన్ని కలిగిస్తోంది' అని పేర్కొన్నారు. ఝార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 554 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**Sri. SADARAPU RAJU & Others** ..... Opponents

To,

**Opp.No. 1.** Sri. Sadarapu Raju, S/o. Swamy , Age: 33 Years, Occ: Private Employee . R/o. H.No:62-2-65,kummarigudem,Tharalapally,kazipet,Hanamkonda.

**Opp.No. 2.** Sri. Pasaragonda Shankar , S/o. Parashaiah , Age: 34 Years, Occ: Govt Employee, R/o. H.No. 59-6-101, Tharalapally, Kazipet, Hanamkonda, Warangal.

**Opp.No. 3.** Sri. Nakka Shekar, S/o. Veera Narayana, Age: 34 Years, Occ: Govt Employee, R/o. H.No. 8-19, 8 ward, Kadipikonda, Kazipet, Hanamkonda. Warangal.

**Opp.No. 4.** Sri.Santi Raghu, S/o.Kanakaiah, Age:32 Years,Occ:Govt Employee, R/o. H.No: 3-1,Kummarigudem,Tharalapally, Kazipet, Hanamkonda, Warangal.

**Opp.No. 5.** Sri.Paidpala Thirupathi, S/o. Saraiah, Age: 35 Years,Occ:Govt Employee, R/o. H.No: 1-24/1, Kummarigudem, Tharalapally, Hanamkonda, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 553 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**Sri. PUJARI NARESH & Others** ..... Opponents

To,

**Opp.No. 1.** Sri. Pujari Naresh S/o.Rajaiah, Age: 33 Years, Occ: Business. R/o. H.No. 2-125, Bhattupally, Kazipet, Hanamkonda.

**Opp.No. 2.** Sri. Poojari Raju , S/o. Mogili, Age: 43 Years, Occ: Govt Employee, R/o. H.No. 60-1-162, Bhattupally,Kazipet, Warangal.

**Opp.No. 3.** Sri. Manikanti Rajashekar reddy, S/o. Yadava reddy , Age: 32 Years, Occ: Govt Employee, R/o. H.No. 1-4/5, Kothapally, Bhattuapally, Kazipet, Hanamkonda, Warangal.

**Opp.No. 4.** Sri. Vengala Srikanth, S/o. Kumara swamy , Age: 30 Years, Occ: Govt employee ,R/o. H.No. 59-5-69, Tharalapally, Kazipet,Hanamkonda.

**Opp.No. 5.** Sri.Nagapuri Raju Kumar S/o. Shekar, Age: 36 Years, Occ; Govt Employee, R/o: H.No: 1-1-1578,Venkatadri nagar, Kazipet, Hanamkonda, Warangal.

**Opp.No. 6.** Sri. Amudalapally Kranthi kumar R/o:H.No: laxmipuram, Rangapuram, Parkal, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 555 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**Smt. SADINENI SHAILAJA & Others** ..... Opponents

To,

**Opp.No. 5.** Sri. Kummari Mahesh babu S/o.Chinna Rajaiah, Age: 37 Years, Occ; Govt Employee, R/o: H.No: 25-1-222,Somidi, Kazipet, Hanamkonda.

**Opp.No. 8.** Sri. Theegala Yadagiri, S/o. Venkataiah, Age: 67 Years, Occ: Rtd Employee, R/o. H.No. 25-6-43, Vidya Nagar, Kazipet, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 548 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**SRI. BASANI SAMPATH & Others** ..... Opponents

To,

**Opp.No. 1.** Sri. Basani Sampath, S/o.Bixapathi, Age: 49 Years, Occ: Govt Employee. R/o. H.No. 1-132/1, Parvathagiri, Mandal: Parvathagiri, Warangal.

**Opp.No. 2.** Sri. Kolagani Ravi, S/o. Mallaiah, Age: 42 Years, Occ: Govt Employee, R/o. H.No. 2-158, Pechikalapet, Athmakur, Warangal.

**Opp.No. 3.** Sri. Gonela Vijendar, S/o. Ellaiah, Age: 40 Years, Occ: Govt Employee, R/o. H.No.. 3-6-13,Gudibandal, Hanamkonda, Warangal.

**Opp.No. 4.** Sri. Chitti Jagadish, S/o. Rajanna, Age: 53 Years, Occ: Govt employee, R/o. H.No. 3-92, Siddapur, Bommakal, Karimnagar.

**Opp.No. 5.** Sri.Tadooru Sharath babu S/o.Sadguna chary, Age: 46 Years, Occ; Govt Employee, R/o:H.No:19-9-460,Sri Ramnagar, Shambunipet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 549 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**SRI. D. SRAVAN KUMAR & Others** ,..... Opponents

To,

**Opp.No. 1.** Sri. Daripalli Sravan kumar, S/o.Ramanadham , Age: 30Years, Occ: Business.R/o. H.No. 2-509, Excise colony, Hanamkonda, subedari,Warangal.

**Opp.No. 2.** Sri. Mogilicherla Damodar, S/o. Tulasi das , Age: 31 Years, Occ: Govt Employee, R/o. H.No. 2-2-22/71,Gopalapuram colony,Mahabubabad,Warangal.

**Opp.No. 3.** Smt. Dharipally Sudha Rani, W/o. Vikram, Age: 32 Years, Occ: Govt Employee , R/o. H.No. 2-7-509,excise colony,Subedari,Hanamkonda,Warangal.

**Opp.No.4.** Sri.Keshaboina Ashok, S/o. Venkataiah, Age: 60 Years, Occ: Business, R/o. H.No:5-8-120,Lashkar bazaar,Hanamkonda,Warangal.

**Opp.No. 5.** Sri.Kolluri Vikram, S/o. Mallaiah, Age: Years, Occ: Pvt employee, H.No: 2-5-509, Excise colony, Subedari, Hanamkonda, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 550 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**SMT JOGU PRABHAVATHI & Others** ..... Opponents

To,

**Opp.No. 1.** Smt. Jogu Prabhavathi , W/o. Anandm , Age: 47 Years, Occ: House wife. R/o. H.No. 3-15-193, Peddammagadda, Opp: Electric Substation, Hanamkonda.

**Opp.No. 2.** Sri. Naddunuri Ravinder Kumar, S/o. Rajalingam, Age: 58 Years, Occ: Govt Employee, R/o. H.No. 345/3, Railway Quarters, Shanthi nagar, Kazipet, Hanamkonda.

**Opp.No. 3.** Sri. Jogu Ganesh, S/o. Narsaiah, Age: 45 Years, Occ: Govt Employee, R/o. H.No. 3-15-193, Peddammmagadda, Hanamkonda, Warangal.

**Opp.No. 4.** Sri. B.suresh babu, S/o. Dasu, Age: 37 Years, Occ: Govt employee, R/o. H.No. 25-8-332, Bapuji nagar, Kazipet,Hanamkonda.

**Opp.No. 5.** Sri. Jogu Anandam, S/o.Narsaiah, Age: 50 Years, Occ; Govt Employee, R/o: H.No: 3-15-193, Peddammagadda, Hanamkonda, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 551 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**Sri. Mourya Anil & Others** ..... Opponents

To,

**Opp.No. 1.** Sri. Mourya Anil, S/o. Mangya, Age: 30 Years, Occ: Business. R/o. H.No. 1-7-61, Julywada, Subedari, Hanamkonda.

**Opp.No. 2.** Sri. Gade Anil Kumar, S/o. Kumara Swamy, Age: 34 Years, Occ: Watchmen in Agriculture Office Warangal, R/o. H.No. 3-97, Dharmaram, Geesugonda, Warangal. C/o. H.No. 11-5-7, Christian Colony, Warangal.

**Opp.No. 3.** Sri. Vatnala Srinu, S/o. Swamy, Age: 34 Years, Occ: Prop of Matrix IIT Foundation Institute, Hanamkonda, R/o. H.No. 2-7-522, excise Colony, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 552 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... Disputant
And
**Sri. Mourya Anil & Others** ..... Opponents

To,

**Opp.No. 1.** Sri. Mourya Anil, S/o. Mangya, Age: 30 Years, Occ: Business. R/o. H.No. 1-9-6, Julywada, Subedari, Hanamkonda.

**Opp.No. 2.** Sri. Kolagani Ravi, S/o. Mallaiah, Age: 42 Years, Occ: SGT at ZPHS Nagaram, Nekkonda, Warangal, R/o. H.No. 2-158, Penchikalapet, Warangal. C/o. H.No. 2-45, Narsimhula Gudem, Inavole, Warangal

**Opp.No. 3.** Sri. Katkuri Bhaskar, S/o. Buchaiah, Age: 46 Years, Occ: Language Pandit, R/o. H.No. 2-45, Narsimhula Gudem, Inavole, Warangal.

**Opp.No. 4.** Sri. Gattu Naresh, S/o. Swamy, Age: 43 Years, Occ: Junior Asst at Handlooms & Textiles, Warangal, R/o. H.No. 9-1-55, Yellambazar, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**




## అక్టోబర్‌లోనూ తగ్గని ఉష్ణోగ్రతలు



మన దేశంలో గత 123 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా అక్టోబర్ మాస అధిక ఉష్ణోగ్రతలు ఈసారి నమోదయ్యాయి. శీతలీకరణ పశ్చిమ అవాంతరాలు లేకపోవడం, బంగాళాఖాతంలో చురుకైన అల్పపీడన వ్యవస్థల నుండి తూర్పు గాలులు వీచడం వంటి అంశాలే ఉక్కబోత వాతావరణానికి కారణమని నిపుణులు అంటున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజా నివేదికలను అనుసరించి పసిఫిక్ మహాసముద్రంపై తటస్థ ఎల్ నినో పరిస్థితుల కారణంగా చల్లని వాతావరణం రాక ఆలస్యం కావచ్చు. 1901 అక్టోబర్ తర్వాత ఏడాది అదే మాసానికి సగటు ఉష్ణోగ్రత 26.92 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది ఇది అక్టోబర్‌లో నమోదయ్యే సాధారణ అక్టోబర్ సగటు కంటే 1.23 డిగ్రీలు ఎక్కువగా ఉంది. పరిస్థితులను చూస్తుంటే, ఈనెల కూడా పెద్దగా ఉపశమనం కలిగించకపోవచ్చని స్పష్టమవుతున్నది. ఎప్పుడు వానలు పడతాయో, ఎప్పుడు ఎండలు కాస్తాయో తెలియడం లేదు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఎండలు మండుతుండగా, అదే సమయంలో మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలు ముంచెత్తడాన్ని గమనిస్తున్నాం. ఈ వైరుధ్యాలు వాతావరణ కాలుష్యం కారణంగానే ఏర్పడుతున్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు పడడం లేదు.

## కాలుష్యానికి కారకులెవరు?



ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పెరిగింది. అత్యంత పరిశుభ్రమైన నగరంలో పేరుతెచ్చుకున్న ఇండోర్ కూడా కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్నది. కారణం 'దీపావళి'. బాణాసంచా కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతుందని ఎంత మంది, ఎన్ని రకాలుగా చెప్పినా వినకపోవడం ఎవరి తప్పు? మతాన్ని అడ్డుపెట్టుకొని అడ్డంగా వాదించడం, సంప్రదాయాల పేరుతో చట్టాలను, నిబంధనలను ధిక్కరించడం పరిపాటిగా మారింది. ఈసారి కూడా అదే జరిగింది. శుక్రవారం ఉదయానికి రాజధానిలో వాయు నాణ్యత భారీగా పడిపోవడానికి ఇప్పుడు ఎవరు బాధ్యత తీసుకుంటారు? మత విశ్వాసాలను దెబ్బతీస్తున్నారంటూ నిరసన గళాలు వినిపించిన వారంతా ఈ సమస్యకు పరిష్కారం చూపించగలరా? మనుషులను అనేకానేక రోగాలకు ఎరవేసే రీతిలో జరుగుతున్న ఈ అరాచకానికి తెరపడేది ఎప్పుడు? సమాజ హితం కోసం శాస్త్రవేత్తలు చేసే సూచనలు, చట్టపరమైన నిబంధనలకు మతం రంగు పులమడం, మత విశ్వాసాలను రెచ్చగొట్టడం వల్ల ఒరిగిందేమిటి... కాలుష్యం పెరగడం తప్ప. కోల్‌కతా, బెంగళూరు వంటి ఇతర ప్రధాన నగరాల్లోనూ దాదాపు ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఢిల్లీతోపాటు మరికొన్ని రాష్ట్రాలు కూడా బాణాసంచా అమ్మలు, వాడకాలను 2017 నుంచి నిషేధించాయి. కొన్ని ప్రాంతాల్లో పరిమితులు అమల్లో ఉన్నాయి. పర్యావరణ అనుకూల బాణసంచా, లైట్ షోలు వంటి మరింత స్థిరమైన ఎంపికలను ఎంచుకోవాలన్న విజ్ఞప్తిని ఎవరూ పట్టించుకోవడం లేదు. కొద్ది మంది తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఇందులోకి లాగడంతో వాతావరణ పరిస్థితి రానురాను దిగజారుతున్నది. ఢిల్లీసహా చాలా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు, నిబంధలను విస్మరించడం కనిపించింది. ప్రతి విషయానికీ మతాన్ని జోడించడం వల్లే సమస్యలు పెరుగుతున్నాయి. ప్రస్తుత కాలుష్యానికి కారకులైన వారిని గుర్తించి, చట్టం ముందు నిలబెట్టి, శిక్షలు విధిస్తే తప్ప భవిష్యత్తు బాగుపడదు.

## 'స్వింగ్ స్టేట్స్' మొగ్గు ఎటువైపు?



అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి. డెమోక్రాటిక్ అభ్యర్థిగా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోటీపడుతున్న ఈ కీలక ఎన్నిక ఈనెల 5న జరుగుతుంది. అమెరికా 47వ అధ్యక్షుడిని ఓటర్లు ఎన్నుకుంటారు. గతంలో మాదిరిగానే, ఈసారి కూడా స్వింగ్ స్టేట్స్ ప్రధాన భూమిక పోషించడం ఖాయమని అంటున్నారు. అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవాడా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ 2020 ఎన్నికల్లో డెమోక్రాటిక్ అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌కు మద్దతునిచ్చాయి. ఈ రాష్ట్రాల్లో బైడెన్‌కు లభించిన 44,000 ఓట్ల ఆధిక్యమే, ఆయనను వైట్‌హౌస్‌కు నడిపించింది. అంతకు ముందు, 2016 అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్‌పై రిపబ్లికన్ పార్టీకి చెందిన ట్రంప్ 77,000 ఓట్ల మెజారిటీని పెన్సల్వేనియా, విస్కాన్సిన్, మిచిగాన్ రాష్ట్రాల్లో సంపాదించారు. ఈ తేడా ట్రంప్ విజయానికి బాటలు వేసింది. అటు డెమోక్రాటిక్ పార్టీకిగానీ, ఇటు రిపబ్లిక్ పార్టీకిగానీ మద్దతు ఇవ్వకుండా, సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకునే స్వతంత్ర ఓటర్లతో కూడిన రాష్ట్రాలను స్వింగ్ స్టేట్స్ అంటారు. సాధారణంగా ఈ స్వింగ్ రాష్ట్రాల జాబితా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. అయితే, పెన్సల్వేనియా, విస్కాసిన్ మిచిగాన్, జార్జియా, ఆరిజోనా, నార్త్ కరోలినా, ఆరిజోనా, జార్జియా వంటి రాష్ట్రాలు ఎక్కువగా ఈ స్వింగ్ స్టేట్స్ జాబితాలో చేరుతూ ఉంటాయి. అభ్యర్థులు ఇచ్చిన హామీలు, ఆయా పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాల ఆధారంగా ఈ స్వతంత్ర ఓటర్లు నిర్ణయం తీసుకుంటారు. కాబట్టి, వీరు ఫలానా వారికి అనుకూలంగా ఓటు వేస్తారని ఊహించడం కూడా కష్టమవుతుంది. ఒకసారి కమలా హారిస్, మరోసారి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యంలో ఉన్నట్టు పలు సందర్భాల్లో సర్వేలు పేర్కొంటున్నాయి. ఒక్కోసారి ఒక్కొక్కరిది పైచేయి అవుతున్నది. ఈ నేపథ్యంలో స్వింగ్ స్టేట్స్ స్వతంత్ర ఓటర్ల తీర్పు నిర్ణయాత్మకంగా మారనుంది. వారు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్నది ప్రస్తుతానికి సమాధానం లేని ప్రశ్న.

## విడిది చేరుతున్న వలస పక్షులు



కశ్మీర్ లోయలో శీతాకాలం ప్రారంభం కావడంతో, సైబీరియా, చైనాతోపాటు తూర్పు ఐరోపాలోని వివిధ ప్రాంతాల నుంచి వలస పక్షులు చిత్తడి నేలలకు వలస ప్రారంభమైంది. అక్కడ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వివిధ రకాల పక్షులు చలికాలంలో కశ్మీర్ లోయకు చేరుకుంటాయి. పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయి. మల్లార్డ్స్, గడాల్స్ వంటి జాతులతోపాటు పలు రకాల పక్షకులు ఇక్కడికి వచ్చి చేరుతున్నాయి. రానున్న రెండు నెలల్లో కశ్మీర్ లోయలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి కాబట్టి, ఎక్కువ సంఖ్యలో పక్షులు హోకర్సర్ చిత్తడి నేలలకు వస్తాయని స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు అంటున్నారు. వీటిలో మల్లార్డ్స్, గడాల్స్ మాత్రమేగాక కామన్ టీల్స్, బిటర్న్స్, గ్రేలాన్ గీస్, పిన్‌టెయిల్స్, షావెలర్స్, టఫ్టెడ్ తదితర జాతులకు చెందిన పక్షులు సైతం ఇక్కడికి చేరుకుంటాయి. వీటిలో బాతు జాతులు కూడా ఉన్నాయి. అధికారుల సమాచారం మేరకు, కశ్మీర్‌కు సుమారు పది లక్షల వరకూ పక్షులు వలస వస్తాయి. ఇవి జమ్మూ, కశ్మీర్‌లోని సరస్సులు, చిత్తడి నేలల్లో ఇవి సేద తీరుతాయి. ఏటా ఇవి సుమారు ఐదు నెలల పాటు ఉంటాయి. వలస పక్షులతోపాటు, ఇదే కాలంలో కనీసం ఐదు చిత్తడి నేలలతో కూడిన కశ్మీర్ లోయ ప్రాంతంలో వన్యప్రాణులు అధికంగా తిరుగుతూ కనిపిస్తాయి. అటు పక్షులు, ఇటు వన్యప్రాణులను తిలకించేందుకు పర్యాటకులు భారీ సంఖ్యలో వస్తారు.



## మౌంట్ ఎరెబస్ మళ్లీ పేలుతుందా?



అంటార్కిటికాలోని అతిపెద్ద అగ్నిపర్వతాల్లో రెండోది మౌంట ఎరెబస్. గత ఏడాది ఈ అగ్నిపర్వతం లావాతోపాటు బంగారు ధూళిని కూడా వెదజల్లింది. ఈ ధూళిలోన బంగారం విలువ సుమారు 6000 మిలియన్ డాలర్లుగా అంచనా వేస్తున్నారు. గతంలో ఎక్కడా, ఎన్నడూ ఇలాంటి విచిత్రం జరగకపోవడంతో, శాస్త్రవేత్తలు పరిశోధనలు మొదలు పెట్టారు. భూమి పొరల్లోని బంగారం లావాతో కలిసి, అగ్ని పర్వతం పేలినప్పుడు బయటకు విరజిమ్మి ఉండవచ్చని ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చారు. ఇది త్వరలోనే మరోసారి పేలే అవకాశం ఉందని భూగర్భ శాస్త్రవేత్తలు ప్రకటించడంతో, సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బంగారు ధూళిని విడుదల చేసిన మౌంట్ ఎరెబస్ ప్రపంచం దక్షిణాన ఉన్న అత్యంత క్రియాశీల అగ్నిపర్వతం. అంటార్కిటికాలోని రాస్ ఐలాండ్‌లో ఉన్న ఈ పర్వతాన్ని 1841లో బ్రిటిష్ అన్వేషకుడు సర్ జేమ్స్ క్లార్క్ రాస్ కనుగొన్నాడు, అతను తన ఓడ 'ఎరెబస్' పేరు మీదుగా దీనికి పేరు పెట్టాడు.ఇది సముద్రమట్టానికి దాదాపు 3,794 మీటర్లు (12,448 అడుగులు) ఎత్తులో ఉంది. ఈ పర్వతం శంఖాకారంలో, గట్టిపడిన లావా, టెఫ్రా, అగ్నిపర్వత బూడిద పొరలతో కూడిన 'స్ట్రాటోవోల్కనో'. సాధారణంగా మనకు 'ఫ్లాట్ షీట్' అగ్నిపర్వతాలే ఎక్కువగా కనిస్తాయి.

**బిఎస్ఎస్ మైత్రేయి**

## అమెరికా ఇప్పుడో.. ఎప్పుడో!

అగ్రరాజ్యం అమెరికా సంయుక్త రాష్ట్రాలు (యుఎస్ఎ)అధ్యక్ష ఎన్నికలు వైట్‌హౌస్‌కు ఎవరిని పంపనున్నాయి? రెండ్రోజుల్లో (నవంబర్5) అధ్యక్ష ఎన్నికలకు ఓటింగ్ షెడ్యూలు. అమెరికా ఎన్నికల పద్ధతే అత్యంత సంక్లిష్టం. రిజిస్టర్డ్ ఓటర్లలో 6 కోట్ల 20లక్షల మంది – 40శాతం – నవంబర్ 1వ తేదీకే ఓటు వేశారు. స్క్రాచ్ కార్డుతో ఓటు వేసిన వారిపేరు ఓటర్ల జాబితాలో తొలగిపోతుంది. అందువల్ల రెండోమారు ఓటువేసే అవినీతికి ఆస్కారం లేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా ఓటింగ్‌కు బ్యాలెట్ కాగితాన్నే ఉపయోగిస్తుండటం గమనార్హం. మెజారిటీ ఓట్లు పొందిన అభ్యర్థి విజేత కాకపోనూవచ్చు. రాష్ట్ర జనాభానుబట్టి ఎలక్టోరల్ కాలేజీ ఓట్లుంటాయి. రాష్ట్రంలో మెజారిటీ ఓట్లు పొందిన అభ్యర్థికి ఆ రాష్ట్ర ఎలక్టోరల్ కాలేజి ఓట్లన్నీ చెందుతాయి. మొత్తం 538 ఎలక్టోరల్ కాలేజి ఓట్లలో కనీసం 270 ఓట్లు పొందిన వ్యక్తే విజేత. అధ్యక్ష ఎన్నికల రేసులో 1984లో రిపబ్లికన్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ 50లో 49 రాష్ట్రాలు గెలుచుకున్నారు అది చరిత్ర – ఆ తర్వాత అధ్యక్ష ఎన్నికలు రిపబ్లికన్, డెమొక్రాట్ అభ్యర్థుల మధ్య పోటాపోటీగా జరుగుతున్నాయి. 2000, 2016 అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్స్ పాపులర్ ఓటులో ఆధిక్యత పొందినా, ఎలక్టోరల్ కాలేజీలో విజయంతో రిపబ్లికన్‌లు అధ్యక్ష పదవి దక్కించుకున్నారు. అమెరికా అధ్యక్ష తరహా పాలనా వ్యవస్థలో ఎన్ని అదుపాజ్ఞలు ఉన్నప్పటికీ అధ్యక్షుడే సర్వాధికారి. రాష్ట్రాలు సహజంగా రిపబ్లికన్, డెమొక్రటిక్(రెడ్– బ్లూ) రాష్ట్రాలుగా విభజించబడి ఉంటాయి. వాటి ఓటర్ల ఎంపికలో మార్పురావటం అసాధారణం. కాగా 7 రాష్ట్రాలు స్వింగ్ (అటు ఇటు మారటం) లేదా పోరాట క్షేత్రంగా పేరు పొందాయి. అవి – అరిజోనా, జార్జియా, మిచిగన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్‌సిల్వేనియా, విస్‌కాన్‌సిన్. అధ్యక్ష ఎన్నికకు ఇవే కీలకం. ప్రస్తుతం ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి – ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, రిపబ్లికన్ అభ్యర్థి మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య నువ్వా–నేనా అన్న చందంగా పోటీ జరుగుతోంది. (2020 ఎన్నికల్లో రెండవసారి వరుసగా ఎన్నిక కాలేకపోయినందున ట్రంప్‌కు ఇప్పుడు రెండవసారి పోటీచేసే అవకాశం లభించింది. ఏ నాయకుడూ రెండు పర్యాయాలు – 8ఏళ్లకు మించి అధ్యక్ష పదవిలో ఉండటాన్ని అమెరికన్ రాజ్యాంగం అనుమతించదు). అమెరికా సుదీర్ఘకాల ప్రజాస్వామ్య చరిత్రల్లో ఏనాడూ ఏ మహిళ అధ్యక్ష పీఠానికి ఎన్నిక కాలేదు. 2016లో హిల్లరీ క్లింటన్ పోలింగ్ జరిగిన మరుసటిరోజు ఉదయమే ట్రంప్ చేతిలో ఓటమి అంగీకరించారు. ఆఫ్రికా–ఇండియా సంతతికి చెందిన కమలా హారిస్ అనూహ్యమైన పరిస్థితుల్లో అధ్యక్షుడు బైడన్ పోటీనుండి తప్పుకోవటంతో అధ్యక్ష పదవికి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అయినారు. శ్వేతజాతియేతర మహిళ ను ఎన్నుకుని అమెరికన్‌లు చరిత్ర సృష్టిస్తా రా? వేచిచూదాం.

**ప్రజాపక్షం**
**03-11-2024, ఆదివారం**

ఏమో, కమలా హారిస్ చరిత్రకెక్కనూ వచ్చు. డోనాల్డ్ ట్రంప్ దూషణలు, నీచారోపణలు ఆమె పాలిట వరాలుకానూ వచ్చు. ఆర్థికవ్యవస్థ, ద్రవ్యోల్బణం, వలసలు, మహిళల గర్భస్రావహక్కు ప్రధాన సమస్యలుగా అభ్యర్థుల మధ్య చర్చ జరుగుతోంది. ఇజ్రాయెల్–పాలస్తీనా, రష్యా–ఉక్రేన్ యుద్ధాలను ముగిస్తానంటున్నాడు ట్రంప్. అమెరికా భిన్న జాతులకు ఆవాసమైన దేశం అయినందున ఆయా సముదాయాల ఓట్లకోసం అభ్యర్థులు మాట్లాడుతుంటారు.అధ్యక్ష భవనంలో ఎవరు అడుగుపెట్టినా ప్రపంచంపై అమెరికా ఆధిపత్యం, ఆయుధ పరిశ్రమకు ప్రోత్సాహం ధ్యేయంగా పనిచేస్తుంటారు. కార్పొరేట్ లాబీలు అంత బలంగా పనిచేస్తుంటాయి. కొద్ది రోజుల క్రితం వార్తల ప్రకారం హారిస్ ట్రంప్ పై 51– 47 శాతం ఓటు పాయింట్ల ఆధిక్యతలో ఉన్నారు. అది 1శాతం, 0.5 శాతానికి తగ్గినట్లు కొంద రు పోల్‌స్టర్లు చెబుతున్నారు. ఎన్నికల ప్రచార నిధుల సమీకరణలో హారిస్ ఎంతో ముందున్నారు. ఆమె సెప్టెంబర్‌లో 222 మిలియన్ డాలర్లు సమీకరించగా, ట్రంప్ సమీకరణ 63 మిలియన్ డాలర్లు. 2020లో జోబైడన్ 281 మిలియన్ డాలర్లు, ట్రంప్ 81మిలియన్ డాలర్లు సమీకరించారు. ఏమో, గుర్రం ఎగరావచ్చు అన్నట్లు – కమలా హారిస్ గెలుపుకోసం ప్రపంచం ఎదురుచూస్తోం ది.

# ప్రియాంక గెలుపు అంత ఈజీ కాదు!

**పి.శ్రీకుమరన్**

కేరళలోని మూడు నియోజకవర్గాలలో ఉపఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం పూర్తికావడంతో అక్కడి రాజకీయ ముఖచిత్రం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. సిపిఐ(ఎం)కు పాలక్కాడ్, ఛెలక్కర నియోజకవర్గాలలో చాలా స్పష్టమైన ప్రయోజనాలు కనిపిస్తుండగా, వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రియాంకాగాంధీకి విజయం అంతసులభంగా కనిపించడంలేదు. రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా కొనసాగాలని రాహుల్‌గాంధీ నిర్ణయించుకోవడంతో వాయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి షఫీ పరంబిల్ వదకర లోక్‌సభ నియోజకవర్గంలో విజయం సాధించడంతో పాలక్కాడ్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. సిపిఐ(ఎం)కు చెందిన కె.రాధాకృష్ణన్ అలథూర్ లోక్‌సభ నియోజక వర్గం నుండి విజయం సాధించడంతో వాయనాడ్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. దీనివల్ల వాయనాడ్ లోక్‌సభస్థానంతోపాటు వాయనాడ్, పాలక్కాడ్ అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఉపఎన్నికలు జరుగుతున్నాయి. వాయనాడ్ లోక్‌సభ స్థానంలో పోటీకి ప్రియాంకాగాంధీ పేరును ప్రకటించగా, పాలక్కాడ్ నుండి కేరళ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్ మంగూత్తథిల్‌ను ఎంపిక చేశారు. ఛెలక్కర అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు నవ్య హరిదాస్ పేరు ఎంపిక చేశారు. హరిదాస్ ఇటీవల అలథూర్ లోక్‌సభ స్థానానికి పోటీచేసి ఓడిపోయారు. మూడుసార్లు పాలక్కాడ్ అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకున్న కాంగ్రెస్‌పార్టీకి ఈసారి గెలుపు పర్వతారోహణలాంటి సాహసకార్యమే. ఈ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీలో అంతర్గతపోరు జరుగుతోంది. పాలక్కాడ్ స్థానానికి రాహుల్ మంగూత్తథిల్ పేరును ఎంపిక చేయడం అక్కడ ఎవరికీ ఇష్టంలేదు. పాలక్కాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనపట్ల వ్యతిరేకతతో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఉన్న సీనియర్ నాయకుడు కె.మురళీధరన్‌ను పాలక్కాడ్ నుండి పోటీకి దింపాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ కోరుకుంటుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే కాంగ్రెస్ విడుదల చేసిన మొదటి జాబితాలో రాహుల్ మంగూత్తథిల్ పేరు లేదు. కేరళ ప్రతిపక్ష నాయకుడు వి.డి.సతీశన్‌కు సదభిప్రాయం లేకపోవడంవల్ల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మురళీధరన్‌ను అసలు అభ్యర్థిగానే పరిగణించలేదు. ఈ విధంగా పాలక్కాడ్‌లో రాహుల్ మంగూత్తథిల్‌ను పోటీకి దింపేందుకు షఫీ, సతీశన్‌లు కుట్ర చేశారు.

ఇది కేరళ పాలక్కాడ్ కాంగ్రెస్‌లో పెద్ద తిరుగుబాటుకు దారితీసింది. ఈ పరిణామాలు చివరకు కేరళ రాష్ట్ర కాంగ్రెస్ డిజిటల్ మీడియా విభాగం కన్వీనర్ పి.సరిన్ రాజీనామాకు దారితీశాయి. ఆయన సిపిఐ(ఎం)లో చేరారు. ఈ నిర్ణయం మరికొద్దిమంది కాంగ్రెస్‌పార్టీ నాయకుల రాజీనామాలకు కూడా దారితీసింది. సిపిఐ(ఎం) కూడా ఎంతో నేర్పుగా పావులు నడిపి సరిన్‌ను వామపక్ష ప్రజాతంత్ర సంఘటన మద్దతుగల ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాలక్కాడ్ నియోజకవర్గం నుండే పోటీకి దింపింది. ఈ చర్యతో సరిన్ కేవలం సిపిఐ(ఎం) ఓట్లు మాత్రమే కాకుండా కాంగ్రెస్‌పార్టీలో అసంతృప్తితో ఉన్న పెద్దభాగం ఓట్లను కూడా సంపాదించుకుంటారు. గతంలో మూడుసార్లు ఈ పాలక్కాడ్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలలో



ప్రియాంకాగాంధీ
కాంగ్రెస్

సత్యన్ మోకెరి
సిపిఐ

మూడవస్థానంలో ఉంటూ వచ్చిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన(ఎల్‌డిఎఫ్) ఈసారి మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా విజేతగా రూపుదిద్దుకుంటున్నది.

### బిజెపి అనాగరిక చర్య గుట్టురట్టు

ఇక బిజెపి మాటకొస్తే తనకున్న విజయావకాశాలను గొప్పగా వర్ణించుకుని ఊహల్లో తేలిపోతున్న ఆ పార్టీ బొక్కబోర్లా పడింది. త్రిస్సూర్ బిజెపి శాఖ ఆఫీసు మాజీ కార్యదర్శి తిరుర్ సతీశ్ బయటపెట్టిన విషయంతో ఆ పార్టీ గిలగిలలాడిపోయింది. ఎన్నికల సామాగ్రిగా అబద్ధంచెప్పి ఆరు సంచుల్లో తరలిస్తున్న నల్లధనం ఆరుకోట్ల రూపాయల ఉదంతం ఆ పార్టీని ఇరకాటంలో పడేసింది. నిజానికి ఈ నల్లధనాన్ని 2021 కేరళ అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఖర్చు చేసేందుకు తరలించారట. ఎన్నికల సామాగ్రిగా అబద్ధంచెప్పి తరలించిన రూ.6కోట్ల నల్లధనం త్రిస్సూరు బిజెపి కార్యాలయం దాటిన తర్వాత అందులోంచి రూ.3కోట్లను అలప్పుఝకు తీసుకువెళ్ళారు. దారిమధ్యలోనే కట్టుకథలు అల్లి నాటకీయ పద్ధతుల్లో కథ నడిపించి ఆ డబ్బు దోపిడీకి గురైందని నమ్మించారని ఈ అనాగరిక చర్య తిరుర్ సతీశ్ బయటపెట్టారు. కేరళ క్రైమ్ బ్రాంచి పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు జరిపి తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) కు ఒక నివేదిక సమర్పించారు. కానీ ప్రతిపక్షాలకు సంబంధించిన తప్పుడు ఆరోపణలపై చటుక్కున స్పందించే ఇ.డి ఈ నివేదిక విషయంలో మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇక ఛెలక్కర నియోజకవర్గంలో సిపిఐ(ఎం) అభ్యర్థి యు.ఆర్. ప్రదీప్ సానుకూల పరిస్థితులమధ్య గెలుపు బాటలో ఉన్నారు. ప్రదీప్ ప్రజాదరణగల నాయకుడు. 2016 లోనే ఛెలక్కర నియోజకవర్గం నుండి ప్రదీప్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

### సిపిఐ అభ్యర్థి సత్యన్ నిష్కళంక యోగ్యత

ఇదిలా ఉండగా, వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరుగుతున్నది. కాంగ్రెస్‌పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ మొట్టమొదటిసారి అభ్యర్థిగా ఇక్కడ ఎన్నికల రంగంలోకి దిగారు. భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) నాయకుడు సత్యన్ మోకెరి వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. బిజెపి ఇక్కడ కొత్త అభ్యర్థి నవ్య హరిదాస్‌ను బరిలోకి దించింది. మలబార్ ప్రాంతంలో బిజెపి యువజన విభాగం నుంచి వచ్చిన యువ అభ్యర్థిని నవ్య హరిదాస్. ఐతే కోఝికోడ్ నగరపాలక సంస్థలో రెండుసార్లు ఆమె ప్రజాప్రతినిధిగా పనిచేశారు. ఇక్కడ కాంగ్రెస్‌పార్టీ చాలా గెలుపు విశ్వాసంతో ఉంది. సిపిఐ అభ్యర్థి సత్యన్ మోకెరీకి ఉన్న నిష్కళంకమైన యోగ్యత ఇతర అభ్యర్థులందరి కంటే చాలాభిన్నమైన రీతిలో ప్రజాసేవ చేయడమే. వాయనాడ్‌లో ఆయనకు ఎంతో గొప్ప ప్రజాదరణ ఉంది. రైతుల సమస్యల పరిష్కారంలో ఆయన ఎంతో గొప్ప కృషి చేశారు. ఇది ఆయనకు ఈ ఎన్నికల్లో ఎంతో ప్రయోజనం కలిగించే విషయం కూడా. ఆయనకు శాసనసభా వ్యవహారాలలో చాలా విస్తారమైన అనుభవం ఉంది.

1987 నుండి 2001 వరకు సత్యన్ మోకెరి నాదపురం అసెంబ్లీ నియోజకవర్గానికి విజయవంతంగా ప్రాతినిధ్యం వహించారు. ఆయన అఖిలభారత కిసాన్‌సభ కేరళ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఉపాధ్యక్షుడు. మోకెరీ విజయం సాధించడానికి వీలుగా అడ్డంకులన్నింటినీ వామపక్ష ప్రజాతంత్ర సంఘటన తొలగించి భరోసా ఇచ్చింది. సత్యన్ మోకెరీ చాలా వ్యవస్థాగతమైన పద్ధతులలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయన ప్రచారానికి ప్రజల నుండి ఎంతో మంచి స్పందన వస్తోంది. ఈ మూడు నియోజకవర్గాలలో ఉప ఎన్నికలకు నవంబరు 13వ తేదీన పోలింగ్, ఓట్ల లెక్కింపు 23వ తేదీన జరుగుతుంది.

(ఐపిఎ సర్వీస్)

# ముఖ్యమంత్రి మార్పు నిజమేనా?

ఇటీవల ప్రతిపక్ష శిబిరం నుంచి రెండు కీలక వ్యాఖ్యలు వెలువడ్డాయి. అందులో ఒకటి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావుది కాగా, మరొకటి బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిది. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా దీపావళి రోజున 'ఆస్క్' కెటిఆర్ పేరుతో గంటన్నర పాటు ఆయన పలువురు సంధించిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అందులో భాగంగా త్వరలో మనం అధికారంలోకి రాలేమా అని బిఆర్‌ఎస్ అభిమానులు అడిగిన ప్రశ్నలకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి, 2028 ఎన్నికల వరకు ఎదురు చూడాలి అని కెటిఆర్ అని అన్నారు. మరుసటి రోజు మహేశ్వర్‌రెడ్డి జర్నలిస్టులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వచ్చే ఏడాది జూన్ నుంచి డిసెంబర్ మధ్యలో కొత్త సిఎం వస్తారని, అలా వస్తే బిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ రెండు వ్యాఖ్యలను పరిశీలిస్తే వాస్తవ వైరుధ్యాలు అర్థమవుతాయి.

గత ఏడాది డిసెంబర్‌లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన రోజుల వ్యవధిలోనే ఈ ప్రభుత్వం కూలిపోతుందని, ఆరు నెలల్లో కెసిఆరే మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బిఆర్‌ఎస్ నేతలు ప్రకటనలు చేశారు. ఆ తరువాత బిఆర్‌ఎస్ నుంచి కొందరు ఎంఎల్‌ఏలు వలసల బాట పట్టారు. ఇప్పుడు స్వయంగా కెటిఆర్ అధికారం కోసం 2028 లో జరిగే ఎన్నికల వరకు వేచి చూడాల్సిందేనని వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కానీ మహేశ్వర్ రెడ్డి మాత్రం సిఎం మార్పు ఖాయమని, ఆ సందర్భంలో రేవంత్ రెడ్డి పార్టీని చీలిస్తే, అప్పుడు బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మాట్లాడడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏ రకంగా చూసినా బిఆర్‌ఎస్ అధికారంలోకి రావాలంటే బిజెపి మద్దతు అవసరం ఏర్పడుతుంది. అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్న తదుపరి రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా లెక్కలు వేసుకుంటున్న బిజెపి అధిష్ఠానం ఆ పని చేస్తుందా? పార్లమెంటు ఎన్నికల్లో మంచి స్థానాలే సాధించిన ఆ పార్టీ బిఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకువచ్చే పనికి ఒడిగడుతుందా? కాంగ్రెస్ నిజంగానే ముఖ్యమంత్రిని మార్చాలని భావిస్తే ఏడు నెలల నుంచి ఏడాదికి పైగా సమయం ఎందుకు తీసుకుంటుంది? అని పలు ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. రాష్ట్ర శాసనసభలో పార్టీల పొందికలను పరిశీలించినట్లయితే మెజారిటీ కలిగిన కాంగ్రెస్‌ను కూల్చి, మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటే సైద్ధాంతికపరంగా, వైరుధ్యాల పరంగా చూసినా దుర్లభం. ఆ పార్టీకి ఎంఐఎం, బిజెపిల మద్దతు అవసరం ఏర్పడుతుంది. ఇది అసాధ్యం. కాబట్టి మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశాలు చాలా మృగ్యం. కాబట్టి బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు సంచలనాత్మకమైనవని పరిశీలకులు భావిస్తున్నారు. ఇక ముఖ్యమంత్రి మార్పు విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కొట్టిపారేసింది. ప్రస్తుత సిఎం ఉండగా, కొత్త సిఎం మాట ఎందుకు వస్తుందంటూ ఏలేటి వ్యాఖ్యలను పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. వచ్చే ఐదేళ్ళు పూర్తిస్థాయిలో రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉంటారని మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేయగా, ఐదేళ్లు కాదు వచ్చే పదేళ్ళు రేవంత్ రెడ్డినే సిఎం అని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి చెప్పారు. పైగా గడిచిన ఇరవై ఏళ్ళలో ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతి కాంగ్రెస్ నుంచి బిజెపికి బదిలీ అయింది. పంజాబ్‌లో పార్టీని ఇబ్బందుల్లోకు గురి చేసిన అమరీందర్ సింగ్‌ను మార్చి చరణ్‌జీత్ సింగ్ చన్నీని ముఖ్యమంత్రిని చేసింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్య ప్రదేశ్, కర్నాటకలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులను మార్చిన దాఖలాలు లేవు. ఇక బిజెపినే మధ్య ప్రదేశ్, కర్నాటక, హర్యానా, అస్సాం, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను మార్చేసింది.

### ప్రభుత్వం పనిచేయడం లేదా?

రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలను పక్కనబెడితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కలల ప్రాజెక్టుల విషయంలో పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. అందులో స్కిల్స్ యూనివర్సిటీకి రూ.500కోట్ల కార్పస్ ఫండ్‌లో భాగంగా ఇప్పటికే రూ.300 కోట్ల మేరకు వాగ్దానాలను అచిర కాలంలో సాధించగలిగారు. అక్కడే యువతకు ఉద్యోగ ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, వివిధ దేశాలకు పంపించే ఆలోచనలు వేగంగా ఆచరణ దిశగా సాగుతున్నాయి. మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవం విషయంలో కూడా




సిఎం వెనక్కి తగ్గలేదు. పైగా అనుకున్న సమయం కంటే ముందే ఆ పనిని చేపట్టనున్నట్లు ఇటీవల వెల్లడించారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్‌కు గతంలో ఆరు నెలల సమయం పడుతుందని అనుకోగా, ఇప్పుడు మూడు నెలల్లోనే వస్తుందని తెలియజేశారు. మూసీ నది, అటూ ఇటూ వైపులనే మరో నగరంగా మారుస్తానని ధృడంగా ఉద్ఘాటించారు. మూసీలో ఈసీ నది కలిసే చోట, గోదావరి నీళ్లను తీసుకువచ్చి, త్రివేణి సంగమంగా మార్చి, అక్కడే ఉన్న బాపూ ఘాట్‌ను గొప్ప పర్యాటక ప్రదేశంగా మార్చేందుకు ప్రణాళికలను వేస్తున్నారు. అటు ఫోర్త్ సిటీ, ఇటు మూసీ పునరుజ్జీవం ద్వారా హైదరాబాద్ నగర అభివృద్ధిపై తనదైన ముద్ర వేసేందుకు ముఖ్యమంత్రి వేగంగా అడుగులు వేస్తున్నారు. అయితే, ప్రభుత్వానికి గత కాలపు రుణాల గుదిబండగా మారి నిధుల కొరత పెద్ద సవాలుగానే నిలిచింది. ఇచ్చిన హామీలలో ముఖ్యమైనవి రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటివి అమలు చేస్తుండగా, ఈ నెలలోనే ఇందిరమ్మ ఇళ్ళు కార్యక్రమానికి శ్రీకారం చూడుతున్నారు.అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలను పూర్తి చేసి, పదోన్నతలు కల్పించే పనిలో ఉంది. అన్నిటికి మించి ప్రధాన హామీ అయిన కుల గణన సర్వేకు వచ్చే బుధవారం నుంచి ప్రారంభించనుంది. అన్నిటికి మించి ఇప్పటికే 50వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాల నియామకపత్రాలు ఇవ్వడం, ప్రతిపక్షాల తీవ్ర అవరోధాలను అధిమిస్తూ డిఎస్‌సి, గ్రూప్ వన్ మెయిన్స్ నిర్వహించడం ప్రభుత్వ పట్టుదలకు నిదర్శనం. చేశారు. కఠిన ఆర్థిక పరిస్థితుల్లో కూడా హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీలను 40శాతం రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డిఏ బకాయిని ప్రకటించింది. భవిష్యత్తులో ఆర్థిక భారాన్ని తగ్గించే సౌర విద్యుత్ వినియోగంపై వేగంగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక భారం పడని హామీలను ఉదాహరణకు పేదలు వేసుకున్న గుడిసెలను రెగ్యులరైజ్ చేయడం, ప్రభుత్వ భూములను అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వానికి వచ్చే మంచి పేరు చిరకాలం నిలబడుతుంది.

### ఖర్గే వ్యాఖ్యలపై చర్చ మంచిదే

రెండు రోజుల క్రితం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే గ్యారెంటీలపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల బడ్జెట్‌ల ఆధారంగా హామీలు ఇవ్వాలని, లేదంటే రాష్ట్రాలు దివాళా తీయవచ్చని, ఆర్థిక ఇబ్బందులు తలెత్తవచ్చని సూచించారు. దీనిపై చర్చ జరగాల్సిందే. ప్రజలకు ఇచ్చే గ్యారంటీలు, అమలు చేసే సంక్షేమ పథకాల కారణంగా నష్టం వాటిల్లుతుందా? ఇష్టానుసారంగా అప్పులు చేసి, వాటిని ప్రాజెక్టులు, ఇతర మార్గాలకు మళ్ళించి, వాటి నుంచి లబ్ది పొందే కంపెనీలు, రాజకీయ నాయకుల ద్వారా ఆర్థిక భారం పడుతుందా? అనే అంశంపై లోతుగా చర్చ జరగాలి. గడిచిన తొమ్మిదేళ్ళలో 2014–15 నుంచి 2023 వరకు ఎన్‌డిఏ హయాంలో సుమారు రూ.14.56 లక్షల కోట్లకు పైగా బ్యాంకుల ఎన్‌పిఏ(పారు బకాయి)లను రద్దు చేసినట్లు గత ఏడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. అందులో రూ.7.40 లక్షల కోట్లు బడా కార్పొరేట్ కంపెనీలు, పారిశ్రామికవేత్తలవే. అలాగే కేంద్ర ప్రభుత్వ రుణాలు పదేళ్ళలో రూ.వంద లక్షల కోట్లు పెరిగింది. ఆర్థిక వ్యవస్థ దివాళా తీస్తున్నది సంక్షేమ పథకాల కారణంగానా? విపరీతంగా పెరిగిన రుణాల కారణంగానా? అనే అంశంపై లోతైన పరిశీలన జరగాలి. సంక్షేమ పథకాలను ఉచితాలనడం సబబు కాదు. అవి ప్రజలను అవమానించడమే. రేవ్డీలంటూ ఎద్దేవా చేసిన బిజెపి సైతం హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అదే బాట పట్టింది. మన రాష్ట్రంలో కూడా రుణభారం రూ.7.50లక్షల కోట్లకు చేరింది. బడ్జెట్‌కు ఇది దాదాపు మూడింతలు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత ప్రయాణం, పెన్షన్‌లు, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా దిగువ ఆదాయ వర్గాలకు డబ్బు చేతిలో మిగిలి, వాటిని ఆర్థిక చక్రంలో వినియోగించేందుకే ఉపయోగిస్తారు. అదే బడా కంపెనీలు, నాయకులు మాత్రం వాటిని కృత్రిమ పెరుగుదలను సృష్టించే రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్‌లలో జొప్పించి, మళ్ళీ మధ్యతరగతి, ఇతర వర్గాల ప్రజల సొమ్ము నుంచే అధిక లాభాలను రాబడతారు. సంపదను కేంద్రీకృతం చేసుకుంటారు. కాబట్టి ఏది ఉచితమో? ఏది అనుచితమో? అనే చర్చ జరిగి, అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లాలో 323 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు.

# డిఎంఅండ్‌హెచ్‌ఒగా కళావతిభాయి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్ :** ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణిగా డాక్టర్ బి. కళావతిభాయి బాధ్యతలు స్వీకరించారు. శనివారం డిఎంఅండ్ హెచ్‌ఒ కార్యాలయంలో డాక్టర్ వి. సుబ్బా రావు దగ్గర నుండి డాక్టర్ కళావతిభాయి డిఎంఅండ్‌హెచ్‌ఒగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. కళావతి భాయిని పలువురు అధికారులు, ఉద్యోగులు కళావతిభాయికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో బి.సైదులు, పిఒలు చందునాయక్,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం(ఐకెపి)ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని విధాల అవ గాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలతో పాటు సన్న రకం వరిధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్‌చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, తల్లాడ మండల ఎఓ, ఎఇఓలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబరు 6న సిపిఐ జిల్లా కౌన్సిల్

**ప్రజాపక్షం/ఖమ్మం:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా సమితి సమావేశం ఈనెల 6న ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందని జిల్లా సమితి సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజర వుతారని, ఈ సమావేశాల్లో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

# సిపిఐ సీనియర్ సభ్యులు నసీరుద్దీన్ మృతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఐ సీనియర్ సభ్యులు నసీరుద్దీన్ (85)అనారోగ్యంతో శనివారం మృతి చెం దారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందగా మృతదేహాన్ని సాయంత్రంకు దారెడు తరలించారు. నసీరుద్దీన్ మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్ నసీరుద్దీన్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు బండి ఉపేందర్, వెంకటేశ్వర్లు, షేక్ నూర్‌షా, జిలాని, సొంఠి అశ్వద్థామ తదితరులు ఉన్నారు.

# భూవివాదంలో ఇరువురికి గాయాలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** భూ వివాదంలో ప్రత్యర్థుల దాడిలో ఇరువురికి తీవ్రగాయాలైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రావికంపాడు పంచాయితీలో గల దుబ్బతండ గ్రామానికి చెందిన బాణోత్ బాలు, భార్య లక్ష్మీ లు, కొంత మంది కూలీలతో కలిసి శనివారం పత్తి ఏరివేత పనిలో నిమగ్నమయ్యారు.ఇదే గ్రామానికి భూక్య సురేష్, భీముడు, జ్యోతి, శాంతి నలుగురు వ్యక్తులు వారిపై దాడి చేశారు. ఈ దాడిలో భార్యభర్తలైనా బాలు, లక్ష్మీ లకు తలకు బలమైనా గాయాలైనాయి. క్షతగాత్రులను చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. గత కొన్నేండ్లుగా ఈ రెండు కుటుంబాల మధ్య భూ వివాదం ఉందని సమాచారం.

# ఎఐవైఎఫ్ శిక్షణ తరగతులు వాయిదా



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని (డిబిఆర్) దండి భాస్కర్ భవన్‌లో నేడు నిర్వహించదలుచుకున్న ఎఐవైఎఫ్ శిక్షణ తరగతులు వాయిదా పడినట్లు పాలేరు నియోజకవర్గ ఎఐవైఎఫ్ సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతుల ప్రారంభకులు, ఉపన్యాసకులు ప్రొఫెసర్ ఖాసిం స్వల్ప అనారోగ్యానికి గురైన నేపథ్యంలో జరగడం లేదన్నారు. శిక్షణ తరగతుల తదుపరి తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని యువజన సంఘం సభ్యులు, యువత సహకరించాల్సిందే విజ్ఞప్తి చేశారు.

# పగడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

## ప్రాథమిక టీచర్లను ఎన్యుమరేటర్లుగా నియామకం
## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
## అదనపు కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్:** జిల్లాలో సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవస రమైన ఏర్పాట్లను పగడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ తెలిపారు. శని వారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసీల్దార్, ఎంపిడిఒలు, ఎంఇఒలు, సం బంధిత అధికారులతో ఇంటింటి సర్వే సన్నద్ధతపై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రాథమిక పాఠశాల టీచర్లను ఎన్యుమరేటర్లుగా వినియోగించాలని, ప్రాథమిక పాఠశాలలు ఉదయం ఒక పూట మాత్ర మే పని చేయాలని, మధ్యాహ్నం నుంచి టీచర్లు ఎన్యుమరేషన్‌లో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సూపర్‌వైజర్ పరిధిలో ఒక రిజర్వు బృందం ఉండాలని, ప్రతి ఎన్యుమరేటర్ తన పరిధిలో 150 ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూసి ఇంటిపై స్టిక్కర్ అం టించాలని, నవంబరు ఐదు నాటికి హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో ఐదు మండలాల పరిధిలో ఉన్న తొమ్మిది పత్తి కొనుగోలు కేంద్రాలను సంబంధిత తహసీల్దార్లు సందర్శించి రిపోర్టు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఉం డేలా జిల్లా మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, ఎన్యుమరేషన్‌లో ఏమై నా ఇబ్బందులు ఉంటే 1077టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, సిపివో ఎ.శ్రీనివాస్,డిఈవో సోమశేఖరశర్మ, డిఆర్‌వో రాజేశ్వ రి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, డివిజనల్ పంచాయ తీ అధికారి రాంబాబు, నియోజక వర్గ ఇంచార్జి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపివోలు, ఎంఎస్‌వోలు, తహసీల్దా ర్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ లింక్ కెనాల్

# పనులు అడ్డుకున్న రైతులు



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** గత ఐదు నెలల నుంచి పనులు చేస్తున్న మాకు ఇంకా నష్టపరిహారం ఇవ్వలేదని వినోబా నగర్ గ్రామ రైతులు శనివారం సీతారామ లింక్ కెనాల్ పనులు అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామసభలో ఒక ఎకరాకు 13.5 లక్షల రూపాయలు ఇస్తామని డిప్యూటీ కలెక్టర్ చెప్పారని, ఆ ప్యాకేజీ మాకు వద్దని మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఒక ఎకరాకు 20లక్షల ప్యాకేజీ కావాలని, మొన్న గ్రామసభలో డిప్యూటీ కలెక్టర్ పట్ట ఉన్న వాళ్ళకి ఒక రేటు పట్టా లేనోళ్లకైతే ఇంకో రేటు అని చెప్పినట్లు తెలిపారు. అందరికి సమానంగా ప్యాకేజీ ఇవ్వాలని రైతులు ఆందోళన చేస్తూ పనులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుగులోతు శ్రీనివాసరావు, గుగులోతు రమేష్, చప్పిడి ప్రసాద్, ఎల్లంకి వెంకటేశ్వర్లు, ముదిగొండ రమేష్, సిరికొండ నరసింహారావు, సిరికొండ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తేమశాతంతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్



**ప్రజాపక్షం/కూసుమంచి:** తేమశాతంతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేసి ప్రతి క్వింటా పత్తి కి గిట్టుబాటు ధరను రైతులకు అందించాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ వర్షాకాలం అధిక వర్షాలు కురవడంతో పత్తి పంట ఎకరానికి 5 క్వింటాళ్ల కూడా దిగుబడి రాలేదని, గతంతో పోల్చుకుంటే చాలా దిగుబడి తగ్గిందని దీంతో రైతులకు పెట్టుబడులు కూడా సరిగ్గా రాక, అప్పుల పాలవుతున్నారని, అలానే కౌలు రైతుల పరిస్థితి మాత్రం ఆగమ్యాగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం పేరుతో రైతులు తీసుకువచ్చిన పత్తిని తిరిగి వెనక్కి పంపు తున్నారని,లేని పక్షంలో గత్యంతరం లేక రైతులను ఒక క్వింటా క్లు రూ.5వేల కంటే తక్కువ ధరకే కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా దివాళా తీపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల పంటను తేమశాతంతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాలలో ప్రవేట్ వ్యాపారుల వచ్చి రైతుల దగ్గర తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి రైతులను దగ్గర దోపిడీ చేస్తున్నారని, పండగ అవసరాల దృష్టిలో రైతులు ప్రైవేటు వ్యక్తులకు తక్కువ రేటుకు పత్తిని అమ్ముకుంటున్నారని, ఈ సందర్భంలో ప్రవేట్ వ్యాపారులు రైతులను పత్తి కొనుగోలు చేసే కాటాలలో తేడాలను సృష్టించి, రైతులను తీవ్రమైన మోసం చేస్తున్నారని, ప్రైవేట్ వ్యాపారాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచిం చారు. రాష్ట్రంలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో పత్తి పంట ను తేమ శాతం తో సంబంధం లేకుండా పత్తిని పంటను కొనుగోలు చేస్తున్నారని, మన జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆ జిల్లాల మాదిరే సీసీఐ కొనుగోలు కేద్రాలలో తేమశాతంతో సంబంధం లేకుండా మార్కెట్‌కు తీసుకువచ్చిన పత్తిని కొనుగోలు చేసి, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



## సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, సిపి ఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా యువతకు పిలుపునిచ్చా రు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలో ని ముత్తగూడెం గ్రామంలో ఎఐఎస్‌ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులతో పాటు యువత సెల్‌ఫోన్ మోజులో పడి బెట్టింగ్, పబ్జి గేమ్‌లకు ఎక్కువగా బానిసలు అవుతున్నారని వాటికి దూరంగా ఉండాలని, చెడు వ్యసనాల బారిని పడి బంగారు భవిష్యత్తును ఆగం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మాజీ నా యకులు మొహమ్మద్ గౌస్‌పాషా, జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ, జిల్లా సహాయకార్యదర్శి బూర మనోజ్, నాయకులు బూర నవీన్ పాల్గొన్నారు. **ఎఐఎస్‌ఎఫ్ నూతన సమితి ఎన్నిక :** ముత్తగూడెం గ్రామ ఎఐఎస్‌ఎఫ్ నూతన సమి తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బూర నవీన్, ఉపాధ్యక్షునిగా కోటమర్తి మనో హర్, కార్యదర్శిగా బూర సుభాష్, సహాయ కార్యదర్శిగా కొచ్చర్ల ధోని, కోశాధికారిగా కోటమర్తి అజయ్, పలువురుకార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

# కులగణనపై అవగాహన సదస్సు

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై ప్రతి కార్యకర్త ప్రజలకు అవగాహన కల్పించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఎఐసిసి ఆదేశానుసారం టిపిసిసి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కులగణన సర్వేపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో పాటు మాజీ ఎంఎల్‌సిలు బాలసాని లక్ష్మి నారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కుల గణనపై ప్రతి కార్యకర్త బూత్ లెవల్ వర కు విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నర్సింహారావు, టిపిసిసి అధికార ప్రతి నిధులు వెంకటరత్నం,మద్ది శ్రీనివాసరెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్య క్షులు కొత్తా సీతారాములు, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెస్‌చార్జీల పెంపు ఘనత జాతీయ బిసి సంక్షేమ సంఘానిదే

## జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** రాష్ట్రంలోని హాస్టల్, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీల పెంపునకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలిత మేనని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక జాతీయ బీసీ సంక్షేమ సంఘ భవనంలో విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెస్ చార్జీలను పెంచుతున్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవటం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని 8లక్షల 50వేల మంది విద్యార్థులకు లబ్ది చేకూరిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 295 బిసి కాలేజీ హాస్టల్‌లు, 321 గురుకుల పాఠశాలలో చదివే విద్యా ర్థులకు సొంత భవనాలు లేవని ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని తక్షణమే నూతన భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సత్తుపల్లి, పెను బల్లి మండలాల విద్యార్థి సంఘం, సంక్షేమ సంఘం కమిటీలను నియోజక వర్గ అధ్య క్షు లను వెంకటేశ్వర్లు, విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగవసంత్‌తో కలిసి నారా యణవరపు పత్రాలను అందజేశారు. సత్తుపల్లి మండల అధ్యక్షుడిగా సురిటి వీర వెంకట సత్యనారాయణ, పెనుబల్లి మండలం విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా రమేష్‌బాబు, సత్తుపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయి లక్ష్మ ణ్, శేషగిరిరావు, రాజేశ్వరరావు, సంజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ బావి ఆక్రమణ, రిజిస్ట్రేషన్!



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీచౌక్‌లో బాబురావు మిక్చర్ బండి వెనక ఉన్న మున్సిపాలిటీ బావి దానికి సంబంధించిన 60గజాల భూమి ఆక్రమణకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకివస్తుంది.11/5/1956లో అప్పటి సోమవరం గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో మొదటి సర్పంచ్ సాతులూరి సంపత్‌కుమార్‌కు యన్నంనారాయణ అనే వ్యక్తి గ్రామపంచాయతీ ప్రజల అవసరాల నిమిత్తం 60 గజాల భూమిని పంచాయతీకి అందించినట్లు తెలిపారు. అప్పటి నుండి ఆ పంచాయతీ పరిధిలోనే అవసరాల నిమిత్తం అక్కడ బావిని భూమిని వాడుకున్నారు. వైరామున్సిపాలిటీగా అవతరించిన తర్వాత ప్రస్తుతం ఆ బావి ఆక్రమణ అకవడం తర్వాత రిజిస్ట్రేషన్ చేశారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో ఉన్న బావిని ఓ డాక్యుమెంట్ రైటర్ నిర్వాకంతో మున్సిపాలిటీ బావిని ఓ డాక్యుమెంట్ రైటర్ నిర్వాకంతో మున్సిపాలిటీ బావిని దానికి అనుసంధానం ఉన్న 60 గజాల భూమిని సైతం తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను, బావులను రక్షించుకోవాల్సిన బాధ్యత ఎవరిది? ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి వైరా మున్సిపాలిటీలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తప్పుడు రిజిస్ట్రేషన్ ప్రోత్సహిస్తున్న డాక్యుమెంట్ రైటర్‌లపై కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి వ్యవహారాలు పునరావృతం కావని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బావులు గతంలో లెక్కించడం కూడా జరిగింది. ఎక్కడ ఏబావి ఉంది ఏఏ ప్రాంతంలో బావిలు ఉన్నాయని, కాని ఇప్పుడు 12వ వార్డులో గాంధీచౌక్‌లో బాబురావు మిక్చర్ బండి వెనక ఉన్నబావి రిజిస్ట్రేషన్ చేసుకుంది ఎవరు? ఆ బావిని ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారు? ఏ ఆధారంతో బావిని రిజిస్ట్రేషన్ చేశారు? 11/5/1956లో ప్రజల అవసరాల నిత్యం అప్పటి సోమవరం గ్రామపంచాయతీకి 60 గజాల భూమి ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి ఆ భూమి పంచాయతీ ఆధీనంలో తర్వాత మున్సిపాలిటీ ఏర్పడిన మున్సిపాలిటీ ఆధీనంలోకి వెళ్లింది. ప్రస్తుం అక్కడ ఉన్న బావి శిధిలావస్థలో ఉండటంతో పాటు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అధికారులు జోక్యం చేసుకొని మున్సిపాలిటీ బావి రిజిస్ట్రేన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన బావి ఆక్రమణ

## మున్సిపాలిటీలో బావులకు రక్షణ ఎక్కడ?




# ఆర్అండ్‌బి ఆఫీస్ తనిఖీ



**ప్రజాపక్షం/పెనుబల్లి :** విఎం బంజర లోని ఆర్అండ్‌బి డిఇ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో అధికారులు ఎవరు లేకపోవటం, కింది స్థాయి సిబ్బంది మాత్రమే ఉండటంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల వివరాలు, రోజు వారీ హాజరు వివరాలు పరిశీలించారు. పెనుబల్లి ఆర్అండ్‌బి అధికారులు ఆఫీస్‌లో హాజరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ నాయకలు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ పాటిల్



**ప్రజాపక్షం/భద్రాచలం:** కొత్తగూడెంలోని నెహ్రూనగర్‌లో గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శనివారం సందర్శించారు. ఆయన విద్యార్థునులతో మాట్లాడి వసతి, ఏర్పాట్లు, సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మెనూప్రకారం విద్యార్థినులకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. పిల్లలు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని చక్కగా చదివి భవిష్యత్‌ను తీర్చి దిద్దుకో వాలన్నారు. పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రేమాను భావంతో ఉండాలని,ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తే వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 556 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... **Disputant**
And
**Sri. SHAIK KHADER PASHA & Others** ..... **Opponents**

To,
**Opp.No. 4.** Sri. Jude D Cruse, S/o. Vincent D Cruse, Age: 32 Years, Occ: Govt Employee, R/o. H.No: 8-8-230, Bapujinagar, Kazipet, Hanamkonda. Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 557 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... **Disputant**
And
**Sri. SYED KHALEELUDDIN & Others** ..... **Opponents**

To,
**Opp.No. 1.** Sri. Syed Khalleluddin, S/o.Rafiuddin, Age: 32 Years, Occ: Business. R/o. H.No. 2-5-763,Alipura,Collector office,Subedari,Hanamkonda.

**Opp.No. 2.** Sri. Ache Venu Madhav, S/o. Kumara swamy, Age: 45 Years, Occ: Govt Employee, R/o. H.No. 2-103/7-B, Vidya nagar colony, Station Ghanpur, Warangal.

**Opp.No. 3.** Sri. Muniam Ramesh babu , S/o. Odelu, Age: 46 Years, Occ: Govt Employee, R/o. H.No. 2-4-525/6, Ramnagar, TNGOS, 4TH Class Union bhavan, Hanamkonda, Warangal.

**Opp.No. 4.** Sri. Mohammad Aamir, S/o. Yousuf, Age: 33 Years, Occ: Govt employee, R/o. H.No. 1-5-210,Jubliee Market, Kazipet,Hanamkonda.

**Opp.No. 5.** Smt. Domala Mounika D/o. Shankar, Age: 27 Years, Occ: Govt Employee, R/o: H.No: 1-8-248, Balasamudram, Hanamkonda,Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 558 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... **Disputant**
And
**Smt. Syed Shakila Rizwana & Others** ..... **Opponents**

To,
**Opp.No. 1.** Smt. Syed Shakeela Rizwana, W/o. Saleem, Age: 50 Years, R/o. H.No. 1-5-152, Juble Market, Kazipet, Hanamkonda

**Opp.No. 2.** Sri. Munigala Cheralu, S/o. Rajaiah, Age: 48 Years, Occ: Supplier in Hostel, NIT, Kazipet, Hanamkonda, R/o. H.No. 24-1-91, Gandhinagar, Darga, Kazipet, Hanamkonda.

**Opp.No. 3.** Sri. Akoju Rajendra prasad, S/o. Jagannadham, Age: 51 Years, Occ: Asst in LIC of India, Warangal, R/o. H.No. 1-1-1061, Siddarthanagar, Kazipet, Hanamkonda.

**Opp.No. 4.** Sri. Nalla Ashok, S/o. Mohan, Age: 30 Years, Occ: Business, R/o. H.No. 16-12-92, Labour Colony, TRT, Lazmipur, Warangal.

**Opp.No. 5.** Sri. Syed Aslam Azar Hussain, S/o. Saleem, R/o. H.No. 1-5-152, Juble Market, Kazipet, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 560 of 2024**

Between:
**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... **Disputant**
And
**Sri. THOTA BALA RAJU & Others** ..... **Opponents**

To,
**Opp.No. 2.** Sri. Sundaravenkata Praveen Kumar, S/o. Satyanarayana, Age: 48 Years, Occ: Govt Employee, R/o. H.No. 1-1-844/21st floor, Siddartha Nagar, Kazipet, Hanamkonda,Warangal.

**Opp.No. 4.** Sri. Narmeta Kiran kumar, S/o. Yadagiri, Age: 29 Years, Occ: Govt employee, R/o. H.No. 25-8-682/1,Shanthi nagar, Diesel colony, Kazipet, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**14-11-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని శనివారం రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిటీ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు తదితరులు దర్శించుకున్నారు. అనంతరం ప్రముఖులకు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదం అందచేశారు.

## సమగ్ర కులగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలి

బిసి కమిషన్‌కు నివేదించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మొట్ట మొదటి సారి చేపడుతున్న సమగ్ర బిసి జనగణన చట్టం ముందు నిలిచేవిధంగా ఉండాలని, ఆ దిశగా బిసి సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జనగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి తెలంగాణలో కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం చేసే ప్రయత్నాలకు బిసి సమాజం పక్షాన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ధన్యవాదాలు తెలుపుతూ 35 డిమాండులతో కూడిన తన నివేదికను బిసి కమిషన్‌కు అందించి శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బహిరంగ విచారణలో ప్రసంగించారు. సమగ్ర కులజనగణన జరపాలని ఆ జనగణన చట్టం ముందు నిలబడే విధంగా సమగ్రంగా ఉండాలని, కుల జనగణలో అతి ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని, బిసిల సామాజిక, ఆర్థిక స్థితిగతులను స్పష్టంగా లెక్క వేయాలని, స్త్రీ, పురుషుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి లెక్కలు తీయాలని, విద్యార్హతలు, వృత్తి, స్వంత ఇల్లు, ఆస్తులు, మంచినీటి సౌకర్యాలు, వంట గ్యాస్ తదితర సౌకర్యాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. సకల సామాజిక రంగాల్లో బిసిల జనాభా దామాషా ప్రకారం వాటా కేటాయించి వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం వరకు దేశానికి వెన్నుముకగా ఉన్న బిసి సమాజం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పారిశ్రామికీకరణ తదితర సామాజిక మార్పులు, పాలకుల విధానాల వల్ల కుల వృత్తులు ధ్వంసమై బ్రతుక లేక బలిదానాలు చేసుకుంటున్నారని, ప్రధాన వృత్తులు ధ్వంసమైన నేటి తరుణంలో కుల వృత్తులను ఆధునీకరించి ఆయా కులాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు.

## డీలక్స్ బస్సులో ప్రయాణించిన విజేతలకు లక్కీడిప్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఢిలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళల్లో ముగ్గురు విజేతల్ని ఎంపిక చేసి శనివారం డిపో మేనేజర్ ఎస్ స్వాతి లక్కిడిప్ అందజేశారు. మొదటి విజేతగా లావణ్య, రెండో విజేతగా గౌతమి, మూడో విజేతగా కార్తీక ఎంపికయ్యారు. వారికి డిన్నర్ సెట్లు లక్కిడిప్‌గా అందజేవారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలు లక్కిడిఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎం సమ్మయ్య, ఆఫీస్ సూపరిండెంట్ వై యాదమణిరావు, కంట్రోలర్ టిబిఎస్ రెడ్డి, ఎం ఉప్పలయ్య, బి బుచ్చయ్యతో పాటు మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

## మటన్ షాపు నిర్వాహకుడికి జరిమానా



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నిబంధనలకు విరుద్ధంగా శనివారం రోజు మాసం విక్రయించినందుకు వరంగల్‌లోని నర్సంపేట రోడ్డులో ఏ.1 మటన్ షాపు నిర్వాహకునికి జరిమానా విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్ ఆధ్వర్యంలో నగర పరిధిలోని నర్సంపేట రోడ్డులోని ఏ.1 మటన్ షాపు నిర్వాహకుడు నిబంధనలకు విరుద్ధంగా శనివారం రోజు మాసం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు ఆ షాపును తనిఖీ చేసి మటన్ షాపు యజమానికి రూ. 3000 జరిమానా విధించడం జరిగిందని, మాంసం దుకాణాదారులు విధిగా నిబంధనలు పాటించాలని, ఉల్లంగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చట్టం ప్రకారం ఆ దుకాణాలను మూసివేసే అధికారం బల్దియాకు ఉందని కావున దుకాణదారులు కార్పోరేషన్‌కు సహకరించాలని సీఎంహెచ్ఓ కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గోల్కొండ శ్రీను, జవాన్లు నాగరాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు 'బి గ్రేడ్' గుర్తింపు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు తెలంగాణ గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీకళాశాలకు న్యాక్ బి గ్రేడ్ ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రాధిక శనివారం తెలిపారు. బి గ్రేడ్ రావడం వలన కళాశాల మరింత అభివృద్ధి చెంది విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడుతున్నారు. గత నెలలో న్యాక్ పీర్ బృందం అక్టోబర్ 23, 24 తేదీలలో కళాశాలను పరిశీలించిందని వారు అందించిన నివేదికతో పాటు కళాశాలలో ఉత్తమమైన బోధన, పరిసరాల పరిశుభ్రత ఇతర అనుకూలతలను పరిగణలోకి తీసుకొని మన కళాశాలను బి గ్రేడ్‌ను ఇవ్వడం సంతోషకరమని అన్నారు. న్యాక్ బృందం కళాశాలలో అందుతున్న సదుపాయాలు బోధన పద్దతులు అవలంభిస్తున్న విధానాలను పరిశీలించింది. అదేవిధంగా విద్యా ప్రమాణాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించేందుకు నివేదికను సీల్డ్ కవర్లో బెంగుళూరులోని న్యాక్ ప్రాంతీయ కార్యాలయానికి పంపారని తెలిపారు. ఈ బృందం వారు విద్యార్థుల యొక్క నాణ్యత ప్రమాణాలు వారి యొక్క గ్రేడ్లు వారి యొక్క రిజల్ట్ యొక్క పర్సంటేజ్‌ని అదేవిధంగా కాలేజీ యొక్క రికార్డ్స్‌ను మెయింటెనెన్స్ యొక్క పద్దతులను కాలేజ్ వాతావరణానికి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

# కులగణనతో దేశానికే రోల్ మోడల్ తెలంగాణ

కాంగ్రెస్ జిల్లా సదస్సుల్లో ఎంపిలు చామల, కావ్య, ఎంఎల్‌ఎలు కడియం, యశస్విని,కొమ్మూరి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కులగణనతో దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలవనుందని వరంగల్ ఎంపి కడియం కావ్య, భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయం అంశాల జరగబోయే కులగణనపై కాంగ్రెస్ జిల్లా స్థాయి సదస్సు సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ పంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సదస్సుకు డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా చామల కిరన్‌కుమార్‌రెడ్డి, కడియం కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు కులగణన జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహియించాలని పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా డిమాండ్ చేసినా బిజెపి పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణలో నిర్వయించి దేశానికే రోల్‌మోడల్‌గా నిలవనున్నామన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలోనూ కులగణన జరగడం లేదన్నారు. 10ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడంలో అర్ధం లేదన్నారు. 10 ఏండ్ల బి ఆర్‌ఎస్ పాలన, 10నెలల కాంగ్రెస్ పాలన, ఎన్నికల మ్యానిఫెస్టోల గురించి చర్చిద్దామా అని అని చామల కి రణ్‌కుమార్ రెడ్డి సివాల్ విసిరారు. 10ఏండ్లతో దోచుకొ ని దాచుకున్నదంతా కక్కిస్తామనే భయంతోనే కెటిఆర్, హరీశ్‌రావులు గోడమీది పిల్లిలా అరుస్తున్నారని మండిపడ్డారు. 100సీట్లు వస్తాయని జబ్బలు సరుకుంటున్న బిఆర్‌ఎస్ నేతలకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో కూడా తెలియవని ఎద్దేవా చేశారు. కులగణనలో అధికారులకు ప్ర జ లుసహకరించేలాకాంగ్రెస్‌క్యాడర్‌పనిచేయాలని కోరారు.

**2014 నుంచి 2023 అఫిడవిట్‌లోని ఆస్తులకు సమాదానం చెప్పి పాదయాత్ర చేయ్ : కడియం శ్రీహరి**

2014, 2018,2023 అఫిడవిట్‌లలో పేర్కొన్న ఆస్తులు ఎలా పెరిగాయో సమాదానం చెప్పి కెటిఆర్ పాదయాత్ర చేయాలని స్టేషన్‌ఘనపూర్ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి సవాల్ విసిరారు. 2014 నుంచి 2023 వరకు పెద్దమొత్తంలో ఆస్తులు ఎలా పెరిగాయి బిడ్డా అంటు ప్రశ్నించారు. నీవు చెప్పిన సూత్రాలు తెలంగాణ యువత పాటిస్తే నీలాగే కోటీశ్వరులు అవుతారన్నారు. బిఆర్‌ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని బ్రస్టు పట్టించారని, వందల కోట్ల విల్లాలు, ఫాంహౌస్‌లు కట్టుకొని జల్సాలు చేస్తున్నారన్నారు. వందల కోట్ల ఆస్తులు పెంచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. అధికారంలో కోల్పొగానే ఆగమాగమై మాట్లాడుతున్నారన్నారు. సోషల్ మీడియా యూనివర్సిటినినే ఏర్పాటు చేసుకున్నారని, ఎక్స్‌లో పోస్టులకు కెటిఆర్, హరీష్‌రావులు పోటీ పడుతున్నారన్నారు.

**ఆర్థిక సమానత్వం-సమసమాజ స్థాపనకే కులగణన : కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి :** ఆర్థిక సమానత్వం, సమసమాజ స్థాపనకే కులగణన జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడా యాత్ర సందర్భంగా ప్రతి సభలో కులగణన గురించి చెప్పారన్నారు. పార్లమెంట్‌లో డి మాండ్ చేసినా బిజెపి పట్టించుకోవడం లేదన్నారు. గత 10 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ కుటుంబీకులు దోచుకొని దాచుకున్నది చాలక గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. పాలకుర్తి ఎంఎల్‌ఎ యశస్వినిరెడ్డి మా ట్లాడుతూ కులగణన ప్రభుత్వ కార్యక్రమంగానే కాకుం డా పార్టీ కార్యక్రమం లాగా నిర్వయించాలన్నారు. టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, కాంగ్రెస్ మెడికల్ అసోషియేన్ ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, స్టేషన్‌ఘనపూర్ చైర్మన్ జూలకంటి లావన్య శిరీష రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌చందర్‌రెడ్డి, గంగం నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కంచె రాములు, మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, కార్యనిర్వాహణ కార్యదర్శి మేడ శ్రీనివాస్, మాజీ జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సింగిల్‌విండో చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎఐటియుసిది త్యాగాల చరిత్ర

ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రమేష్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కార్మిక హక్కులను సాధించడంలో అనేకమంది ప్రాణ త్యాగాలను చేసిందని, త్యాగాల చరిత్ర గలది ఎఐటియుసి సంఘం అని భూపాలపల్లి ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ అన్నారు. శనివారం కెటికె 6ఇంక్లైన్‌లో ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ, కార్మికుల పక్షాన 105 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ కార్మికుల హక్కులే ధ్యేయంగా భావించి వాళ్ళ కష్టాలే మా ఎజెండ గా పోరాటాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ వర్కర్ల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, బ్రాంచ్ కమిటీ మెంబర్ మనోజ్ కుమార్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు గణేష్ రాం బాబు, సత్యనారాయణ, షిఫ్ట్ ఇన్చార్జులు హనుమంతు, కనక య్య,రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలవనున్న బిసి కులగణన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాహుల్ గాంధీ తీసుకున్న బిసి కుల గణన నిర్ణయం చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచిపోతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పిసిసి ఆదేశాల మేరకు బిసి కులగణన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుండి సమావేశాన్నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఈనెల 6 నుండి చేపట్టబోతున్న బిసి కులగణన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు చేపట్టారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో 30వ తేదీ వరకు చేపట్టబోతున్న బిసి కులగణన అన్ని కులాల వారిగా, వారి ఆర్థిక స్థితిగతులను తెలిపేలా ఉంటుందన్నారు. ఇట్టి బిసి కులగణనను చేపట్టే క్రమంలో ప్రతిపక్ష నాయకులు ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నాయని, గ్రామాలల్లో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిసి కులగణన చేపడతామని చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 6 నుండి 30 వరకు బిసి కులగణన చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆర్‌ఎన్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి, పిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్ సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ అన్ని మండల పార్టీ అధ్యక్షులు, అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

ఎమ్మెల్యే మామిడాల యస్విని రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** రైతులను మోసం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొరిపిరాల, మైలారం గ్రామంలోని భాగ్యలక్ష్మి, హరిచందన జిన్నింగ్ మిల్లులలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, తేమ శాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని, రైతులు తేమశాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర రూ.7,521 పొందాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కేంద్రం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపైన వివక్ష చూపుతోందని అన్నారు. అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిందని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని తెలిపారు. జగన్నాథపల్లి, గట్టికల్, సన్నూరు ఐకెపి, ఊకల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణా రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు విక్రమ్‌రెడ్డి, నంగునూరి అశోక్ కుమార్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, వల్లపు కుమార్,ఎల్లయ్య,మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లా రెడ్డి, మొరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద, గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్,జగన్నాథపల్లి గ్రామా పార్టీ అధ్యక్షులు హరిలాల్, సన్నూర్ గ్రామ అధ్యక్షులు తాండల యాకాయ్య, చిర్ర మల్లయ్య,మద్దెల వెంకన్న, రామ, శ్రీను, వివిధ గ్రామాల సి ఎ లు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్‌పై పిడి యాక్ట్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రౌడీ షీటర్‌పై వరంగల్ పోలీసు కమిషనర్ శనివారం పిడి యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ మధురనగర్ ప్రాంతానికి చెందిన గద్దం సంపత్‌పై సిపి అంబర్ కిషోర్ ఝా జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వులను మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం నిందితుడికి హుజురాబాద్ సబ్ జైల్లో అందచేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పిడి యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెంబరు 13న మరో నిందితుడితో కలిసి మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో అతి దారుణంగా కొట్టిన సంఘటనతోపాటు ఇంతెజార్ గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో అరెస్టు చేసి జైలుకు తరలించగా అలాగే గతంలో తాడ్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్య కేసు మరికొన్ని హత్యాయత్నం కేసుల్లో నిందితుడిగా జైలుకు వెళ్లిన అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని సిపి హెచ్చరించారు.

## సిపిఐ దామెర మండల కార్యదర్శి సాంబయ్య మృతి : సిపిఐ సంతాపం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అనారోగ్యం కారణం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో శనివారం సిపిఐ దామెర మండల కార్యదర్శి కామ్రేడ్ అంబి సాంబయ్య ఆకస్మికముగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తె లిపారు. అంబి సాంబయ్యకు విప్లవ జోహార్లు అర్పిస్తూ నివాళులు అ ర్పించారు. ఆయన మృతి సిపిఐకి తీరని లోటుఅని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి :కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. శనివారం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ జిల్లాలో వరికోతలు ప్రారంభం అయినందున నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, టార్పాలిన్స్, గోనె సంచులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైల్ మిల్లర్లు జీవో 27 ప్రకారం గ్యారెంటీ బాండ్ ఇవ్వాలన్నారు. గోడౌన్లు సన్నద్ధం చేసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు జరపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సివిల్ సప్లయ్, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులు భాస్కర్‌రెడ్డి మృతి తీరని లోటు

సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు యాళ్ల భాస్కర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. శనివారం మృతి చెందిన భాస్కర్ రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి పార్టీ జెండా కప్పి సిపిఐ నాయకులు ఘననివాళులు అర్పించారసు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి దాదాపు 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనే వారని అన్నారు/ రైతు సమస్యలపై, కూలీల కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలలో భాస్కర్ రెడ్డి ముందు ఉండేవారని, వారి మృతి సిపిఐ పార్టీకి ,ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటని ఆయన అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, రాజ్ కుమార్, గడ్డం రాజ్ నర్సు, ఆరెపల్లి చంద్రమౌళి, నిమ్మల మనోహర్, వేముల కుమారస్వామి, పెన్ రెడ్డి మోహన్ రెడ్డి, అంబాల స్వామి, గడ్డం సంజీవ్, మనోహర్రావు పాల్గొన్నారు.

## కులగణన రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం

వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** దేశ రాష్ట్ర చరిత్రలో ఒక నూతన అధ్యాయనం తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీలకు,ప్రాంతాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కుల గణన పక్రియ ముఖ్యమంత్రి, మంత్రుల నాయత్వములో జరగనున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ డిసిసి భవన్ లో ఎఐసిసి ఆదేశాలనుసరం, టిపిసిసి పిలుపు మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన జరిగిన కుల గణన సర్వే పై అవగాహన, విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సి బస్వారాజు సారయ్య,ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,కేఆర్ నాగరాజు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ తీసుకొని ఒక మహోన్నత కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవన, వైవిద్య అంశాలను సర్వే ద్వారా తీసుకుని అందరికీ లబ్ధి చేకురే విధంగా కార్యాచరణ ముందుకు సాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూ సంస్కరణ చట్టం, ఉపాధి హామీ చట్టం,ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ తీసుకు వచ్చి, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సామజిక,ఆర్థిక ప్రయోజనాలు సమాకుర్చాలానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గతపదేళ్లలో కుల గణన చేయలేక, కుటుంబ సర్వే నిర్వహించుకుని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని,గత పదేళ్లలో ఒక్క పరీక్ష నిర్వహించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పరీక్షలు నిర్వహిస్తే అగ్రవర్ణాలకు లబ్ది చేకూరుతుందని తప్పుడు ప్రచారం చేశారని అన్నారు.పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో 2021లో జరగాల్సిన కులగణన ఇంత వరకు నిర్వహించిలేదని, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒత్తిడి తో 2025లో కుల, జన గణన ఉంటుందని పలికారని, రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే పక్రియలో బిజెపి ప్రభుత్వం ముందుకు వెళ్లే పక్రియను కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రముక విశ్లేషకులు, బిసి కుల నాయకులు, పెద్దలు వారి సూచనలు సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కురపాటి వెంకట నారాయణ, కేయు ఈసి మెంబర్ పుల్లూరి సుధాకర్, తిరుణహరి శేషు ప్రజా ప్రతినిధులు,బీసీ సంఘాల అధ్యక్షులు,నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి :వెంకట్ రాములు



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** బిసిలకు 42శాతం అమలు చేయాలని బిసి హక్కుల రాష్ట్ర సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్ రాములు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదదునూరి రాజమౌళి కోరారు. శనివారం హనుమకొండకు విచ్చేసిన బిసి కమిషన్‌కు వారు వినతి పత్రం అందజేశారు. అలాగే హనుమకొండ కలెక్టరేట్లో బిసి కమిషన్ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పాల్గొని కలెక్టర్ ప్రావిణ్యకు డిమాండ్ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా వివక్షతకు అణచివేతకు వెనుకబాటు తనానికి గురవుతున్న బిసి తరగతులకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల్లో 42శాతం రాజకీయ అవకాశాలు కల్పించాలని, వెనుకబడిన కులాలని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కోరారు. జిఒ నెంబర్ 29 ని రద్దుచేసి బిసి ,ఎస్‌సి ఎస్‌టి నిరుద్యోగులకు న్యాయం చేయాలని, జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని, బిసి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ఎస్‌సి ఎస్‌టి తరహా అట్రాసిటీ చట్టాన్ని అమలు అమలు పరచాలని, చట్టసభలలో బిసి లకు 50 శాతం రిజర్వేషన్లు దేశ జనగణలో కుల గణనను కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు రాష్ట్రము నుండి ఒప్పిడిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4న పేటకు బిసి కమిషన్ బృందం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** 4న బిసి కమిషన్ బృందం సభ్యులు సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, సంచార జాతులు, సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణ ప్రముఖులు సమావేశంకు హాజరు కావాలని కోరారు. బిసి కమిషన్ చైర్మన్ అధ్యక్షతన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## డీలర్ల నియామకానికి దరఖాస్తులు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజా పంపిణి వ్యవస్థ కింద సుమారు 30 చౌకధరల దుకాణాలకు డీలర్ల నియామకానకిఇ ఆయా కేటగిరిల వాళ్లు ఈనెల 4 నుంచి 18 వరకు సంబంధిత మండల తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ కోరారు. దరఖాస్తు చేసుకునే వారు రూ.250 డిడి రెవెన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరు తీసి డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతపరిచి ఎ కేటగిరి కింద దరఖాస్తులు చేసుకున్నారో పేర్కొనాలన్నారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులు ఉంటాయన్నారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1:5 నిష్పత్తిలో నియమిస్తామన్నారు.

## కులగణన స్వాగతిస్తున్నాం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 6న చేపట్టనున్న కుల గణననుర స్వాగతిస్తున్నట్లు బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బొమ్మగాని ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని, అప్పటి నుండి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బిసిలను మోసం చేస్తూ కాలం వెల్లదిశాయన్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి తీసుకరావడంతో ఎట్టకేలకు జనాభ గణన చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జన గణనలో కుల గణన చేపట్టాలని, కుల గణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తిప్రకారం బడ్జెట్‌లో నిధులతో పాటు చట్టసభలో జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రకటించే నామినేటేడ్ పోస్టుల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, అన్ని రకాల కాంట్రాక్టులలో అవకాసం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు దంతాల రాంబాబు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను పాల్గొన్నారు.

## రుణమాఫీపై మాట్లాడే అర్హత బిఆర్‌ఎస్‌కు లేదు

### బిసి కులగణన, సమగ్ర కుటుంబ సర్వేలో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలి : ఎంఎల్‌ఏ బాలు నాయక్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బిఆర్‌ఎస్ పార్టీకి లేదని దేవరకొండ శాసనసభ్యుడు బాలు నాయక్ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయ సమీపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎంఎల్‌ఏ బాలు నాయక్ పాల్గొని మాట్లాడుతూ 10 ఏళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడని విమర్శించారు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఆలస్యమైన రైతులకు రుణమాఫీ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ జిల్లాలోని ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 531 గ్రామాలకు మంచినీరు అందించిందని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్లలో నల్లగొండ జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రెవ. డాక్టర్ మోజెస్ ఐజయ్య ఇక లేరు



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ప్రస్థానం ప్రారంభించి వేలాది మంది విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసి తన తుది శ్వాసవరకు దైవసేవలో క్రీస్తు బోధన చేస్తూ మండలంలోని గ్రామంలో సెంటినరీ బాప్టిస్టు చర్చి నిర్మించి సేవ చేస్తున్నా సీనియర్ పాస్టర్ రెవ. డాక్టర్ సి మోజెస్ ఐజయ్య కన్నుమూశారు. శనివారం ఆయన పార్థివదేహానికి జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఇరుగు సంసోన్, పాస్టర్ ఫెలోసిఫ్ గౌరవ సలహాదారులు రెవ. డాక్టర్ పి జాన్ మార్క్, చార్లెస్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జె డేవిడ్ రాజు, సూర్యాపేట పట్టణ పాస్టర్ ఫెలోసిప్ అధ్యక్షులు ఇంజమూరి గాబ్రియల్‌తో పాటు వందలాది మంది ప్రముఖ పాస్టర్లు, క్రైస్తవులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జలగం జెమ్స్, ధరావత్ లాకు నాయక్, ప్రశాంత్ కుమార్, గుగులోతు బాలాజీ నాయక్, కిష్టాఫర్, అబ్రహం పాల్గొన్నారు.

## అవుట్ పేషేంట్ సేవలు ప్రారంభం

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 మంది స్పెషలిస్ట్ డాక్టర్లచే అవుట్ పేషెంట్ సేవలు ప్రారంభం చేస్తున్నట్లు మండల ప్రజలు వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ శిల్పిని కోరారు. ఆమే శనివారం పిహెచ్‌సిలో వైద్య సేవలు ప్రారంభించి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతివారం 34 రోజులు స్పెషలిస్ట్ డాక్టర్లచే ఆరోగ్య పరిక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని, మండల ప్రజలు సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. శనివారం 80 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. డాక్టర్ విజయ్, సూపర్వైజర్ స్టాఫ్ ఇతర ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూసీనదిని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరందిస్తాం

### తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మూసీనదిని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్‌ఎస్ పాలనలో 7లక్షల కోట్ల అప్పులు చేసి మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేటకు మూసీ మురికి నీటిని ఇచ్చారని చెప్పిన ఆయన నేడు మూసీ ప్రక్షాళకు విరుద్ధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పది నెలల పాలనలో గతంలో బిఆర్‌ఎస్ పాలకులు చేసిన అప్పులకు వాయిదాలు, వడ్డీలు చెల్లిస్తూ సంక్షేమం, అభివృద్ధిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి అన్నదాతలకు ఇచ్చిన హామీలో భాగంగా రైతు రుణమాఫీ చేశారన్నారు. హైద్రాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేసేందుకు మూసీ ప్రక్షాళన, ఫోర్త్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటి, ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. హైద్రాబాద్ పరిశ్రమల మురిసినీటితో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు జల, వాయు, వాతావరణ కాలుష్యమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 1950లో మూసీ మంచినీటిని వినియోగించినట్లు నేడు మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తామన్నారు. ఇప్పటికైన బిఆర్‌ఎస్ నాయకులు మూసీ ప్రక్షాళనపై తమ స్పష్టమైన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న మూసీ ప్రక్షాళనకు మద్దతుగా వారం రోజుల్లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, ఎం డి షఫిఉల్లా, సీనియర్ నాయకులు డాక్టర్ రాం మూర్తి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, వ ల్దాస్ దేవేందర్, ఫారుక్, పిల్లల రమేష్ నాయు డు, యాట ఉపేందర్, ధర్మా నాయక్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ సకాలంలో చెల్లించాలి : కలెక్టర్



**ప్రజాపక్షం /నల్లగొండ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వానా కాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో, అలాగే కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో, జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం 2024 /25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నిటిపై ఇదివరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంతవరకు 202425 ధాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో,సిఎంఆర్ పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ ఇవ్వాలన్నారు. ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌లు రైస్ మిల్లర్ల తరపున మాట్లాడుతూ సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫోర్టు బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ ,ఎల్ డి ఎం శ్రామిక్ ,నల్లగొండ ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయం

### తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్




**ప్రజాపక్షం/తుంగుతుర్తి:** తాను వసతి గృహంలో నివాసం ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎమ్మెల్యేనయ్యాయని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ చెప్పారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయమన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక గురుకుల బాలికల పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు మెస్, డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడాన్ని హర్షిస్తూ ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో పేద విద్యార్థులందరికి అసలైన దీపావళి వచ్చిందన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ గురుకుల హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులకు ఈ చార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. విద్యార్థుల బాధతలు గుర్తెరిగిన సిఎం రేవంత్ రెడ్డి వారి భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పాటుపడుతున్నారని చెప్పారు. పేదింటి పిల్లలు కడుపునిండ భోజనం అందించాలన్న ఉద్దేశ్యంతో 40శాతం చార్జీలు పెంచినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తహసీల్దార్ దయానందన్, ఎంపిడిఓ శేషు కుమార్, ఎంఇఓ బోయిని లింగయ్య, ప్రిన్సిపల్ సంధ్యారాణి, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ పాల్గొన్నారు.

## పలు హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల స్పెషల్ డ్రైవ్



**ప్రజాపక్షం/యాదాద్రి :** భువనగిరి జిల్లా గౌరవ కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ హనుమంతరావు ఆదేశానుసారం భువనగిరి పట్టణంలోని పలు హోటల్స్ పై మున్సిపల్ కమిషనర్ రామాంజనేయ రెడ్డి , సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పరిశుభ్రత , నియమాలు పాటించని హోటల్సు పై అప్పటికప్పుడు రూ.30000 జరిమానా విధించి నోటీసులు జారీ చేశారు. హోటల్స్ వంటగదిని, స్టోర్ రూమ్, భోజనశాలలను కూడా పరిశీలించారు. కుళ్లిపోయిన ఆహార పదార్థాలను, కూరగాయలను, గమనించి అప్పటికప్పుడు చెత్త బుట్టలో వేయించారు. తాజా కూరగాయలను, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ గుర్తింపు పొందిన నూనె, పప్పులు, పిండి, మొదలగు పదార్థాలను ఎక్స్‌పైరి కాకముందే వాడాలని, తయారుచేసిన ఆహార పదార్థాలు ఈగలు, దోమలు, బొద్దింకలు పడకుండా శుభ్రంగా ఉంచాలని, నిల్వ ఉంచిన, కుళ్ళిన, ఆహార పదార్థాలను వాడకూడదని, తాజ ఆహార పదార్థాలని ప్రజలకు అందించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలని అతిక్రమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇకపై నుంచి ఆకస్మిక దాడులు జరుగుతూనే ఉంటాయని ఆహార పదార్థాల విక్రయదారులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఆహార పదార్థాలను కల్తీ చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడకూడదని తెలిపారు. ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా, శుభ్రంగాను ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

## కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం, సానిటేషన్ వసతులను పరిశీలించి వసతి పై స్పెషల్ ఆఫీసర్‌కు తగు సూచనలను చేశారు. పాఠశాల మెడిసిన్ సంబంధించి పాఠశాలలో పని చేసే నర్స్‌కి కస్తురిబా గాంధీ బాలికల విద్యాలయ ఎస్‌ఓ నుండి మేమో జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు స్టడీ అవర్స్ పెంచాలని సూచించారు. అమ్మ అధర్య పాఠశాల కమిటీ చేయించే పనులను పరిశీలించారు. అనంతరం వలిగొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సంబంధించి పనితీరు సంబంధించిన ప్రజా పాలన ధరఖాస్తు పరిశీలించారు. సమగ్ర ఇంటి సర్వే పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో డి.జితేందర్, మండల పంచాయతీ అధికారి కేధారీశ్వర్, ఎంఈఓ భాస్కర్, మాస్టర్ ట్రైనర్ అలకుంట శ్రీనివాస్, మండల సిబ్బందిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు.



## కానరాని సిసిఐ కొనుగోలు కేంద్రాలు

### అడ్డికి పావుసేరుకు దళారులకు అమ్ముకుంటున్న రైతులు

### అదునుగా చేసుకుని దోపిడీ



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ఆరుగాలం శ్రమించి ఒక పక్క అనావృష్టి మరో పక్క అతివృష్టి తట్టుకొని పత్తిని పండించిన రైతులు ఆగమవుతున్నారు. పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేస్తామని గత కొద్ది రోజులుగా చెప్పున్న మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఇక చేసేది ఏమీ లేక ఇంట్లో పత్తిని నిల్వ ఉంచుకోలేక రైతులు దళారులను ఆశ్రయించి అమ్ముకుంటున్నారు. దళారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరగా తుకాల్లో మోసాలు, తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ దోచుకుంటున్న పరిస్థితి.

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఈ ఏడాది 75వేల 425 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. సాగు చేసిన నాటి నుండి మొదలు కొని పత్తి చేతికి అందిన వరకు రైతులు దానిని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు. ఒక పక్క అనావృష్టి, మరో పక్క అతివృష్టితో పంట దిగుబడి సగానికి సగం తగ్గిన పరిస్థితి. ఎకరాకు పత్తి దిగుబడి 5 నుండి 6 క్వింటాలకు మించి దిగుబడి రావడం లేదు. ఎకరాకు రూ. 30వేల వరకు ఖర్చు చేసి పంటను సాగు చేస్తే పెట్టుబడి కూడా పూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతులు పత్తిని రెండు సార్లు తీసిన ఇంట్లో నిల్వ ఉంచారు. గత నెల రోజుల క్రితమే జిల్లా అధికార యంత్రాంగం పత్తి కొనుగోళ్ళ కోసం జిల్లాలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దళారులను ఆశ్రయించి పంటను అమ్ముకొని నష్టపోవద్దని సూచనలు చేశారు. కానీ నేటికి జిల్లాలో ఎక్కడ కూడా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. జిల్లాలో ప్రభుత్వం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ వస్తుంది. కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.7521లు ప్రకటించింది. కానీ ఈ ధర ఎక్కడ కూడా రైతుకు రావడం లేదు.

సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో రైతులు తాము పండించిన పత్తిని దళారులకు అడ్డికి పావుసేరులా అమ్ముకుంటున్నారు. తీసిన పత్తిని ఇంట్లో నిల్వ చేయలేక చేతిలో చిల్లి గవ్వలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. ఇదే అదునుగా చేసుకున్న దళారులు రైతుల అమయకత్వాన్ని ఆసరగా చేసుకోని క్వింటాకు రూ. 6300 నుండి రూ. 7వేల లోపే కొనుగోలు చేస్తున్నారు. దీంతో క్వింటాకు రూ. 500 నుండి 1300ల వరకు నష్టపోతున్నారు. ఇదీలా ఉంటే తుకాల్లో కూడా మోసాలకు పాల్పడుతూ రైతులను క్వింటాకు 5 నుండి 10కేజీలు నొక్కుతున్నారు.




## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

### 30 మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం

**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్డు వద్ద శనివారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సును ఆర్టీసీ బస్సు వెనుకనుండి ఢీకొనడంతో సుమారు 30 మందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్ నుండి రాజమండ్రి, గోకవరంకు ప్రయాణికులతో వెళ్తున్న మహి ట్రావెల్స్ బస్సు కోదాడ సమీపంలోకి రాగానే ప్రయాణికులు వాష్‌రూమ్‌కి వెళ్తానంటే రోడ్డు పక్కన ఆపదంతో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ సూపర్ లక్జర్ బస్సువేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన 25 మందిని కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఆరుగురిని పలు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోంస విజయవాడకు తరలించారు. ప్రమాదానికి కార ణం ఆగి ఉన్న బస్సు ఒక్కసారిగా రోడ్డుమీదకు రావడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వరరావు, కె.మణి, దానియేలు పరిస్థితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. శనివారం తెల్లవారుజామున రెండు బస్సులు ఢీకొట్టుకోవడంతో రోడ్డుపై భారీగా రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న కోదాడ పట్టణ పోలీసులు హుటా హుటిన అక్కడకు చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాల, పలు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి ట్రాఫిక్ నియంత్రణ చేశారు.

## ఏఐఎస్‌ఎఫ్ పోరాట ఫలితమే మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంపు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గత 14 ఏళ్లగా అర్థా ఆకలితో అలమటిస్తూ అరకొర సౌకర్యాలతో కాలం వెళ్లదీస్తున్న వసతి గృహాల విద్యార్థులకు ఏఐఎస్‌ఎఫ్ పోరాటం ఫలితంగానే మెస్ ఫాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ తెలిపారు. శనివారం భువనగిరిలో జరిగిన ఏఐఎస్‌ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3 నుంచి 7వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూ. 950 నుంచి రూ.1330, 8 నుంచి 10 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూ.1100నుంచి రూ.1540, ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు విద్యార్థిని విద్యార్థులకు రూ.1500 నుంచి రూ.2100 వరకు దీనితోపాటు కాస్మోటిక్ చార్జీలు 3,నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 55 నుండి 175 వరకు 8,నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.75 నుండి రూ.275 వరకు 3,నుంచి 7 తరగతి విద్యార్థులకు రూ.62 నుండి రూ.150 వరకు 8,నుండి 10 వరకు 62 నుండి రూ.200 వరకు పెంపుదల చేయడం జరిగిందని ఇది ఏఐఎస్‌ఎఫ్ పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు వసతి గృహాల భవనాలకు మరమ్మతులు చేయించి కిటికీలు తలుపులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుట్టునున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్, ఉపాధ్యక్షులు సూరారం జానీ, సుమన్ భను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల మూసివేత సరికాదు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సర్వే పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేకు కేటాయించి మధ్యాహ్నం తరువాత సెలవు ప్రకటించడం సరైంది కాదని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు. శనివారం సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం సర్వేల పేరుతో నిర్వీర్యం చేయడం సరైంది కాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మధ్యాహ్న సమయంలో ఎవ్వరు ఉండరని సర్వేకు ఆ సమయం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి బివి రావ్, ఎం దశరథ రామారావు, పి వెంకటేశ్వర్లు, కె యోగానంద్, కె వేణు, రమణ, సిద్దిక్ పాషా, ప్రభాకర్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



# అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే సర్వే ప్రక్రియ

### బిఆర్ఎస్‌లో బిసిలకు పదవుల విషయంలో చోటేదీ?

### కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారు?

### మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** బిఆర్ఎస్ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభా ప్రతిపక్ష నేత అంతా కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులే ఉన్నారని, అదులో ఒక పదవి బిసిలకు ఇవ్వాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు, జిల్లా కాంగ్రెస్ నేతలు కులగణన చేసే ఎన్‌రోల్‌మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాల్సిన అంశాలపై కార్యకర్తలకు వివరించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కులగణన చేసి బిసి రిజర్వేషన్ల సంఖ్య పెంచుతామని చెప్పడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణ మాఫీ ఐదు సంవత్సరాలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రూ.2 లక్షల రుణ మాఫీ చేశామని చెప్పారు. రైతు రుణమాఫీ చేశామని గ్రామాల్లో రచ్చబండ దగ్గర చెప్పాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని పేదలకు 3500 ఇల్లు ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి నేతలను గ్రామాల్లో గట్టిగా నిలదీయాలని సూచించారు. బిఆర్ఎస్, బిజెపి నేతలు కాంగ్రెస్‌పై దాడిచేస్తే మూకుమ్మడిగా కలిసి ఎదురుదాడి చేయాలన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న బిజెపి నేతలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తెలంగాణకు, కరీంనగర్ జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్, హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జిలు పురుమల్ల శ్రీనివాస్, ఒడితల ప్రణవ్‌బాబు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజ్, నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, వైద్యుల అంజన్‌కుమార్, ఆకారపు భాస్కర్‌రెడ్డి, కర్ర రాజశేఖర్ తదితరులున్నారు.

## 'సర్వే'లో అంగన్‌వాడీలకూ ప్రాధాన్యత ఇవ్వండి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కార్యక్రమాన్ని సర్వే చేయడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చి మార్పు చేయడం ఆందోళనకరమని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటియుసి) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సమ్మయ్య అన్నారు. కులగణన విషయంలో ఎవరితో విధులు నిర్వర్తించే విధంగా నిర్దిష్టంగా ఆలోచన చేయకుండా రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లను శిక్షణ ఇచ్చి, మెటీరియల్ ఇచ్చి. పది వేల వేతనం ఇస్తామని ఆదేశాలు జారీ చేసి సంతకాలు తీసుకున్న ప్రభుత్వం తిరిగి ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మాత్రమే చేస్తారని నిర్ణయాన్ని మార్చుకోవడం సరికాదన్నారు. వారి మనోభావాలు పూర్తిగా దెబ్బతీసే విధంగా వ్యవహరించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లను ఉపయోగించుకుని కులగణన సర్వేకు అంగన్‌వాడీ టీచర్లను కాదనడం సరికాదని, ప్రభుత్వం పునరాలోచన చేసి అంగన్‌వాడీ టీచర్లందరినీ కులగణన సర్వేలో విధులు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కులగణన సర్వేకు సహకరించాలని కోరితే వారికి పదివేల వేతనం చెల్లించాలని కోరారు.

## మద్దతు ధర లభ్యం



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని లక్ష్మిదేవిపల్లి, రేచపల్లి, లచ్చనాయక్ తండా, రంగపేట, పెంబట్ల కోనపూర్ గ్రామాలలో శనివారం ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడివో చౌడారపు గంగాధర్. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాన్ని అమ్మి, మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు గ్రామ సమైక్య సభ్యులు చేయాలన్నారు. ఏపిఎం రాజయ్య, మాజీ ఎంపిపి కోల జమున శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, వివోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను కలిసిన ఎఇలు

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పంచాయతీ రాజ్ శాఖలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈలు కళ్యాణ్, విశ్వేందర్ రావు, డిఈ మిలియన్‌తో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/కొహెడః** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు కొహెడ ఎస్సై అభిలాష్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కొహెడ మండలం తంగళ్ళపల్లి శివారు వాగు నుంచి ఇసుక ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తీసుకెళ్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన కమిషనర్



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను శనివారం ధర్మపురి పురపాలక సంఘం కమిషనర్ కె. శ్రీనివాస్ కలుసుకున్నారు. ధర్మపురి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించగా కలెక్టర్ సత్యప్రసాద్‌ను, అదనపు కలెక్టర్ గౌతం రెడ్డిలను కలిసి పూలమొక్కను అందించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ ఉన్నారు.

## తడిసిన ధాన్యానికీ మద్దతు ధర



**ప్రజాపక్షం/దుబ్బాక:** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం గడుస్తున్న ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాల మూలంగా ధాన్యం పూర్తిగా తడిసి పోయిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షాల మూలంగా తడిసిన ధాన్యాన్నిఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ధాన్యంనుకొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో మాట్లాడి దుబ్బాక రైతుల ధీన పరిస్థితి వివరించారు. రైస్ మిల్లర్లతో మాట్లాడి కొనుగోలు ప్రారంభం అయ్యేలా చేస్తామని కలెక్టర్ ఎమ్మెల్యేకు చెప్పారు. దుబ్బాక, అక్బర్‌పేటభూంపల్లి మండలంలో ఐకెపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు.

## బిసి సమగ్ర కులగణన పారదర్శకంగా చేపట్టాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి కులగణన ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రం సమర్పించారు. బిసి రిజర్వేషన్లు లేకపోవడంతో ఉన్న రిజర్వేషన్లు కాస్తా గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 శాతం ఉన్న రిజర్వేషన్లను 18 శాతం కుదించి ఎన్నికలు జరిపారని, బిసిలు వివిధ నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో నష్టపోయారని తెలిపారు. ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచులు కావాల్సిన వివిధ బిసి సామాజిక వర్గాలకు చెందిన బిసిలు రిజర్వేషన్లు తక్కువగా ఉండడం వల్ల పదవులను అలంకరించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేవారు. ఇప్పటికీ దేశంలో 2600 పైచిలుకు బిసి కులాలు ఉంటే కేవలం పార్లమెంటు, అసెంబ్లీలో అడుగుపెట్టిన కులాలు 160 కులాలు మాత్రమే ఉన్నాయని, ఈ లెక్కన చూస్తే అడుగుపెట్టని కులాలు చాలా వరకు ఉన్నాయన్నారు. రాజ్యాంగబద్ధంగా బిసిలకు రిజర్వేషన్ లేకపోవడం వల్ల 60 శాతం ఉన్న బిసిలను చట్టసభలలో 15 శాతానికి పాలకపార్టీలు పరిమితం చేశాయన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచడం వల్ల వెనుకబడిన కులాల వారికి సర్పంచులుగా, ఎంపిపిలుగా పదవులను అలంకరించే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ దిశగా సమగ్ర కుల గణన చేపట్టి బిసి కులాల అభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాలని బిసి కమిషన్ చైర్మన్‌ను కోరారు. బిసి సంఘం నాయకులు, తదితరులున్నారు.

# ధాన్యం రవాణాకు వాహనాలు సిద్ధం

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అవసరమైన వాహనాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం రవాణాపై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసిఅధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం రవాణా కోసం అవసరమైన మేర వాహనాలను సమకూర్చాలని ఏజెన్సీలను ఆదేశించారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వాహనాల సరఫరాకు ఇబ్బందులు ఉంటే ఇప్పుడే టెండర్లు రద్దు చేసుకోవాలని,టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవసరమైన వాహనాలు ఎప్పటికప్పుడు సరఫరా చేస్తూ ధాన్యం రవాణా జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మంథనిలో బిజీబిజీగా..

**పెద్దపల్లి ప్రతినిధిః** జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని శ్రీరామ్ నగర్ 4 వ వార్డు లో ఇంటింటి సర్వే సన్నద్ధత, వ్యవసాయం మార్కెట్ యార్డు, ఎం.సి. హెచ్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలని, వేరే బృందాలు సర్వే చేయాల్సి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఒక ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం ఎక్కడ నష్టపోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్ వివరాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా అవసరమైన మేర మందులను ఎప్పటికప్పుడు పంపాలని సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను పరిశీలించారు. జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు.ఆసుపత్రిలో చేపట్టిన రిన్నోవేషన్ పనుల పురోగతి తనిఖీ చేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** సమ్మర్2024 లో ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్, బెంగుళూరు వారు నిర్వహించిన ఒలంపియడ్ ఎగ్జామ్‌లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు పెద్ది సాయి తేజ 48 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, చాట్ల శ్రీమాన్ 62 వ ఇంటర్నేషనల్‌ర్యాంక్, మొహమ్మద్ రెహాన్ 62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్ మరియు 8వ తరగతి విద్యార్థిని ఉట్నూర్ చక్రిక ఇంటర్నేషనల్ 83 వ ర్యాంకులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారిణి జి. మాధవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒలింపియాడ్ పరీక్షలను రాయడం వల్ల నేటి పోటీ పరీక్షల విధానం, ప్రశ్నలు అడిగే పద్ధతి తదితర భవిష్యత్ కి ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పోటీ పరీక్షలు రాసిన అనుభవం ఎక్కువగా లేకపోయినా, ఒలింపియాడ్ ఎగ్జామ్ ని చాలా బాగా రాసి, ఇంటర్నేషనల్ స్థాయి ర్యాంకులు సాధించడం అనేది గొప్ప విషయం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గాయత్రి విద్యాసంస్థల యా జమాన్యాన్ని, మెడల్స్, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి వారి కి సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్ పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా, ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడం వల్లనే ఈ రోజు తమ పాఠశాల పిల్లలు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. సర్వ శిక్షా అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పి. ఎం. షేక్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

# 'కరీంనగర్'లో 340 కొనుగోలు కేంద్రాలు

### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారుఈ సంధర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి సమాధానమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 27పై రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్‌మిల్లర్లు అండర్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామన్నారు. జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 340 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని , రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 303 కేంద్రాలకు రైతులు సుమారు 22600 క్వింటాల్ల పంటను తీసుకువచ్చారని తెలిపారు. 28 కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాలో మొదట చిగురుమామిడి మండలంలో మూడు, రేణిగుంటలో ఒక కేంద్రం ప్రారంభించామన్నారు. ఎప్పటికప్పుడు మండల స్పెషల్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. జిల్లాలో 153 మిల్లులు ఉండగా పంట తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పుకొచ్చారు. మిల్లర్ల నుంచి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. సివిల్ సప్లైస్ డిఎం రజనీకాంత్, డిఎస్‌వో నర్సింగరావు, డిసివో రామానుజచారి తదితరులున్నారు.

## బిసి కులగణనకు సహకారం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన బిసి కులగణన సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిద్దిపేట ఇంచార్జి పూజల హరికృష్ణ,దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో కలసి ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగణనలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వార్డు అధికారులో కలసి సర్వే పాల్గొనాలని సూచించారు. బిసి కులగణ సర్వే ద్వారా బిసిలు అందరికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటి పథకాలను అమలు చేశారన్నారు. కులగణన సర్వే ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. బిసి కులాలపై వారిక కులవృత్తులు ప్రస్తుత అర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎదుర్కోంటున్న ఇబ్బందులను తదితర అంశాలను సర్వేద్వారా తెలుస్తుందన్నారు. గతంలో బిసి కులగణకు ఏన్నో కమిషన్లు వేసిన ఫలితం శున్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచించి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రంథాలయసంస్థ చైర్మన్ లింగమూర్తి, చిట్టి దేవేందర్‌రెడ్డి,అత్తుఇమామ్, జి.శ్రీనివాస్, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, సూర్యవర్మ, దేవులపల్లి యాదగిరి, మహేందర్, బుచ్చిరెడ్డి, ఎల్లం, గయాసొద్దీన్ పాల్గొన్నారు.

## తప్పుల్లేకుండా వివరాల సేకరణ

**ప్రజాపక్షం /కోనరావుపేట :** హౌస్ లిస్టింగ్ సర్వేలో ప్రతి కుటుంబం వివరాలు తప్పులు లేకుండా సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్, ధర్మారం, గ్రామాలలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలోని దాదాపు పది ఇండ్లలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా 1 నవంబర్ 2024 నుండి 3 నవంబర్ 2024 తేది వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఇక్కడ ఎస్డిసి రాధాభాయ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యం : బిఎన్ రావు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** దేశంలో పేదరికంతో నిరుద్యోగ సమస్య తీవ్రంగా మారిందని, ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బిఎన్‌రావు అన్నారు. కరంనగర్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో మానవ వనరులున్నాయని తెలిపారు.కానీఅభివృద్ధి మాత్రం లేదన్నారు. అందుకు కారణం సరైన విధంగా విధ్యావ్యవస్థ లేకపోవడం, స్కిల్ డెవలప్‌మెంట్‌ను ప్రోత్సహించకపోవడమే కారణమని తెలిపారు. ప్రభుత్వ రంగంలో వేల్లో ఉద్యోగాలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యంచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి రంగాలలో ఉద్యోగాలు అనేకం ఉన్నాయని చెబుతున్నప్పటికీ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో శ్రద్ధ చూ పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్సీగా నిలబడేందుకు ము ఖ్య కారణం పెద్దల సభలో తనవంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు బలంగా తనపై నమ్మకం ఉంచారని తెలిపారు. అనంతరంఐఎంఏరాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ పి.కిషన్, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా డాక్టర్‌లలో బిఎన్‌రావు ఎమ్మెల్సీగా బరిలో నిలవడం అభినందనీయమన్నారు. మేనిఫెస్టో ఆవిష్కరించారు.

# టపాకాయల దుకాణాల వద్ద అక్రమ వసూళ్లు!

### నిబంధనలు పాటించని వారిని మందలించని వైనం

### యూనిఫారంలోనే షాపుల వద్ద క్రాకర్స్ వసూలు చేసిన అధికారి

### 'ప్రజాపక్షం' కెమెరాకి చిక్కిన దృశ్యాలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ః** ప్రభుత్వ ఆదేశానుసారం నియమ నిబంధనలు పాటించని వారిని శిక్షించడం మనం తరచూ చూస్తూనే ఉంటాం..కానీ ఇక్కడ ఓ అధికారి ప్రవర్తన దానికి విరుద్ధంగా ఉంది. తనకు కావలసింది దక్కితే చాలు నియమ నిబంధనలతో తనకేం పని అన్నట్టుగా ఉంది అగ్నిమాపక అధికారి తీరు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు దీపావళి సంబరాల్లో ఉంటేఅధికారి మాత్రం వసూలు ఆనందంలో మునిగి తేలుతున్నారు.పొట్టకూటి కోసం నాలుగు రూపాయలు సంపాదించుకుందామని పలువురు టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే వాటిపై వారు సంపాదించేది పోను కొందరు అధికారులకు ఆమ్యామ్యాలు అందించడమే సరిపోతుంది. గురువారం సాయంత్రం సుల్తానాబాద్‌లో టపాకాయల దుకాణాల సముదాయాన్ని ఓ అధికారి సందర్శించారు. అక్కడున్న జనం టపాకాయలు కొనడానికి అధికారి వచ్చినట్టుగా మొదట భావిం చారు. అక్కడ అధికారి ప్రవర్తించిన తీరు జనాలను ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. నేరుగా యూనిఫారంలో స్వయంగా టపాకాయలు వసూలు చేశారు. అక్కడున్న ప్రజాపక్షం ప్రతినిధి కెమెరాకు దృశ్యాలు చిక్కాయి. అంతేకాకుండా నిబంధనలను పాటించని దుకాణానికి జరిమానాలు విధించాల్సింది పోయి కనీసం మందలించడం కూడా చేయలేదు. ప్రతి దుకాణం వద్ద అక్రమంగా దుకాణానికి కొంత చొప్పున సదరు అగ్నిమాపక శాఖ అధికారులు వసూలు చేసినట్టు అక్కడున్న జనాలు గుసగుసలాడుకుంటున్నారు. పై విషయంపై అధికారి వివరణ కోరగా తన సిబ్బంది కొరకు తానే వసూలు చేసినట్టు ఒప్పుకోవడం కొసమెరుపు. దీనిపై అగ్నిమాపక ఉన్నత అధికారులను ఫోన్‌లో వివరణ కోరగా అక్రమాలకు పాల్పడిన అధి కారిపై విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. 25 కోట్ల సీఆర్ఐ ఎఫ్ నిధులతో చొప్పదండి నియోజకవర్గం జగిత్యాల జిల్లాలోని మల్యాల ఎక్స్ రోడ్డు నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, చొప్పదండి ఎంఎల్‌ఏ మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ లతో కలిసి భూమి పూజ చేశారు.బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలని ప్రధాని నరేంద్ర మోడీ పలు రకాల పథకాలతో నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో దానిలో భాగంగా డబుల్ బెడ్రూం నిర్మాణ పనులకు నిధులు మంజూర్ చేయడం జరిగిందని సంజయ్ వివరించారు. మల్యాల ఎక్స్ రోడ్డు వద్ద వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలానికి వెళ్లే డబుల్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. చొప్పదండి ఎంఎల్‌ఏ సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు.జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, మాజీ ఎంఎల్‌ఏలు సుద్దాల దేవయ్య, బొడిగే శోభ, ఆర్డీవో మధుసూధన్, ఎంఆర్‌వో, ఎంపిడివో ఉన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన వైస్ చాన్సలర్ రాజిరెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్: సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన డాక్టర్ దండ రాజిరెడ్డి శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యాన రంగ అభివృద్ధికి కృషి చేస్తామని, రైతులను ఆ దిశగా ప్రోత్సహించి ఆర్థికంగా ముందుంచేందుకు తమ వంతు ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి స్పష్టం చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/కడెం: మండలంలోని ఐకేపి కార్యాలయంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హాజరై మండలంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 37 చెక్కులని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, రమేష్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,తక్కల సత్యనారాయణ నాయకులు ముస్కు రాజు,శంకర్ బొడ్డు గంగన్న, భూషణం, కోల శ్రీను, దుర్గం రాజేష్, చెన్ను మల్లేష్‌యాదవ్, వెంకటేషం, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో వెల్లి విరిసిన ఆనందం..



ప్రజాపక్షం/నేరడిగొండ: డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు పట్ల నేరడిగొండ మండలంలోని బుగ్గారంలో ట్రైబర్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫోటోలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చీర్జీల పెంపుపై విద్యార్థులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యార్థుల శ్రేయస్సు కోరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎంతో ఉదారంగా చార్జీలు పెంచిందని విద్యార్థుల భవిష్యత్తుకు ఏ లోటు రాకుండా ఈ చార్జీలు ఉపయోగపడతాయని వెల్లి విరిసిన ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు థాంక్యూ సిఎం అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్లతో పోలీసు దోస్తీ



ప్రజాపక్షం/పటాన్‌చెరు: గంజాయి స్మగ్లర్స్‌తో సంబందాలు నెరుపుతున్న మల్టీ జోన్ 2 జోన్ ఐజి ఏ సత్యనారాయణ ఇద్దరు ఎస్.ఐలు ఒక హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసారు. పటాన్ చెరు పిఎస్‌లో ఎస్ఐ అంటారియా విఆర్‌లో ఉన్న ఎస్ఐ వినయ్ కుమార్ సిసిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్ మారుతి నాయక్ ఏఆర్ కానిస్టేబుల్ మధులను సస్పెండ్ చేశారు . ఈ ఏడాది మే లో మనూరు మండలం ననత్పూర్‌లో ఓ వాహనాన్ని అడ్డుకొని 120 కిల్లోల గంజాయి ని తమ వాహనంలోకి తీసుకొని ఆ వాహనం తో సహా నేరస్థుడిని వదిలేసిన ఎస్. ఐ అంటారియా ,హెడ్ కానిస్టేబుల్ మారుతి నాయక్, కానిస్టేబుల్ మధు అదే విధంగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా ను నిజామాబాద్‌లోని వర్ని దగ్గర అడ్డుకొని అక్కడి నుండి వారిని నారాయణఖేడ్, తీసుకొని వచ్చి 400 ప్యాకెట్ల గంజాయి ను తీసుకొని వాహనం తో సహా నేరస్థుడిని పోలీసులు విదిలివేశారు . గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నేరుస్తులైన మల్లు గొండ , మల్లేష్ నాయఖ్ ,లకాస్ పట్టుకొని విచారించిన పోలీసులు పట్టుబడిన గంజాయి నేరస్తులను విచారించగా బయట పడిన పోలీసుల వ్యవహారం పోలీసు శాఖ నార్కోటిక్ బ్యూరోలు ప్రతిష్టాత్మకంగా గంజాయి స్మగ్లర్స్ పై ఉక్కు పాదం మోపడం వల్ల సత్ఫలితాలు వస్తున్న తరుణంలో ఒక్కరిద్దరు చేసి ఇటువంటి పనుల వలన పోలీస్ శాఖ ప్రతిష్ట కు భంగం కలుగుతుందన్న ఐజి సత్యనారాయణ సంబందిత పోలీసులపై ఎన్టీపిఎస్ యాక్ట్ కేసు నమోదుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలిస్తామన్న ఐజి తెలిపారు.

## తడిసిన వరి ధాన్యం పరిశీలన



ప్రజాపక్షం/నిజాంసాగర్: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశానుసారం మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యం కుప్పలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని గున్కుల్, కొమలంచ గ్రామాలలో తడిసిన వరి ధాన్యం రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మహ్మద్‌నగర్ మండలవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను త్వరితగతిన ప్రారంభిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఖాలెక్, కిష్టయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కాశీరాం, సిద్దిరాం రమేష్, కార్యకర్తలు తదితరులున్నారు.

## పారదర్శకంగా ఇంటింటి సర్వే



ప్రజాపక్షం/జైపూర్: ఇంటింటి సర్వే జాబిత పారదర్శకంగా వుండాలని, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. శనివారం జైపూర్ మండలంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోతిలాల్ పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఈబి బ్లాక్ వారిగా స్టిక్కరింగ్ తో పాటు ఇండ్ల జాబితా కోసం తయారు చేసిన పట్టిక వివరాలను ఎంపిఓ శ్రీపతి బాపూరావు అదనపు కలెక్టర్ మోతీలాకు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ సంబంధిత ప్రొఫార్మాలో కుటుంబాల వివరాలు సహావివరంగా సేకరించి, ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా సర్వే జాబితాను సమర్థవంతంగా నమోదు చేయాలని, సంబంధిత సూపర్వైజర్లతో పాటు ఎన్యూమరేటర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్,మల్లేష్ అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సకల వర్గాల ప్రజల హితానికే

### ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: సమగ్ర కుల గణన అన్ని వర్గాల ప్రజలకు మంచి కోసమేనని, అణగారిన వర్గాలకు ఉపయోగపడేలా సమగ్ర కులగణన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని నూతనంగా నియమించబడిన మార్కెట్ కమిటీ అధ్యక్షులు జిల్లా గ్రంథాలయ చైర్మన్లను సన్మానించి మాట్లాడారు. సమగ్ర కులగణన అనేది అన్ని వర్గాల ప్రజలకు మంచి కోసమేనని, కులగణన జరిగితే ఏ కులంలో ఎందుర్నారో ? ఎవరికి ఏ విధంగా న్యాయం చేయగలమోనని ప్రభుత్వానికి తెలుస్తుందని, అందుకోసమే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కుల సర్వే చేయించటంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి, ఉపాధి విషయాలు, స్థితిగతులు తెలుస్తాయన్నారు. అందుకే సమగ్ర కుటుంబ కుల సర్వేగా చేపట్టడం జరిగిందని, ఇది ఎన్నికలకు ముందే తీర్మానించామని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేశామని, కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమమైన కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఇష్టమొచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నాడని తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మాట్లాడుతున్నాడని కానీ తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, 500లకే గ్యాస్ సిలిండర్, వేల ఉద్యోగాల భర్తీ ఎన్ని కార్యక్రమాలు అమలు చేవామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీయంయస్ చైర్మన్ తారచంద్‌నాయక్, డీసీసీబీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, పీసీసీ కార్యదర్శి వేణుగోపాల్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామార్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణురాజ్, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు లింగం, కార్పోరేటర్ రోహిత్, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి



ప్రజాపక్షం/నిజాంసాగర్: జుక్కల్ నియోజకవర్గంలోని అన్యాక్రాంతమైన దేవాలయ భూములను ప్రభుత్వం తిరిగి స్వాదీనం చేసుకుని దేవాలయాలకు అప్పగించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలంగాణ రాష్ట్ర దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖకు విన్నవించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదయ శాఖ మంత్రి కొండ సురేఖను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే తోట లంకాంతారావు ఈ అటవీ భూములలో పామాయిల్ మొక్కల పెంపకాన్ని చేపట్టి దేవాలయాలకు ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# రైతుల ఇబ్బందులపై కలెక్టర్ ఆరా



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంతో పాటు ధర్పల్లి మండలం ఎల్లారెడ్డిపల్లిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన రైతులను పలుకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయా ? అని ఆరా తీశారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్‌లో వెంటాదివెంట వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొత్తగా ట్యాబ్‌లు కేటాయించబడిన కేంద్రాల నిర్వాహకులు తక్షణమే డివైస్ మ్యాపింగ్ చేసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లుంటే సరి చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలున్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయి లక్ష్యానికనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్‌మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ వెంటాదివెంట జరిగేలా పర్యవేక్షణ జరుపాలన్నారు. అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీబ్యాగ్‌లు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తారాచంద్, డీఎస్ఓ అరవింద్, డీఎం రమేష్, డీసీఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

## కులగణన అభిప్రాయ సేకరణలో రభస



ప్రజాపక్షం/ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోనీ రోజ్ గార్డెన్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కులగణన అభిప్రాయ సేకరణ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మధ్య గొడవకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాంనాయక్ వర్గీయుల మధ్య వాగ్వాదం పెరగడంతో ఒకరి పై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. ఆపై ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్త గడ్డల సత్తయ్యకు గాయాలయ్యాయి. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు కల్పించుకొని శ్యాం నాయక్ తో పాటు ఆయన వర్గీయులను సమావేశం నుంచి బయటకు పంపించారు. దీంతో రోడ్డు పై బైఠాయించి డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు. దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలని శ్యామ్ నాయక్ వర్గీయులు డిమాండ్ చేశారు. బయట శ్యామ్ వర్గీయులు నిరసన తెలుపుతున్నప్పటికీ ఫంక్షన్ హాల్ లో మాత్రం సమావేశం యధావిధిగా కొనసాగింది. ఘర్షణ వాతావరణం తెలుసుకున్న జిల్లా ఎస్పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం నాయకులకు నచ్చచెప్పారు అయినప్పటికీ వారు నిరసనను విరమించుకోలేదు. దీంతో పోలీసులు శ్యామ్ నాయక్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిఐలు బుద్ధ స్వామి, రవీందర్, సత్యనారాయణ, శ్రీనివాసరావు,ఎస్ఐలు రాజేశ్వర్, చంద్రశేఖర్ పాటు పోలీస్ బలగాలు ఫంక్షన్‌హాల్ వద్ద పహారా కాశారు.

## మిల్లర్లు త్వరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలి

### కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: బ్యాంక్ గ్యారంటీ అండర్ అందజేసి మిల్లర్లు వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మిల్లర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో రైస్ మిల్లర్స్ తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైస్ మిల్లర్లతో జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు దిగుమతి పై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. జిల్లాలో ధాన్యం కోతలు ప్రారంభం అయ్యి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన దృష్ట్యా జిల్లాలోని మిల్లర్లూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మిల్లర్లూ ప్రభుత్వానికి సహకరించి బ్యాంక్ గ్యారంటీ అండర్ అందజేయాలని సూచించారు. జిల్లాలో రైతుల ధాన్యం వచ్చి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, ఆకల వర్షాలు కూడా రైతులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బ్యాంక్ గ్యారంటీ అండర్ వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నాగేశ్,జిల్లా మేనేజర్ హరి కృష్ణ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విరేశం, చంద్ర పాల్, జిల్లాలోని ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.

## మాతా, శిశు ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల పట్టణంలోని మాతాశిశు ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టాలని మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు సూచించారు. శనివారం పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిని ఎమ్మెల్యే వైద్యశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రోగుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో, సిబ్బందితో రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తు సమస్యలు లేకుండా నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే మంచిర్యాల ప్రధాన పట్టణంలోని మార్కెట్ ఏరియాలో మున్సిపల్ అధికారులు, వ్యాపారులతో కలిసి తిరిగారు. పట్టణం సుందరీకరణకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ ఏరియాలోని ఆక్రమిత వ్యాపార సముదాయాలను తొలిగించిన వాటిని పరిశీలించారు. పట్టణంలో రోడ్డు వెడల్పు వల్ల అందరికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

## రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే సహిచేది లేదు: ఎమ్మెల్యే



ప్రజాపక్షం/భైంసా : వరి ధాన్యం కొనుగోళ్ల విషయం లో రైస్ మిల్లర్లు రైతులకు కోత విధిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం కోత విధించవద్దన్నారు. శనివారం భైంసా మండలంలోని దేగాం, వలేగాం, కుంసరా, ఎగ్గామ్, వానల్పాడ్, పెండ్ పెల్లి గ్రామాల్లో పిఎసిఎస్, డిసిఎంఎస్‌ల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కోత విధించవద్దని రైతుల పక్షాన జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని, అక్రమాల నివాహరణకు విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా, వైద్యం రైతాంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని దశలవారీగా సమస్యల పరిష్కారానికి పాటుపడుతానన్నారు. దేగాం గ్రామానికి చెందిన నాయకులు పలు సమస్యలు విన్నవించడంతో సిరాల ప్రాజెక్టు ద్వారా దేగాం రైతాంగానికి సాగునీరు అదిస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను, పరిష్కరించేందుకు తనవంతుగా పాటుపడుతానన్నారు.ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ ఆ మెడ దేవేందర రెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీమ్రావు, సాంళి రమేష్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, గణేష్, పటేల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు దిగంబర్, సాయినాథ్, సాయ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పిఎసిఎస్ సెక్రటరీ, రాజేందర్, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి



ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్: వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల ప్రత్యేక కార్యదర్శి దేవేందర్ సింగ్ చౌహాన్‌తో కలిసి ఆయన వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 287 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను, ఇప్పటివరకు 97 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రతీ కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టర్పలిన్లు అందుబాటులోఉంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు కరిసే అవకాశం ఉన్నందున రైతులు తమ ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి ఏర్పాట్లుపై రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ సుల్తానియా హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఎన్యుమరేటర్లందరికీ శిక్షణను పూర్తి చేశామని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులచే సర్వే ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే వీరందరికీ శిక్షణను కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, డిఎస్ఓ కిరణ్ కుమార్, వేణుగోపాల్, అంజి ప్రసాద్, డిఆర్డి విజయలక్ష్మి, ఏశ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# నీరుగారిన మొక్కల లక్ష్యం..?

### నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షలకు పైగా లక్ష్యం..!






ప్రజాపక్షం/నిర్మల్‌ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. మొదటి దశ 37 లక్షల పైగా మొక్కల లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్ష్యం పూర్తికాక,పెట్టిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విస్మరించారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నాటిన మొక్కలు మాత్రం కనిపించడం లేదు. లక్ష్యాన్ని పూర్తి చేయలేదని విమర్శలు లేకపోలేదు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల మొక్కలు నాటేందుకు టార్గెట్ ఇచ్చారు. ఒక్కొక్క మండలానికి 1,60,000 పైగా మొక్కలు నాటాలని టార్గెట్ ఉన్నప్పటికీ పూర్తిస్థాయికి చేరుకోలేదు. పెట్టిన మొక్కలకు రక్షణ కల్పించకపోవడం తో మొక్కలు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో గ్రామాల్లో కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వం హయాంలో హరితహారం కార్యక్రమం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టింది. మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం అధికారులు, ఉద్యోగుల నిర్లక్ష్యంతో అబాసు పాలవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని, మంచి ఉద్దేశాన్ని నీరు గార్చటమే కాక, అడపా దడపా, అక్కడక్కడ నాటిన మొక్కలకు సైతం రక్షణ చర్యలు తీసుకోకపోవటం సరైంది కాదని పలువురు విమర్శిస్తున్నారు. గత పభుత్వంలో మాదిరి గానే కాగితాల్లో కనిపించే మొక్కలు, నేటి ప్రభుత్వంలో కూడా అదేవిధంగా కనిపిస్తుంది. మొక్కలు, నాటడం, ఫోటోలకే పరిమిత మవుతున్నారు. ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటడం, ఇప్పుడు కూడా పెద్ద పెద్ద చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల తీగల క్రింద మొక్కలు నాటడం కొనసాగుతూనే ఉంది.

కోట్ల రూపాయల నిధులు వృధా, పల్లె ప్రకృతి వనాలు సైతం చాలా గ్రామాల్లో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. నాటిన మొక్కలకు ఒక వాచర్ ను నియమించి రోజుకు 300 రూపాయలు ఇస్తున్నారు. ప్రభుత్వం ఒక్కోమొక్కకు 100 రూపాయల నుంచి 150 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నట్లు వినికిడి, ఇంత చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, ఉద్యోగల పర్యవేక్షణ పట్టించుకోక "పోవడం వంటి లోపాల కారణంగా నాటిన మొక్కలు మాయమైపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు మొక్కల రక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. వివిధ శాఖలకు మొక్కలు నాటే బాధ్యత, కనీసం నాలుగు వందల మొక్కలను కాపాడేందుకు టార్గెట్ ఉన్నా ఆయా శాఖలకు తెలిసినట్లు కూడా లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు మొక్కల పెంపకం ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. గ్రామాల్లో అంతర్గత రహదారుల, ప్రధాన రహదారుల ఇరు ప్రక్కల, ఖాళీ ప్రదేశాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, నిహస ప్రదేశ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం అందరికీ తెలిసిందే. మొక్కలు నాటేందుకు ఒక్కో గొయ్యికి సుమారు 72 రూపాయల వరకు చెల్లిస్తుంది. ఇతర చర్యలకు 24 రూపాయల వరకు చెల్లిస్తారు. దాదాపు ప్రభుత్వం ఒక్కో మొక్కకు 100 రూపాయల నుంచి 150 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నట్లు వినికిడి,ఇంత చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో నాటిన మొక్కలు మాయమైపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు మొక్కల రక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## క్రీడ

# మలుపు తిప్పిన అశ్విన్..

## — విజయం దిశగా టీమిండియా! —



ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మూడో టెస్ట్ రసవత్తరంగా మారింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 43.3 ఓవర్లలో 9 వికెట్లకు 171 పరుగులు చేసింది. మరోసారి విల్ యంగ్(51) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో జడేజా నాలుగు వికెట్లు తీయగా.. అశ్విన్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో రోజు టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రెండో రోజు ఆటలో మొత్తం 15 వికెట్లు పడ్డాయి. ఈ క్రమంలోనే నాలుగో ఇన్నింగ్స్‌లో 150 ప్లస్ టార్గెట్ ఛేధించడం టీమిండియాకు సవాలే. అంతకుముందు 86/4 ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన టీమిండియా 263 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్(146 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 90) తృటిలో శతకం చేజార్చుకోగా.. రిషభ్ పంత్(59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్(36 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 నాటౌట్) విలువైన పరుగులు చేశాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్(5/103) ఐదు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. మ్యాట్ హెన్రీ, గ్లేన్ ఫిలిప్స్, ఇష్ సోధీకి తలో వికెట్ దక్కింది. భారత్‌కు 28 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రిషభ్ పంత్, శుభ్‌మన్ నిలకడగా ఆడటంతో టీమిండియా తొలి సెషన్‌లో ఒకే ఒక్క వికెట్ కోల్పోయింది. లంచ్ బ్రేక్‌కు ముందు పంత్ ఔటయ్యాడు.

**సుందర్ పోరాటం..**

రెండో సెషన్‌లో టీమిండియా వెను వెంటనే వికెట్లు కోల్పోయింది. జడేజా, శుభ్‌మన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్, అశ్విన్ త్వరగా ఔటయ్యారు. సర్ఫరాజ్ ఖాన్ డకౌటవ్వడం టీమిండియా భారీ స్కోర్ అవకాశాలను అడ్డుకుంది. ఓవైపు వికెట్లు పడినా.. మరోవైపు సుందర్ దూకుడుగా ఆడాడు. అయితే మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. ఆకాశ్ దీప్ రనౌటై డైమండ డక్‌గా వెనుదిరిగాడు. 28 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. భారత బౌలర్ల ధాటికి కివీస్ 44 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో డారిల్ మిచెల్, విల్ యంగ్ ఆచితూచి ఆడారు. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించారు. 50 పరుగుల భాగస్వామ్యంతో భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని అశ్విన్ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. జడేజా బౌలింగ్‌లో డారిల్ మిచెల్ భారీ షాట్ ఆడగా.. అశ్విన్ వెనక్కి పరుగెత్తి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. ఈ వికెట్ అనంతరం కివీస్ వరుసగా వికెట్లు కోల్పోయింది. మ్యాట్ హెన్రీ, ఆజాజ్ పటేల్ కాసేపు ఇబ్బంది పెట్టినా.. జడేజా విడదీసాడు. హెన్రీని ఔట్ చేయగానే అంపైర్లు రెండో రోజు ఆటను నిలిపేసారు. తొలి ఇన్నింగ్స్ న్యూజిలాండ్ 235 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

# రిషబ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడు

## –ఆకాశ్ చోప్రా



టీమ్‌ఇండియా యువ వికెట్‌కీపర్ రిషభ్ పంత్‌పై భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ప్రశంసల వర్షం కురిపించాడు. పంత్ ఆధునిక టెస్టు క్రికెట్‌లో అత్యంత విలువైన ఆటగాడని పేర్కొన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో పంత్ దూకుడుగా ఆడుతూ అభిమానులను అలరిస్తున్న సంగతి తెలిసిందే. ముంబయి వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పంత్ (60; 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. అతడు 36 బంతుల్లోనే అర్ధ శతకం బాదడం విశేషం. ఈ క్రమంలోనే టెస్టుల్లో కివీస్‌పై తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 263 పరుగులకు ఆలౌటైంది. 'ఆధునిక టెస్టు క్రికెట్‌లో రిషభ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడని నేను నమ్ముతున్నాను. అతను భారత్‌కే కాదు ప్రపంచ టెస్టు క్రికెట్‌కు విలువైన ఆటగాడు. బజ్‌బాల్‌ను మర్చిపోదాం. పంత్ ఆడుతున్న నిలకడను చూడండి. తన ఆటతీరుతో అభిమానులను అలరిస్తూ టెస్ట్ క్రికెట్‌కు ఎంతో విలువను జోడిస్తున్నాడు. బ్యాటింగ్ చేసేటప్పుడు పంత్ చాలా స్పష్టమైన ఆలోచనతో ఉంటాడు. అతను బంతిని చూసి పూర్తి విశ్వాసంతో బలంగా బాదుతాడు. రిషభ్ పంత్ వీరేంద్ర సెహ్వాగ్ లాంటి వాడు. సెహ్వాగ్ ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో చెలరేగి ఆడేవాడు. ఇప్పుడు పంత్ లెగ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో అదే విధంగా ఆడుతున్నాడు. అతను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ఎదుర్కొనే సమయంలో మైదానం చిన్నదా? పెద్దదా అనే సంబంధం లేకుండా బంతిని స్టేడియం బయటికి పంపిస్తాడు'' అని ఆకాశ్ చోప్రా వివరించాడు.



# 'ఫౌజీ'లో చేరిన ప్రభాస్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసగా సినిమాలను చేస్తూ దూసుకెళ్తున్నాడు. ఇప్పటికే దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో 'ది రాజా సాబ్' చిత్రంలో నటిస్తున్న ప్రభాస్ తన నెక్ట్స్ మూవీని దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో స్టార్ట్ చేశాడు. ఇక ఈ రెండు సినిమాలపై ప్రభాస్ ప్రస్తుతం పూర్తి ఫోకస్ పెట్టాడు. హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న 'ది రాజా సాబ్' చిత్రంలో ప్రభాస్ రెండు వైవిధ్యమైనా పాత్రల్లో నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అయితే, హీరో లేని సీన్లు తెరకెక్కిస్తున్నారట మేకర్స్. అటు హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న పీరియాడిక్ వార్ మూవీ 'ఫౌజీ' రెగ్యులర్ షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షూటింగ్‌లో ప్రభాస్ ఇటీవల జాయిన్ అయ్యాడు. పలు కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారట మేకర్స్. ఈ సినిమాలో అందాల భామ ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ఇలా ప్రభాస్ నటిస్తున్న రెండు సినిమాలు కూడా బిజీగా షూటింగ్ జరుపుకుంటుండటం విశేషం.

## రీల్



# ప్లాన్ ఛేంజర్ నాని...?

న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం దర్శకుడు శైలేష్ కొలను డైరెక్షన్‌లో 'హిట్3' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. గతంలో వచ్చిన 'హిట్2' మూవీకి సీక్వెల్‌గా ఇది తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో నాని పవర్‌ఫుల్ కాప్ పాత్రలో నటిస్తున్నాడు. అయితే, ఈ సినిమా తరువాత నాని ఎవరితో సినిమా చేస్తాడనే విషయంపై సినీ సర్కిల్స్‌లో పలు వార్తలు వినిపిస్తున్నాయి. నాని ఇప్పటికే 'దసరా' చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. దీనితో పాటు దర్శకుడు సుజిత్‌తోనూ నాని ఓ సినిమా ప్లాన్ చేశాడు. అయితే, శ్రీకాంత్ ఓదెల సినిమాకంటే ముందే, సుజిత్‌తో సినిమాను పూర్తి చేయాలని నాని తొలుత ప్లాన్ చేశాడు. కానీ, శ్రీకాంత్ ప్రస్తుతం బౌండెడ్ స్క్రిప్టుతో రెడీగా ఉండటంతో, సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. అటు సుజిత్, పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ' చిత్రాన్ని పూర్తి చేయాల్సి ఉంది. దీంతో శ్రీకాంత్ సినిమానే ముందుగా చేయాలని నాని ఇప్పుడు ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మరి సుజిత్‌తో నాని సినిమాను ఎప్పుడు పట్టాలెక్కిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.

# 'క' సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చేసిన కిరణ్ అబ్బవరం




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ మూవీ 'క' దీపావళి కానుకగా రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాను దర్శకద్వయం సుజిత్, సందీప్‌లు డైరెక్ట్ చేశారు. ఇక ఈ సినిమాలోని కంటెంట్ సరికొత్తగా ఉందని చిత్ర యూనిట్ ముందునుండీ ప్రచారం చేస్తూ వచ్చింది. ఇక ఈ సినిమా సక్సెస్ మీట్‌ను మేకర్స్ తాజాగా నిర్వహించారు. ఈ సక్సెస్ మీట్‌లో కిరణ్ అబ్బవరం ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నాడు. అయితే, కిరణ్ అబ్బవరం 'క' సినిమా సీక్వెల్‌పై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఈ సీక్వెల్ చిత్రానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్‌ను ఓ వారంలో అనౌన్స్ చేస్తామని ఆయన వెల్లడించారు. దీంతో 'క' చిత్రానికి సంబంధించిన సీక్వెల్ మూవీ ఇంకా ఎలాంటి కంటెంట్‌తో వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. మరి కిరణ్ అబ్బవరం 'క' చిత్ర సీక్వెల్‌ను ఎప్పుడు అనౌన్స్ చేస్తాడా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానిక రోడ్లపై రైతులు ధాన్యం ఆరబోశారు. దీంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. ఈ కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఆంజనేయులు తన తమ్ముడి భార్య పిల్లలను బస్ ఎక్కించడానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత ట్యాంకర్ డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాలను తూప్రాన్ ఆస్పత్రికి తరలిస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారితో మాట్లాడారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడంతో స్థానికంగా విషాదచాయలు అలుముకున్నాయి.

## అభ్యర్థులకు ఆర్థిక సహాయం

(మొదటి పేజీ తరువాయి)

(కర్జత్ – జమ్‌ఖేడ్)లు కూడా పాల్గొన్నారు. ప్రతి ఏడాది పవార్ కుటుంబమంతా గోవింద్‌బాగ్‌లో కలుసుకుంటారు. అయితే ఈసారి ఉప ముఖ్య మంత్రి అజిత్ పవార్, ఆయన కుటుంబం మాత్రం రాలేదు. కాగా, శరద్ పవార్ మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులకు ఆర్థిక సహాయం తరలింపు విషయమై తాను బహిరంగంగా మాట్లాడాలనుకుంటున్నానని, అయితే తనకు సమాచారం ఇచ్చిన అధికారులు మనస్తాపానికి గురవుతారనే తాను ఆ పనిచేయడం లేదని చెప్పారు. ఎన్నికల కోసం అధికార పార్టీల అభ్యర్థులు ఆర్థిక సాయం పొందేందుకు పోలీసు వాహనాలను వినియోగిస్తున్నారని పలు జిల్లాల నుంచి అధికారుల నుంచి తెలుసుకున్నామని, ఇదే విషయాన్ని పోలీసు శాఖ అధికారులు కూడా చెప్పారని పవార్ పేర్కొన్నారు.

ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని కూటమి ప్రత్యేకత ఏమిటంటే, ఆ నాయకులు ఎ, బి ఫారమ్‌లను విమానం ద్వారా పంపడం అని మాజీ కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు.

## జిపి లే అవుట్లలో రిజిస్ట్రేషన్ల నిలుపుదల మూర్ఖపు చర్య : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హెచ్ఎండిఎ పరిధిలోని గ్రామ పంచాయితి లే అవుట్లలో వెలిసిన వెంచర్లలో రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలనే ప్రభుత్వ నిర్ణయం మూర్ఖపు చర్య అని బిఆర్ఎస్ ప్రెసి డెంట్ కెటి.రామారావు అన్నారు. ఏమాత్రం పేదలు, మధ్య తరగతి ప్రజల గురించి ఆలోచించకుండా ఇలాంటి పిచ్చి నిర్ణయాలు తీసుకోవటం ఆశ్చర్యకరమన్నారు. పరిపాలన అనుభవం లేకుండా తుగ్లక్‌ను తలపించేలా సిఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల ప్లాట్లపైన కూడా ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేసే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పూర్తిగా ఎల్ఆర్ఎస్ ఫీజును రద్దు చేసి, గ్రామ పంచాయితీ లే అవుట్ల వెంచర్లలోనూ రిజిస్ట్రేషన్లకు అనుమతివ్వాలని కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





















Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com